
1-7-66
త్రవార


మీ 'మంచి' ని 'మూగ' గా దోచుకున్న
'తేనెమనసులు' తారలతో గుమ్మడి
సూర్యాకాంతం కలిసి నటించిన
BM
బాబూమూవీస్
కన్నెమనసులు
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు నిర్మాత. సి. సుందరం సంగీతం మహదేవన్
శ్రీ ఫిలింస్ విడుదల
గంగాధర
NUKR

ఉత్తరాలు

కథలు

శ్రీ కరుణాకర్ రచించిన 'హాట్' కథ చదివాను. అందులో ఒకచోట 'రేడియో ఆన్‌చేశాను. కరెంటులేదు. తిరిగి ఆఫ్ చేశాను' అని, వెంటనే నాలుగు సంభాషణల అనంతరం 'ఫేనుగాలికిపాగ తిరిగితిరిగి మాయమైంది!' అనివ్రాసేరు అంతలోనే కరెంటు వచ్చిందని భావిస్తే మొదట రేడియోకు ప్రాముఖ్యం యిచ్చి, తరువాత యెందుకు మరచినట్లు?— ఇది చిన్న సందేహం.

పోతే, కథపై భాషాప్రభావం యెక్కువగా వుంది. అందుచే కథలో బిగువు సడలింది. ముఖ్యంగా 'సూసైడ్‌లాటి ఏకాంతం ఫీలు అవటం' 'ఆఫీసు మేన్యుల్' వంటి పదప్రయోగములు కర్ణకఠోరంగా ఉన్నాయి.

డి. సీతారామయ్య (విశాఖపట్టణం)

*　　*　　*

"బ్రతుకు భయం" కథలో రచయిత ఆఫీసులోంచి బయటికి వేళ్ళేముందు జేబులో "అరవై ఆరు" పైస లున్నట్లు వ్రాసి, 5 నయాపైసలపూలు, టీత్రాగింతర్వాత జేబులో అర రూపాయి ఉన్నట్లు వ్రాశారు. హైదరాబాదులో యెంత చిన్న హోటలుకు పోయినా టీ 15 పైసల కన్న తక్కువ లేదు. అలాంటప్పుడు జేబులో అర రూపాయి ఎలా మిగిలిందో అర్థం కావడం లేదు.

డి. నర్సింలు (నిజామాబాదు.)

*　　*　　*

"భర్తలెలావుండాలి?" అనే కథ చాలా బాగా వుంది. నిత్యజీవితంలో భార్యాభర్తలు అదేవిధంగా కనబడేటట్లు కళ్ళకు కట్టినట్లు శ్రీ రామారావుగారు రచించినందుకు వారభివందనము. చదివినంతసేపు చాలా బాగుంది.

బందా సరోజ (హైదరాబాద్)

'కథల్లో క్షయ'

మనిషికి "కావలసిన మానసికశక్తి అదేనమ్మిక, ఉత్సాహం, విశ్రాంతి"తోపాటు డబ్బు— వ్యాధులు నయంకావటానికిఅవే ముఖ్యమైనవి.

ఒక పురుష పాత్ర భార్యకు సుఖం లేదన్న వ్యథతో, ఆరోగ్యం బాగు లేదన్న చింతతో, ఉమ్మడి కుటుంబం అవటం చేత తనకు జబ్బుగావున్నా మందులీసికోటానికి చేతడబ్బులేనందువల్ల వ్యాధి ఏటువంటిదైనా సరే అతిత్వరగా లొంగిపోతాడు.

మంచి మందులున్నాయి. శానిటోరియంలు, ఆస్పత్రులున్నాయి. కానీడబ్బు కావద్దూ! వెళ్ళి ఆస్పత్రిలో కూచుంటే, మంచి డైట్ తీసికొంటే కుటుంబం ఎలానడుస్తుంది.? ఇలాంటి పాత్ర కథలో చనిపోతే ఆశ్చర్యమేమీ లేదు.

ఓలక్షాధికారి బిడ్డడు, లేదా ట్రీట్‌మెంటుకు డబ్బు ఖర్చు చేయగల పాత్ర కేవలం కథాగమం కోసం చనిపోతే అది రచయితల పొరపాటే,.

శ్రీమతి కోమలా దేవి (బెరిలి)

వ్యాసాలు

22—4—66 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో శ్రీ వెంకటేశ్వర నాట్య కళా పరిషత్ నిర్వహించిన పోటీల గురించి "పరిషత్తు లూ—పోటీలు" అన్న వ్యాసాన్ని చదివాను. ప్రదర్శింపబడిన నాటకాలలో "శిరోమణి" నాటకం విషయంగా విమర్శిసూ శ్రీ నాగరాజగారు వ్రాసిన నాటికి, "శిరోమణి" నాటిక రచయితగా జవాబు వ్రాస్తున్నాను.

"శిరోమణి" ఉత్తమ నటనకు శిరోమణి అని శ్రీ నాగరాజు అంగీకరించినందుకు సంతోషం.

"రచయితకు సమాజంపైగల ఆక్రోశానికి కూడ శిరోమణిఅనిపించుకొంది. ముందడుగు సర్వదా అభినందనీయమేయైనా సమాజం సాంప్రదాయం, శాసనం అనే వాటికి కనీసపు విలువ లేకుండా జరిగే రచనా వ్యాసంగం ఎంత సహేతుకమేయైనా, సమాజంలో దుష్ఫలితాన్నిచ్చే ప్రమాదంవుంది" అని విమర్శించారు. సమాజానికి వారన్వయిస్తాయనుకొన్న మాటలు ఇవేయై ఉండాలి.

తన ఆనందాన్ని త్యజించి, సంసారాన్ని వదలి ఆరోగ్యాన్ని, జీవితాన్ని కళకు అంకితం చేసి హృదయం పాషాణంగా మార్చుకొన్న భర్త, భార్యను గురించి అన్నమాటలు.

"అవసరమంటే డైవర్సిస్తాను........ ఏం కష్టపడదనా....సరే కంటికెవరునచ్చితే వారితో ఆనందించమను. నా కభ్యంతరం లేదు. ఇంకా 36 సం. లు కూడా నిండ లేదు.....వివాహానంతరం యువతి భార్య..... అడవిపూలను యెవరనుభవించినా లోకం సహిస్తుంది. కంచె వేసే అనుభవించేవాడ్ని హింసిస్తుంది. ఎవరి భార్య ఎన్ని మధుర క్షణాలతో కుమిలిపోతుంటుందో తెలియదు .. .."

మంచి చెడుల విచక్షణా జ్ఞానాన్నికోల్పోయి, ఎప్పుడూ కళారాధనలో నిమగ్నమైన శిరోమణి మాటలు. ఇవి సమాజం విలువ నెలా కించపరుస్తున్నదో, కనీసపు విలువ కూడా పై సంభాషణలో లేదని యెలా శ్రీ నాగరాజు భావించారో అర్థంకాలేదు. సమాజంలో యిలాటి వ్యక్తు లున్నారని వారికి తెలియక పోవడం శోచనీయం.


నగ్నంగా చిత్రిసానని శిరోమణి స్త్రీని చిత్రించడం,కట్టుకొన్న భర్తను వదలి పరాయివాడితో ఒకే యింట్లో ఉండటం సాంప్రదాయానికి వ్యతిరేకంగా భావించినట్లుంది. నాటకాంతంవరకు చూచిన ప్రతి ప్రేక్షకునికి సోదర ప్రేమని తెలిసే ఉంటుంది. భార్య పరాయివాడ్ని కోరిందని తెలిసే, భర్త ఆమెను మరచిపోతాడని, తన జీవితాన్ని కళకంకితం చేసాడని భావించడం సాంప్రదాయానికి విరుద్ధమెలా అవుతుందో? తను కోరడం తన భర్త ఔన్నత్యమైనప్పుడు అలాచేయడం (పరాయి మగాడితో ఉండటం—సోదర ప్రేమతో) యెలా సాంప్రదాయానికి విరుద్ధమో నాకర్థం కావడంలేదు.నగ్నంగాచిత్రించడం నేడు పొరపాటైపోయింది. దానికవి మనదేశంలో లలిత కళాశాలలలో మనహిందూ స్త్రీలే నమూనాలుగా నిలబడటం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అది నాటకంలో ఒక సంఘటనగా తీసుకొన్నప్పుడు సాంప్రదాయపు కనీసపు విలువ ఎలాపోయిందో తెలియడంలేదు నగ్నచిత్రాలు, నగ్న శిల్పాలు, అందుబాటులోవున్న విషయం

వాటర్ బరీస్ కాంపౌండ్

ఎఱ్ఱ లేబిలు

త్రాగి దగ్గును ఎదుర్కోండి








విడవకుండా వచ్చే దగ్గు మీలోని రోగమును ఎదుర్కొనే శక్తిని పోగొట్టుతుంది, దేహమును బలహీనపరచి రోగములు కలిగే అవకాశమును కలిగిస్తుంది. వాటర్ బరీస్ కాంపౌండ్ మూడు విధములుగా పనిచేస్తుంది: దానిలోని క్రియోసోట్ మరియు గయొకోల్ దగ్గునుండి ఉపశమనము కలిగించును. దానిలో చేరే ఇనుముయొక్క తత్త్వము, బలవర్ధక పదార్థములు, మాల్ట్, ప్లీహ సారములు ఆకలిని పుట్టించును, కోల్పోయిన శక్తిని భర్తీచేయును, రోగము మళ్లీ రాకుండా ఉండేలా రోగనిరోధక శక్తిని కలిగించును.

ఏ శీతోష్ణస్థితిలోనైనా రోగనిరోధక శక్తికి ఎఱ్ఱ లేబిలుగల వాటర్ బరీస్ కాంపౌండ్ త్రాగండి.



వాటర్ బరీస్ కాంపౌండ్‌లోగల క్రియోసోట్ మరియు గయొకోల్ కఫమును విడతీసి ఉమ్మిలో పోయేలాచేయును మరియు పుట్టుటను అడ్డును. అవి ఊపిరితిత్తులను శుభ్రపరచును, దగ్గు, జలుబు, ఉబ్బసపు అసౌఖ్యము, శ్వాసనాళపు అస్వస్థతలను పోగొట్టుటలో సహకరించును మరియు రోగములు మళ్లీ రాకుండా చేయును.

వాటర్ బరీస్ కాంపౌండ్

దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను నివారించుటకు శక్తిని కలిగించును.

వార్నర్ - హిందూస్తాన్ లిమిటెడ్ - బొంబాయి.

శ్రీ నాగరాజు కాదనలేరనుకొంటాను.

శిరోమణి నాటకంలో నేరాలు, శిక్షలు, శాసనాలకు తావులేదు. ప్రేక్షకులకు మనవి చేసుకొన్నప్పుడు వ్వరీయ మామ్‌గారి నవల 'మూన్ అండ్ సిక్స్ పెన్స్' చదివినతర్వాత కలిగిన అనుభూతితో మన సాంప్రదాయానికి అనుగుణంగా కథ మలుచుకోడం జరిగిందని సవినయంగా విన్నవించుకొన్నాను. ఆద్యంతం నాటకం చూచినవారు శ్రీ నాగరాజు విమర్శతో ఏకీభవించరని నమ్ముతున్నాను.

"కళ శాశ్వతంకాదు. కళ నాన్ని కలా భాసితమైన ఒక విభ్రాంతిమాత్రమే" నని, రచయిత ఇది గమనిస్తే మంచిదని శ్రీ నాగరాజు సలహా యిచ్చారు. కళశాశ్వతం. అమూల్యము. అందులో నాటకం వాస్తవికతకు చాల సమీపంలో ఉన్నపుడే రాణిస్తుందని నా ఉద్దేశం. చెప్పదలచినది మాటిగ్గా చెప్పడం మంచిది ప్రేక్షకులందరు చదువుకొన్నవారుకాదుగదా సలహాలు స్వీకరించడానికి, విమర్శకు జవాబివ్వడానికి నేను సిద్ధమే. నేనేకాదు. ప్రతి రచయిత, కవి సలహాలను ఆనందంతో స్వీకరిస్తాము. విమర్శలు, సమంజసంగానపుడు జవాబిస్తాము.

కిరణ్ (తిరుపతి)

* * *

27—5—66 వారపత్రికలో "వినిపించని మూగవేదన"అనేవ్యాసం చాలా బాగుంది. వ్యాసములో పేర్కొన్నట్లు ఈమూగ జీవులను వ్యవసాయదారులు ఎక్కువ జాగ్రత్త, ప్రేమతో పోషిస్తారు వ్యాపార దృష్టిలో జంతువులను ఉపయోగించేవారు ఆహారపోషణవిషయంలో అశ్రద్ధ చూపుతారు ఈ నోరులేని జంతువుల బాధ, వాటివేదన అర్థంచేసుకొనేవాడు ఒక్క దేవుడుతప్ప ఇంకెవరూ లేరని నా అభిప్రాయము. గుజరాతీలు చందాలు వేసుకొని ముసలివిలైపోయి ఏపనికి ఉపయోగించని జంతువులు కసాయివాళ్ల చేతులలో పడకుండా కాపాడి సంరక్షించుట చాలా ముదావహమయిన సంగతి. ఈ పద్ధతి మన ప్రభుత్వమువారు చేపట్టిన బాగుండునని నామనవి.

కూచిభొట్ల వెంకటేశ్వర్లు (రాజమండ్రి)

సీరియల్

సీరియల్ 'కరుణ' పూర్తయిపోయిందని చూడగానే చాలా బాధపడ్డాను మన్మథ, కరుణం, ప్రసన్నల పాత్రలని మరువలేనివి. అన్యాయంగా అపనిందల పాలై ఆత్మహత్యలకు గురైన మన్మథ కరుణలు, మూర్ఖంగా ప్రవర్తించిన ప్రసన్న పన్నెంతో విషాదంలో ముంచేసారు. రచయిత ముగింపును ఒక క్రొత్తమలుపులో మళ్లించారే గాని ముగింపు బాగు లేదు. ప్రసన్నకు నిజము తెలియుచేయవలసింది.

జయంతి జగదీష్ (ఛత్రపూర్)

* * *

'ముద్దమందార' లాంటి అందాలసంధ్యారాణి చూడముచ్చటగా ఎంతో ఆకర్షణీయంగా ఉంది!

ఆర్. విజయలక్ష్మి రెడ్డి (ఖమ్మం.)

సినిమా

13—5—66 సంచికలో ఒక వుత్తరం చదివి ఆశ్చర్యపోయాను వారికి "మామధ్య స్పర్థలు కలిగించాడు" అని నాగేశ్వరరావు గారు అన్నమాటలలో "మామధ్య" అంటే ఏమిటో తెలియలేదుట! ఇదే పత్రికలో ఆకలహానికి చాలా ప్రాముఖ్యత ఇవ్వబడింది కూడా! ఒకవేళ వారికి తెలియకపోతే కొంతకాలంక్రిందట ఎన్. టి రామారావు ఈపత్రికకు వ్రాసిన వ్యాసాలు చదవండి అందులో "ఒక్క అగ్రనటునికోసం......" అలాంటి వాక్యాలున్నాయి. అగ్రనటుడు ఎవరో తెలుసుకుంటే ఆపై ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. వ్యాసాల్లో రామారావు పేర్కొన్న అగ్రనటుడెవరో ఊహించండి. అప్పుడు శ్రీ నాగేశ్వరరావు గారి మాటల్లోని "మామధ్య" అంటే ఏంటో తెలుస్తుంది.

అనూరాధ (బరంపురం)

* * *

3—6—66 తేది పత్రికలో "తెలుగుచిత్రాల్లో ప్రమాణాలు పతనం అక్కినేని" అనే వ్యాసంతో పై పేరుకూ లోపలి విషయాలకూ ఏమీ సంబంధంలేదు. తెలుగు చిత్రాల ప్రమాణాల పతనానికి అక్కినేనివారి అలవాట్లు ఏవిధముగా కారణమయినాయో అర్థమవుటలేదు. అక్కినేనివారి దావాలు, అలవాట్లు తెలుగు చిత్రాల పతనానికికాని, అభివృద్ధికికాని కారణంగాదుకదా! మరి రచయితగారి అభిప్రాయం ఏమిటో?

టి వి రంగారావు (భక్కసపల్లి)

కార్టూన్

3—6—66 తేదీ వారపత్రిక 6 వ పేజీలో ఉమెన్ కార్టూనులు బాగున్నాయి. కాని మాహో అయూబ్‌ఖాన్‌కు ఢిల్లీ చెప్పన్నప్పుడు అయూబ్ ఖాన్ కుడి చేతితో రైఫిల్ పట్టుకున్నారు నాకు తెలిసున్నంతవరకు రైఫిలును ఎడమ చేతితో పట్టుకొని ప్రేల్చు చేస్తారు.

క్రొవ్విడి ... (ఏలూరు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 1—7—'66

పరాభవనామ సం॥ ఆషాఢ మాసం శు॥ చతుర్దశి

సంపుటము : 58 సంచిక : 44

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

క్రొత్తరేట్ల ననుసరించి 14—1—1966 మొదలు ఆంధ్రసచిత్రవారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9 62
3 మాసముల చందా	4.80

ఇతరదేశాలకు

ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	26 00
అర్ధసంవత్సర చందా	13.00

వచ్చే వారమే!

★

నిరుద్యోగపర్వం

చిన్న సీరియల్

ప్రారంభం

మన లో మాట

'నిరీక్షణ' సీరియల్ నవల ఈవారంతో ముగిసింది. పైవారం మరొక చిన్న సీరియల్ ప్రారంభమవుతుంది. శీర్షిక వివరాలు ఇదే పేజిలో....

* * *

ఈ సంచికలోనే నటి కృష్ణకుమారితో శ్రీ మోహన్‌కుమార్ జరిపిన ఇంటర్వ్యూ వ్యాసం ప్రచురించాము...త్వరలోనే శ్రీ మోహన్‌కుమార్ రూపాయి విలువ తగ్గింపుగురించి సినిమా పరిశ్రమలోని వివిధ ప్రముఖులను కలుసుకుని వారి అభిప్రాయాలని సేకరించి వ్యాసరూపంలో ఆంధ్రసచిత్రవారపత్రిక పాఠకులకి అందిస్తారు...

* * *


కొన్ని అనివార్యకారణాలవల్ల ఈ సంచికలో వాడిన అచ్చు పరిమాణం చిన్నది చెయ్యవలసి వచ్చింది. త్వరలోనే మామూలు అచ్చులు వాడగలమని ఆశిస్తున్నాము...

* * *

ఆంధ్ర రాజకీయ రంగంలో మేధావిగా పేరుపొందిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి వ్యాసం మరొకటి ఈవారమే ప్రచురిస్తున్నాము...

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'కన్నెమనసులు'లో సంధ్యారాణి.


రూపాయి విలువతగ్గింపు ఎన్నికలపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుందో అనే నా బాధ
తూర్పు పాకిస్తాన్ లోని, కొన్ని వార్తాపత్రికలను పాక్ ప్రభుత్వం తన స్వాధీనంలోకి తీసుకున్నది.
తూర్పు పాకిస్తాన్
పత్రికలు
ఏమిటే! నిన్నామె అంతగా ఆకర్షించిందా?
కమ్యూనిస్టు ఆర్థికవ్యవస్థ
కాపిటలిస్టు ఆర్థికవ్యవస్థలో ఆసక్తికరమైన అంశాలు కొన్ని రష్యాకి కనిపించాయి
చట్టవ్యతిరేక
చర్యల ఆర్డినెన్స్
తారాసింగ్

న్యూఢిల్లీ లేఖ — **శ్రీకృష్ణ**

విలువ తగ్గింపు విషయమై ప్రధానమంత్రి ముందుగా మంత్రివర్గాన్ని సంప్రదించటం సాధ్యమా?

రూపాయి విలువ ఒకసారి తగ్గించిన తర్వాత అందులోనూ బంగారాన్ని ప్రమాణంగా తీసుకుని, మళ్లీ హెచ్చించటం అనేది కల్ల ఈ విషయాన్ని ఇంత స్పష్టంగా ఎందుకు చెప్పవలసి వస్తోందంటే పత్రికా రచయితలు కొందరు, కొందరు ప్రముఖులు కాంగ్రెసు నాయకులు కొందరు రూపాయి విలువని తిరిగి పాత దానికి తీసుకురావాలని ప్రచారం చేస్తున్నారు

బడ్జెట్ ప్రకటన

శాసనసభల పాత్ర గురించి కొంత చర్చ జరుగుతోంది ఇటువంటి విషయాల్లో ప్రభుత్వం మంత్రివర్గంతో వారందరినీ సంప్రదించటంలేదు (ఇక కాంగ్రెసుపార్లమెంటరీ పార్టీ సంగతేమిటి!) ఏమా బడ్జెట్‌ని ఆర్థికశాఖ మంత్రి ప్రధానితో మాత్రం చెప్పి తయారు చెయ్యటం లేదా? పార్లమెంటుకి చెప్పే అరగంట ముందు మాత్రమే మంత్రులందరికీ బడ్జెటు వివరాలు చెప్తారు బడ్జెటు తెలిసిన తర్వాత మంత్రులందరూ నేరుగా పార్లమెంటులోకి నడిచి వెళ్లాలి ఇది బ్రిటిష్‌వారి వద్దనుంచి మనం నేర్చుకున్న పద్ధతి

రూపాయి విలువ తగ్గింపు కూడా ఒకవిధంగా, పన్నుల విధింపు వంటిదే దీనిని మంత్రివర్గం చర్చించటం అనేది వీలుకాని పని

ఒక ఉదాహరణ ఇస్తాను 1924 లో వెండి ధర విపరీతంగా పడిపోతోంది అప్పటికి వెండిని అతి మూల్యమయిన వస్తువుగా పరిగణించేవారు శ్రీ పండిత మాలవీయా ప్రజలు ఆస్తిగా పరిగణించే ఈ లోహం విలువని నిలబెట్టటానికి ప్రభుత్వం ఏమి చెయ్యదలచిందో చెప్పాలన్నారు అప్పటి ఆర్థికశాఖ మంత్రి ఈ దేశానికి కొత్తవాడు పండిత మాలవీయాని తన గదికి పిలిచి ప్రభుత్వంపథకాన్ని ఆయనకు చెప్పాడు—వెండి దిగుమతిమీద పన్నుకం వెయ్యబోతున్నానని ఈ సంగతి ఆ వెంటనే అందరికీ తెలిసిపోయి కొందరు కోట్ల రూపాయల లాభాలు చెయ్యటం జరిగింది రూపాయి విలువ తగ్గింపు విషయంలో ఈ మాత్రం రహస్యం లేకపోతే ఈదేశంలో కొందరు అత్యయిశ్వర్యవంతులు మరింత ఐశ్వర్యవంతులయ్యేవారు—అంతే

1949 లో విలువ తగ్గింపు

1949 లో రూపాయి విలువని తగ్గించినప్పుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సాక్షితోగాని, మంత్రివర్గంతోగాని సంప్రదించలేదు

ఇది "వాయిస్ ఆఫ్ అమెరికా" వంటి పథకం కాదు, సంతకాలు పెట్టిన తర్వాత రద్దు చేసుకోనికి ఇది అంతర్జాతీయంగా చలామణి అయ్యే ఒక ఏర్పాటు దీనిని వెనక్కిమార్చటం వీలుకాదు అయినదేదో అయిపోయిందని నడుచుకుపోవటం తప్ప మనం వేరే చేసేది ఏమీలేదు


ప్రపంచ బ్యాంక్

ప్రపంచబ్యాంక్ మనల్ని వత్తిడి చేసిందని కొందరు ఆరోపిస్తున్నారు ఇది నిజంకాదని కొందరు మంత్రులు అంటున్నారు మనకి ఆర్థిక సహాయం ఇప్పించే ముఖ్యసంస్థ ప్రపంచబ్యాంకే అప్పు ఇచ్చేవాడికి అప్పు పుచ్చుకునేవాడి స్తోమత ఎంత అని అడిగే హక్కు ఉంది ఇది మన నిత్యజీవితంలో గమనించేదే అంతేకాక మనకి సదుద్దేశంతో అప్పుని ఇచ్చే వ్యక్తి తనకి తోచిన సలహా ఇవ్వటంలో పెద్ద ఆశ్చర్యమూ లేదు

భారతదేశంలో ఆర్థికంగా ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని పరిశీలించి బ్యాంకువారు కొన్ని సూచనలుచేశారు విలువ తగ్గింపు అందులో ఒకటి ఇది జరిగి 18 నెలలు అయింది అప్పటి ఆర్థికశాఖమంత్రి ఈ సూచనని అంగీకరించలేదు ఇతర పద్ధతులని కొన్నిటిని అవలంబించారు దీనికి తోడు అప్పు తిరిగి ఇచ్చే పద్ధతులు కొద్దిగా మారవచ్చునని ప్రచారం జరిగింది అంటే అంతర్జాతీయంగా భారతదేశం తన అప్పులు సక్రమంగా తీర్చగలదా, అనే సందేహాలు మొలకలెత్తాయన్నమాట అప్పు ఇచ్చే వ్యక్తి తన ఇవ్వనూ ఆనవచ్చు, పుచ్చుకునే మనిషి స్తోమత ఎటువంటిదని ఇతరులు అడిగితే తన అభిప్రాయాన్ని తెలుపనూ వచ్చు ప్రపంచబ్యాంకు ఈ పనినే చేసింది కాని బ్రిటన్ మాత్రం లెక్కచెయ్యకుండా భారతదేశానికి అప్పు ఇచ్చింది తక్కిన దేశాలు ఇవ్వలేదు అప్పు ఇవ్వననేవాడి మీద కోపం చేసుకుని లాభం లేదు వీలయితే మరొకరిని అడగవచ్చు అంతే! ప్రపంచబ్యాంకుని భారీగా అప్పు అడిగింది భారతదేశంగానీ, అప్పుఇస్తామని మన వెంటబడింది బ్యాంకు కాదు

రూపాయి అసలు విలువ

రూపాయికి మన అధికారవర్గాలు నిర్ణయించిన



జూన్ 2 వ తేదీ చంద్రుడిమీద సురక్షితంగా దిగిన అమెరికన్ అంతరిక్షనౌక సర్వేయర్ పంపిన ఫోటో ఇది 600 గీతలని చేర్చగా వచ్చిన చిత్రం! నావ మూడుకాళ్లలో ఒకటి, హీలియం వాయువు పాత్ర ఒకటి ఈ బొమ్మలో చూడొచ్చు

సమీక్ష

విలువకీ దాని వాస్తవిక విలువకీ తేడా ఉందని ఇప్పటికి కొంతకాలం నుంచీ ఎందరో చెప్తూ వచ్చారు. వారికి మన పట్ల విశ్వాసం తగ్గిందన్నా ఆశ్చర్యంలేదు. అంతర్జాతీయ సంస్థల వద్ద మనకి అప్పు పుట్టటం చాలా కష్టమయిపోయింది ఇక సహాయంకావాలను కున్నప్పుడు ఈ నిర్ణయం తప్ప గత్యంతరం లేక పోయింది.

ఇటువంటి నిర్ణయం తీసుకొనటానికి భయపడని శ్రీమతి ఇందిరాగాంధి ప్రశంసనీయురాలు.

నెహ్రూ విధానాలు

తన తండ్రి శ్రీ నెహ్రూ విధానాలని మార్చిందని శ్రీయుతులు మసానీయా, మినూనోలు శ్రీమతి గాంధిని దూషిస్తున్నారు.

శ్రీ నెహ్రూ విధానాలు ఎవరో ప్రాచీనకాలపు నియంత శాసనాల వంటివికావు. భారత రాజ్యాంగాన్ని పదిహేను సార్లు మార్చగా లేనిది శ్రీ నెహ్రూ విధానాలని మార్చటానికే వీలు లేదనటం చిత్రంగా ఉంటుంది మరొక విషయం చెప్పాలంటే, శ్రీమతి గాంధిని ఈ సిద్ధాంతం మీద విమర్శించే వారే కొందరు ఆర్థికశాస్త్ర విధానం మార్చాలని అభిరి చేస్తున్నారు.

ప్రభుత్వ విధానాలు ప్రజల శ్రేయస్సుకోసం అవలంబించాలి కాని, ప్రభుత్వం శ్రేయస్సు కోసం ప్రజలని కొన్ని విధానాలని సహించమనటం సరికాదని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి అన్నారు.

1949 లో రూపాయి విలువ తగ్గించినప్పుడు భారతదేశం బ్రిటన్ అనుచర దేశంగా చేసింది. నేను ఒక పూర్తి స్వతంత్ర రాజ్యంగా చేసింది.

మనది 'ఫెడరల్' రాజ్యాంగం. వివిధ రాష్ట్రాలు కేంద్ర విధానాలని సక్రమంగా అవలంబిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చాలా బాధ్యత ఉందని అందరూ ఒప్పుకోవాలి. ఈ ఉద్దేశంతోనే శ్రీ కామరాజు—పార్టీ బలపడాలని, దానికి కొత్త ప్రాణం పొయ్యాలని తమ పథకాన్ని తయారు చేశారు. అధికారంలో ఉండిపోయి కాంగ్రెస్ నాయకులు తమ కర్తవ్యాలని విస్మరిస్తున్నారని, పదవులని వదలి ప్రజలకి సేవ చేస్తేనే తమ కర్తవ్యాలని గుర్తించారని ఆయన అనుకున్నారు. ఆత్మ త్యాగుల బదులు స్వార్థపరులు తయారవుతున్నారనే అనుమానం కలిగే ఈ పథకాన్ని అమలులోకి తీసుకు వచ్చి ఎందరో మంత్రులు పదవులు వదులుకునేట్లు చేశారు.

ఇలా వెళ్లిపోయిన వారిలో ప్రముఖులు శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, జగ్జీవన్‌రామ్‌లు. ఇద్దరు తిరిగి పదవికి రావాలనే ప్రయత్నాలు మొదటినుంచీ చేస్తూనే ఉన్నారు. ఒకరిని శ్రీ కామరాజు మంత్రి వర్గంలో చేర్పించారు, మరొకరు ప్రధానమంత్రి పదవికి పోటీచేసి ఓడిపోయారు. ఇంకా ఇతరులు, తమ ఎత్తులు వేస్తూనే ఉన్నారు.

కేంద్రంలో వర్గరాజకీయాలు బలపడటాన్ని కొనసాగాయి.

ఏకపక్షింపు ప్రచారం

ప్రచారశాఖ మంత్రిగారు సినిమా వారికి బహుమతులు పంచిపెట్టే హడావుడిలో అతిముఖ్యమైన ఆర్థిక విధానం ఒక దానికి ప్రచారం జరపాలన్న సంగతి మరిచిపోయినట్లు కనిపిస్తుంది. "పెత్తందారు" లలో ప్రముఖుడయిన శ్రీ ఛెస్టర్ బవుల్స్ గారి ధర్మమా అని ఆయన మరొక "వాయిస్ ఆఫ్ అమెరికా" వివాదాన్ని లేవదీయగలిగారు. గ్రామప్రాంతాలలో చిన్న చిన్న రేడియో స్టేషన్లని అమెరికా సహాయంతో నెలకొల్పాలా, వద్దా, అనేదే ఈ వివాదం సారాంశం. కాంగ్రెసు పార్టీని ఆవరించిన మందకొడితనాన్ని ప్రతిపక్షం వారు బాగా వాడుకుంటున్నారు.

ఈ గందరగోళంలో రూపాయి విలువ తగ్గింపు గురించి ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వ్యాఖ్యానాలు చెయ్యటమేకాక, తమకి తోచిన విధంగా ప్రవర్తిస్తున్నారంటే ఆశ్చర్యం ఏముంది? ధరలు పెరిగి పోతున్నాయి. బారెల్లీలో ఎవరో వంద రూపాయల నోటుని 64 పైసలకి అమ్మినట్లు ఒక వార్తాపత్రిక ప్రకటించింది.

ఢిల్లీ, దేశ రాజధాని ఇక్కడి వారు ఆదర్శవంతంగా ప్రవర్తించాలని అనుకోనయినా అనుకోవాలి. కాని ఇక్కడి రాజకీయ నాయకులు తమ స్వంత వ్యవహారాల్లో మునిగి ఉన్నారు. కాశ్మీరు నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిరపడిన శ్రీ మీర్‌ముష్టాక్ అహమ్మద్ గారు ఢిల్లీకి స్వీయ పరిపాలన కావాలనిచేసే ప్రచారంలో పాల్గొంటున్నారు తప్ప జాతీయ సమస్యలని పట్టించుకోనటమే లేదు ఉత్తరప్రదేశ్‌లో త్రిపాఠీ వర్గం ప్రజలలో ఏదో సంచలనం లేవదియ్యాలని ప్రయత్నిస్తోంది. పంజాబ్‌లో 'నాయకత్వం—యుద్ధం' మిగతా అన్ని విషయాలనీ దిగజారుస్తోంది. మధ్యప్రదేశ్‌లో బస్తర్ తిరుగుబాటుని అణగ దొక్కటంలో అందరూ నిమగ్నులయి ఉన్నారు. కమ్యూనిస్టులు 'బంద్'లు నడుపుతామని బెదిరిస్తున్నారు.


రష్యా ఆమోదం

శ్రీమతి గాంధి విధానాలని రష్యా ఆమోదించటం లేదని కమ్యూనిస్టులు అంటున్నారు. వీరే పశ్చిమ దేశాలు భారతదేశం వ్యవహారాల్లో కల్పించుకొంటుందని అరిచేవారు.

ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనే వ్యక్తి ధైర్య సాహసాలు కల ఒక అబల కాని ప్రబల ప్రేమాభిమానాలతో కోరి .... కోరి కూర్చుంచి కిరాటి ...



పశ్చిమజర్మనిలో వివిధవస్తువులను ఎన్నుకునేందుకు జరిగిన ప్రదర్శనలో పెళ్ళికి సరిపడే గడియారం కొన్న యువతి.



మేఘం వర్షించింది

సి. కనకాంబరరాజు

ఆకాశం మేఘావృతమై వుంది. భీకరమైన వురుములు మెరుపులు. వాటి వెనక చల్లని వర్షపు జల్లు కోసం ఎదురు చూస్తున్నాను.

“సార్. . ఎక్స్‌ప్రెస్ డెలివరి ....”

సంతకం చేసి తీసుకున్నాను.

ఆ వుత్తరం రాజుకి నా కేరాఫ్ అడ్రస్ చూసి నిట్టూర్చాను.

'పాపం పిచ్చితల్లి' అనుకుంటూ కవరు చించి, వుత్తరాన్ని బయటికి తీశాను.

అలవోకగా చదివాను.

సగం ప్రాణం లేచిపోయింది.

మళ్ళీ చదివితేనేగాని యదార్థాన్ని గ్రహించే శక్తి లేకపోయింది.

చేతులు వణుకుతున్నాయి.

“బాబూ........,

మొన్న నీవు పంపిన ఏభై రూపాయలు అందినై. నా పోషణకు యాభై రూపాయలైతే చాలవూ? పరాయి వూళ్ళో నువ్వక్కడ ఏం బాధపడుతుంటావో ఏమో! నాయనా, నాకు నానాటికీ నీరసం ఎక్కువవుతోంది ముసలితనం గదా? సత్తువ సన్నగిల్లుతోంది. నిన్ను చూడాలని వుంది. ఎన్నిసార్లు రమ్మని వ్రాసినా నువు రావయ్యె. సెలవు దొరకదనో, అత్యవసరమైన ఆఫీసు పనిమీద మరో వూరువెళ్తున్నాననో, వ్రాస్తూ వుంటావు ఒకవేళ నేను హఠాత్తుగా వచ్చేస్తానేమోనని కదూ? అలా వ్రాసి ఎక్కువగా డబ్బు పంపిస్తుంటావు. ఇలా ఎంతకాలం నా కళ్ళు కప్పుతావు? నువు పంపిన డబ్బుతో నిన్ను చూసుకుని ఆనందించమంటున్నావా? నాకూ కళ్ళున్నాయి గనుక, కన్నకొడుకును చూడాలన్న ఆపేక్ష వుంటుంది. నీకేం తెలియదు గనకనా? కన్నతల్లి మనస్సు నీకు అర్థంకాదు గనకనా? నీ సమాధానాలు విని విని నాకు విసుగు పుడుతోంది నిన్ను చూడాలనే తహతహ ఎక్కువవుతోంది. అందుకే ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వచ్చేస్తున్నాను. స్టేషనుకురా స్టేషన్లోనే నా కళ్ళకు విందు చెయ్ నాయనా ఇంక ఒక్కక్షణం కూడా నిన్ను చూడకుండా యిక్కడ వుండలేను. నిన్ను చూడకుండానే యీ జీవితం యిలా ముగిసిపోతుందేమోనని భయంకూడా కలుగుతోంది. అందుకే ఇంత తొందర పడుతున్నాను నేను వస్తున్నానని యీ వుత్తరంతో తెలుసుకుని, నా రాక మానుకునేందుకు అడ్డుగా ఎక్కువ డబ్బుతో టెలిగ్రాం మని యార్డరు పంపేవు గనుక. పిచ్చితండ్రీ, ఇంతవరకు డబ్బుతో కళ్ళను కప్పేశావు గాని, యీసారి కాళ్ళను కప్పేయలేవులే నిన్ను బాగా అర్థం చేసుకున్నే, వ్యవధి లేకుండా బయలుదేరి వస్తున్నాను పిచ్చి పిచ్చి పనులు చేయక నేను రావడం మాత్రం ఖాయం. నేను వచ్చే సమయానికి నువ్వక్కడ లేకపోతే, నిన్ను చూసేవరకు అన్నాహారాలు ముట్టేదిలేదు. అర్థమైందా? నాకు డబ్బుకాదు ముఖ్యం, నువ్వూ నీ సుఖమూను తెలిసిందా? నీ డబ్బు నాకు అక్కరనే లేదు. కళ్ళకు కనిపిస్తే అదే పదివేలు వచ్చేప్పుడు నీకు బాగా ఇష్టమని మున్నుండలు తెస్తున్నా—

దీవెనలతో

నీ

అమ్మ”

మిన్ను విరిగి మీద పడినట్లయింది.

ఇప్పుడేం చేయాలి? ఏం చేయాలి?

ఉత్తరంలో ప్రతి అక్షరాన్ని గుర్తు చేసుకుంటూ

కర్తవ్యాన్ని ఆలోచిస్తున్నాను. ఉత్తరంలో రాజాకు సంబంధించినంతవరకు ఏదో లోపం కనిపించింది.

మళ్ళీ చదివాను.

తెలిసింది.

సున్నుండ రాజాకు యిష్టమైనది కాదు. అది నాకు చాలా యిష్టం.

రాజాకు జిలేబీ అంటే బాగా యిష్టం. ఇంటికి వెళ్ళినప్పుడల్లా వాళ్ళమ్మ అతని కోసం అది చేసి పెట్టేదట.

నాకు సున్నుండలు ప్రత్యేకంగా చేయించుకొచ్చి యిచ్చేవాడు.

రాజా యిష్టాయిష్టాలు తెలిసిన తల్లి యిలా ఎందుకు వ్రాసింది?

ఈ చిన్న విషయం గురించి తర్కించుకుని బుర్ర బద్దలు చేసుకోవడం యిష్టంలేదు.

కర్తవ్యాన్ని ఆలోచించాలి

రాబోయే విపత్తును ఎదుర్కోగల శక్తిని సంపాయించాలి.

తెరతొలగి నటకుడు ప్రేక్షకుల ముందు రాబోతున్నాడు ఈ నటకుడు సామాన్యుడు కాదు. జీవన్నాటక పాత్రధారుడు. జీవన్మరణ సమస్యలో చిక్కుకున్న ఆగంతకుడు.

గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఏం చేయాలో పాలుపోలేదు.

ఏం చేయాలి? ఏమిటి గత్యంతరం?

ప్రశ్నలు పరంపరగా సుడిగుండాల్లా నాచుట్టూ తిరుగుతున్నాయి. సమస్యలు పరిభ్రమిస్తున్నాయి. సమాధానించేందుకు పరిష్కరించేందుకు విధానం మాత్రం కన్పించడంలేదు.

ఇంతకాలం దాకా ఎంతో కష్టతరంగా రాజా కిచ్చిన మాట నిల్పుకోగల్గాను.

కాని ..... కాని.....

కొమ్మ, దానికి చుట్టబడిన లత వీటి రెంటికీ ఎంత సంబంధం వుందో రాజాకు నాకు అంత సాన్నిహిత్యం వుంది.

నేను రాజాకు మాటిచ్చాను. రాజా నా దగ్గర నుంచి మాట తీసుకున్నాడు. నేను విస్మరించలేదు.

కాని నిజం దాగదు.

రాజా ఎప్పుడూ అంటూ వుండేవాడు.

'లత అర్ధాయుష్షులో నిష్క్రమిస్తుంది. కొమ్మ మిగుల్తుంది కొమ్మ, ఆశ్రయించిన లత ఆవాళ్ళు తుడుచుకోదు' — అని.

అన్నమాట నిలబెట్టుకున్నాడు రాజా.

నేనూ నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా.

ఈ రోజు యిలా సందిగ్ధావస్థనుంచేంత దాకా, ఇంకా ఆఖరి క్షణం దాకా రహస్యం నిగూఢంగా వుంచేందుకు శక్తినంతాధారపోసి ప్రయత్నిస్తున్నాను. ప్రయత్నిస్తాను

రాజా నన్ను వీడినప్పటి నుంచి నేను నాలో లేను జీవితమే మారిపోయింది.

జీవితం ఇప్పుడు పట్టి 'చేట పెయ్యిలా' వుంది.

భగవంతుడు పుట్టించాడు గనక, బ్రతికి నందాక బ్రతకాలి గనక, బ్రతుకుతున్నాను. కొంతకాలం బ్రతక్క తప్పదు మరి

రాజా తల్లికోసమైనా, ఆ మాతృమూర్తి ఆనందం కోసమైనా, రాజా కిచ్చిన మాట నిల్పుకునేందుకు స్థిరంగా వుండక తప్పదు.

నా గురించి నేను బ్రతుకడం ఎప్పుడో మానేశాను.

నా కనుచూపుల్లో రాజా ఉండగా నేను నా కోసమే బ్రతికేవాణ్ణి. తర్వాత నేను నేనుగా లేనేలేను. విచిత్ర పరివర్తన!

రాజా చెప్పినట్లుగా పది పదిహేను రోజుల కోసారి వుత్తరం వ్రాస్తున్నాను. నెలనెలా యాభై రూపాయలు పంపుతున్నాను. రాజా గుర్తుకు రాగా, బాధ భరించరానిది కాగా ఒక్కొక్కసారి మరింత ఎక్కువగా. కూడా పంపిస్తున్నాను.

నిజమే డబ్బుతో ఆ తల్లి కళ్ళు కప్పిస్తున్నాను మహా ఘోరం!

తన కొడుకు ప్రజ్ఞావంతుడయ్యాడని, మునలి తనంలో ఆడుకుని సుఖ సంతోషాన్ని కలుగజేస్తున్నాడని, పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నాడని, ఎన్నో ఎన్నో ఊహించుకుంటూ వుంటుంది. ఆ తల్లి.

తనకూ ఓపిక సన్నగిల్లుతోందని, ఎప్పటికీ కొడుకు తనను చూసేందుకు రావడంలేదని, స్వయంగా వచ్చేస్తోంది.

ఇదే మంత సాహసికమైనది కాదు.

ఈమాత్రం మాతృప్రేమ ప్రతి తల్లికీ సర్వ సామాన్యంగా వుంటూనే వుంటుంది.

అనురాగాల మధ్య నేను నలిగిపోతున్నాను. కాదు, ధర్మాన్ని నెరవేరుస్తున్నాను.

కొడుకును చూద్దామని లక్ష కళ్ళతో ఎదురు చూసే ఆతల్లి ఆశ మోసపోయిందని తెలుసుకున్నప్పుడు..........

అమ్మో, యింకేమైనా వుందా?

ముందుకు వూహించలేకపోయాను.

జరగబోయే దాన్ని గురించి గ్రహించక తప్పదు!

వచ్చి రాగానే నా రాజా ఏడీ? నా బంగారు తండ్రి కనిపించడేం? అని అడిగితే ఏం చెప్పాలి?

రాజా చచ్చిపోయాడని, దారుణంగా చచ్చిపోయాడని నా నోటితో ఎలా చెప్పగల్గుతాను?

కొండంత ఆశ గంగలో కలిసిపోతే ఆతల్లి ఏమైపోంది?

నేను నాటకమాడుతున్నట్లు తెలిసిం తర్వాత క్షమిస్తుందా ఆతల్లి?

లేదు, ఎప్పటికీ క్షమించదు!

రాజా ఆదేశం పైనే, అతని కోరిక పైనే నేనిలా బలవంతాన అయిష్టంగా చేయవలసి వచ్చిందని ఆ తల్లిని ఎలా నమ్మించేది?

నేను 'మోసగాడు'గా మిగిలిపోతాను.

ఉత్తరాలు రాజా వ్రాస్తున్నట్లే వ్రాసి నమ్మించాను.

డబ్బు రాజా పంపుతున్నట్లే పంపి, మరింత ఎక్కువ పంపి కళ్ళు మూశాను.

ఆ తల్లికి అట్టే చదువు రాదు గనక, వ్రాతను గుర్తు పట్టేటంతటి పరిశీలనా జ్ఞానం లేదు గనక, అమాయకురాలు గనక వేషం వేశాను.

ఎదుట పడింతర్వాత ఆమె కళ్ళు అమెను ఇక మోసంచేయలేవు.

నా మోసం మాత్రమే వెల్లడవుతుంది. నా వ్యక్తిత్వం బజారుపడుతుంది.

ఆ తల్లి నన్ను అసహ్యించుకొంటుంది.

నాకు తెలుసు. ఏదో ఒకరోజు యిలాంటి దారుణ అశనిపాతానికి నేను గురవుతానని.

నాగురించి నాకు భయంలేదు. నాగురించి భయపడే వాళ్ళు అంతకన్నా కు.

అన్నిటి కన్నా భయంకరమైంది....

రాజా పోయాడని, దారుణంగా చచ్చిపోయాడనే వార్త ఆమె చెవిన వేయడం.

ఈ వార్త విన్నతర్వాత ఆతల్లి గుండె పగిలి కూలిపోదూ. ?

అన్యథా శరణం నాస్తి భగవంతుడే యిక నాకి సహాదారి చూపించాలి.

భగవంతుడానన్ని విషమ పరీక్ష నుంచి కాపాడు తండ్రీ!

నాకు భగవంతుడి మీదనమ్మకం రాజాతో పాటే పోయింది.

అయినా పరీక్షిద్దా మనిపించింది.

మానవాతీతమైన కార్యం గనక భగవంతుడనే వాడుంటే నా మొరాలకించి తీరాలి.

నాస్తికుల్ని ఆస్తికులుగా మార్చే శక్తి భగవంతుడిలో వుండే వుంటుంది. లేకపోతే ఆమూర్తి సార్థకత ఏముంటుంది గనక!

నేని నాటకం నుంచి నిష్క్రమించే ప్రక్రియను బోధించి మనశ్శాంతిని ప్రసాదించమని కోరుకున్నాను. ఈ కఠిన పరీక్షకు నిలబడలేను. అని మొర పెట్టుకున్నాను.

విన్నాడో లేదో!

చేతులో వున్న వుత్తరం మెలికలు తిరిగి పోతూ బుసలు కొడుతున్న పాములా కనిపించింది.

ఈ దినం ఎలా గడుస్తుందో?

'రేపు' తొందరగా వచ్చేస్తే ఎంత బావుండును?

నా పిచ్చిగానీ, 'రేపు' తొందరగా వచ్చినంత మాత్రాన ఈరోజు జరగాల్సింది జరక్క మానుతుందా?

స్టేషనుకు వెళ్ళాలి.

ఆమెను గుర్తించి విషయాన్ని వెల్లడించాలి.

ఉధృతమైన సముద్ర కెరటాల తాకిడికి యీ చిన్న నావ తట్టుకోగల్గాలి.

ఆమె ఎలా వుంటుందో? గుర్తించేది ఎలా? ఒక గ్రూపు ఫోటోలో రాజా తన తల్లిని చూపించిన జ్ఞాపకం. కాని అది చాల ఏళ్ళ క్రితంది.

గుర్తించలేనేమో!

అలా అయితే మరీ మంచిది.

రాజా బదులు నేను స్టేషనుకు వెళ్తాను? నన్ను రాజాగా ఆమె చూస్తుందా? విచిత్ర సన్నివేశం!

లేదు. నేనలా చెప్పలేను. నాకా ధైర్యం లేదు. పడాను.

చెప్పను. ఆమెవరు, నేనెవరు? ఎందుకు వెళ్ళాలి? రాజా కోరిక పైనే నేనీ నాటకం ఆడుతున్నాను. ఇందులో నాకేమీ ప్రమేయంలేదు. సంబంధం లేదు. దీనికి కారణం స్వార్థమేమీ కాదు.

నాటకం యీ నాటితో ముగిసిపోవలసిందే.

నాటకాంతం విషాదాంతమై పోతుంది!

కామూలన్న నాటకం విషాదాంతమా?

ఎలా తప్పించుకుందామన్నా అంతరాత్మలోని నా సర్దుబాటు గ్రాహ్మి అరికట్టు తూనేవుంది.

రాజా కళ్ళ ముందు ప్రతిబింబించాడు.

మిత్ర ధర్మాన్ని ఏమరుస్తున్నావా అని అడుగుతున్నట్లనిపించింది

ప్రాణ స్నేహితుడు తల్లి నాకు తల్లికాకుండ

ఎలా ఉంటుంది? కాకపోతే నాకీ శ్రమంతా ఎందుకు ఆమె నాకూ తల్లే.

రాజా పోయాడని ఆమెకు తెలియదు పాపం.

అలా తెలియకుండానే యింతవరకు గడిపాను.

డబ్బు ఎక్కువగా పంపించడంతో ఏమీ అను మానించలేదు గదా ఆతల్లి?

అలా ఎందుకౌతుంది?

తన కొడుకు కక్కడ నిక్షేపంగా ఉన్నాడనే ఆమె అనుకొంటూ వుంటుంది

ఎంతో ఉత్సాహంతో వస్తుంది.

నేను ఎదురవుతాను.

ఆమె కొయ్యబారిపోతుంది. విషయం విని ప్రాణాలు కూడా విడిచి పెట్టేస్తుందేమో!

అలా కూడా జరగొచ్చు.

అప్పుడు నేను హంతకుడ్ని!

భగవంతుడా చివరకు నాచేత ఎంతెంత ఘోరాలు చేయిస్తున్నావు? నే నెలా భరించగల్గుతాను? ఆమె వచ్చేముందే నాకెందుకు చావు ప్రసాదించవు? నన్ను ఈ సమస్యకు దూరంగా ఎందుకు తొలగించవు?

"బంయ్యి బంయ్యి ." ఎదురుగా వస్తున్న లారీ హారను నన్ను మేల్కొల్పింది.

అజాగ్రత్తకు నన్ను నేను తిట్టుకుంటూ పరుగెత్తుకెళ్ళి ఫుట్‌పాత్‌మీద పడ్డాను

చేతులో ఉత్తరం, కవరు అలానేవుంది.

నా పరిస్థితికి నవ్వొచ్చింది సమయం కాకపోయినా నవ్వేశాను, నాలోనే.

టైం చూసుకున్నాను. ఇంకెంతో టైంలేదు.

వాచీలో తిరుగుతున్న ఎర్రని సెకండ్ల ముల్లు భయంకరంగా కంపిస్తోంది

వికటనృత్యం చేస్తున్నట్టనిపించింది.

గంటలముల్లు అలానే నిలిచిపోతే ఎంత బావుండును?

కాలం నిలిచిపోతే??

మేఘం వర్షించింది

నేననుకున్నట్టల్లా అయ్యేట్టయితే నేను మానవుడ్నెలా అవుతాను?

అంతకంతకు విపరీతమైన ఆలోచనలు ఎక్కువవుతునాయి.

వేరుగా యింటికివెళ్ళి రాజా డైరీ తీసి గ్రూప్ ఫొటోలో రాజాతల్లిని గుర్తు పెట్టుకున్నాను

ఇంట్లో కూర్చో బుద్ధి పుట్టలేదు స్టేషను వైపు నడిచాను.

దార్లో, పార్కులో కూర్చుందామనిపించింది.

హఠాత్తుగా నా కళ్ళు ఒక దృశ్యాన్ని కేంద్రీకరించాయి.

రా ... ధ . ???

అవునా కాదా అని మరింత నిశితంగా చూశాను.

అవును రాధే! ఏం సందేహంలేదు.

కూడా వో మగపురుగుంది.

అతనిముఖం స్పష్టంగా కనిపిస్తోంది అతను రాధ 'కట్టుకున్నవాడు' మాత్రంకాదు. మరి ఎవరై వుంటారు?

ఎంతో చనువుగా ఖుషీగా కబుర్లు చెబుతూ, మధ్య మధ్య విపరీతంగా నవ్వుతో, గాలిలో ఎగిరిపోతోంది రాధ.

ఎవరతను? ఎవరై వుంటారు?

చెంప చెళ్ళుమన్నట్టయింది. నే తప్పు చేయకుండా దెబ్బ తిన్న అంతగా బాధ పడేవాణ్ణికాదు.

ఇది గాయమీద కారం జల్లిన వ్యధ

రాధ చరిత్ర గుర్తు రాగానే రాజా నా కళ్ళెదుట దీనవదనంతో కనిపించాడు.

చెళ్ళుమన్న దెబ్బ తిన్నవాడిలానే మారిగాను.

ఆ బాధ నన్ను రెండేళ్ళముందుకు పడేట్టు ఒక త్రోపు తోసింది.

నిశ్చేష్టుడనై నిలబడిపోయిన నా మనోపథంలో గత చరిత్ర సింహావలోకనమైంది.

అనుకోకుండా కళ్ళు అశ్రుపూరితాలైనాయి. రాజా నేనంటే ప్రాణమిస్తాడు. కాని నాకు ఇవ్వలేదు. అపవిత్రులకోసం ధారపోశాడు

ప్చ్ పోనీయ్ .

రాజా నాకేకాదు, నమ్మిన వాళ్లెవరికైనా తన ప్రాణమిస్తాడు. సమయంవస్తే! అది అతని సుగుణాల్లో ఒకటి.

నాకు సామాన్యునికన్నా కొంచెం ఎక్కువ సుఖ సౌఖ్య సంపదలుంటే, రాజాకు సద్గుణ సంపన్నతవుంది.

అతనికి లేనిది నాకు నాలో లేనిది అతనికి.

చక్కటి కాంబినేషన్

రాజా అంటే నాకు ఎనలేని మమకారం, ఆప్యాయత అవును నే నొక్కోసారి అతన్ని లాలించి అనునయించాల్సి వచ్చేది.

పాలనురుగులాంటి మనసు కల్మషానికి ఏమాత్రం తావు కాందీను

మంచి మనిషి అన్నదానికి సరైన నిర్వచనం రాజా

నేనేకాదు, రాజా నెరిగున్న ఎవరైనా అలానే అంటారు.

రాజాలాంటి మిత్రుడు దొరకడం నాకు అప్పటిలో గర్వకారణమే ఇయింది.

—ఇది రాజాకు నాకూ వున్న సామీప్య సంబంధం.

* * *

ఆఫీసు పనిలో ఆ నెలకు నిర్దేశింపబడిన 'దేశాటనం' ముగించుకుని నగరనికి తిరిగి వచ్చాను. నగరం నా స్థిర నివాసమని చెప్పుకోడానికి వీలు లేదు.

నా బహిర్ప్రాణం—రాజా ఇక్కడే ఉన్నాడు. అతన్ని చూస్తేనేగాని మనశ్శాంతి వుండేదికాదు. ఎక్కడెక్కడ తిరుగుతున్నా రాజాకు కనిపించి వెళ్ళిపోవడం నాకో అలవాటు

వచ్చిరాగానే యథావిధిగా రాజాను చూద్దామని బయలు దేరాను తలుపు తాళం వేసివుంది. అది వారం స్కూలుకు సెలవేకదా ఎక్కడికిపోయి వుంటాడు?

కొంతసేపు అక్కడే తారట్లాడాను.

రాధతో ఏ సినిమాకైనా చెక్కేయలేదు గదా అనుకున్నాను

అంతలో ఎదురింటి కుర్రాడు కన్పించాడు.

నేను పిలవబోయేముందే, నేను రాజాగది గుమ్మం దగ్గరుండడంచూచి నా దగ్గర కొచ్చాడు.

"మాష్టారు హాస్పిటల్లో ఉన్నారు" అని చెప్పి తుర్రుమన్నాడు.

తాళంకోసం వెదకాను.

ఎప్పటిలా ద్వారంమీద కంతలోనే ఉంది.

తల దిమ్మెక్కిపోయింది


తాళం యాంత్రికంగా కోటు జేబులోకి వెళ్ళిపోయివుంటుంది

హాస్పిటలుకు వెళ్ళాలి రాక్సీమీదవెళ్తే ఆలస్యమవుతుందని అడ్డదారిన పరుగెత్తు కెళ్ళాను.

అక్కడ డ్యూటీలోవున్న నర్సు నాకు తెలుసు. పలకరించింది రాజా 'కాట్' చూపించింది దగ్గరగా వెళ్ళాను.

ఆక్సిజను యిస్తున్నారు

(48 వ పేజీ చూడండి)



సీరియల్

ముద్ద మందార



జ రి గి న క థ

తోటమాలి భార్య సింహాచలం తలలో నుంచి జారిపడిన ముద్దమందార పువ్వు వాసును గతంలోకి తీసికెళ్తుంది గోపాలపురం బదిలీ అయిన వాసు యింట్లో పనిమనిషి సింహాచలం కొద్దికాలం తర్వాత అతని జీవితంలో ప్రవేశిస్తుంది రహస్యంగా జరిగిన వారి కలయికను విధి బయట పెట్టబోతున్నదని తెల్సుకున్న సింహాచలం వాసును ఆ ఊరు వదలి వెళ్ళవలసిందిగా ప్రార్థించటమే గాకుండా అతని పేరును కూడా బయట పెట్టనని వాగ్దానం చేస్తుంది వాసుకు వివాహం అయి చాలా సంవత్సరాలు కాల వాహినిలో కొట్టుకుపోతాయి తనకు సాయం చేస్తున్నది భాస్కరం అనుకున్న రమణ ఆయన కంట బొమ్మంతా చూడాలని ఉబలాటపడ్తాడు కట్టుకథ చెప్పి రమణను ఆ ప్రయత్నం నుంచి విరమింపజేస్తాడు భాస్కరం మార్యం మనస్సు కనుక్కుని అతని పెళ్లి విషయం భాస్కరానికి చెప్తాడు వాసు సినిమా హాల్లో రమణను కళ్లారా చూడగలుగుతాడు వాసు

8

మరునాడు టపాలో రామంవద్దనుంచి, భాస్కరం వద్దనుంచి ఉత్తరాలు వచ్చాయి రామం ఉత్తరం పక్కనపెట్టి, భాస్కరం కవరుచించి ఉత్తరాన్ని తీశాను ఉత్తరంలో మరో ఉత్తరంవుంది అది భాస్కరానికి రమణ రాసినది

—మీరు చెప్పరాని రహస్యమేదో దాస్తున్నారు నాకు చాలా ఆత్రంగావుంది కనీసం ఆ విషయమైనా నాకు తెలియజేయండి ఓనామహాలు మొదలు యంబి బియస్‌వరకు నన్ను చదివించిన పుణ్యాత్ముణ్ణి నేను చూడలేకపోతే నా జన్మ వృథా, చదువు వృథా అవుతుంది —మీ పాదాలు పట్టుకుంటాను నేనిక యీ మానసిక వ్యథకు గురి కాలేను నిట్టూర్చాను

భాస్కరం రాసిన భాగం తీశాను

"—ఈ దాగుడుమూతలుమాని, యిప్పటికయినా నిజం చెపితే అందరికి మంచిది లేకపోతే అతను పిచ్చివాడై పోతాడేమోనని భయంగావుంది ఆ తరువాత నువ్వూ నేనూ చేయ గలిగిందేమిలేదు ఇప్పటికయినా నీ పిరికతనానికి స్వస్తిచెప్తే మంచిది అతని ముఖం చూడడానికే భయంగావుంది నీ అనుమతయితే డబ్బు నాకు నువ్వే యిస్తున్నట్టు నిన్ను కలుసుకుంటే విశేషాలు తెలుస్తాయనీ చెప్తాను ఈ పద్ధతి మంచిదో, కాదో నాకు తెలియ జై— కాలం వృథాగా పాడుచెయ్యడం మంచిదికాదు అతను మానసికంగా చాలా బాధ పడుతున్నాడు "

నుదుట పట్టిన చమట తుడుచుకున్నాను

రామం ఉత్తరం చదివాను పరీక్షలు బాగా రాసినట్టు రాశాడు ఒకవారం రోజుల్లో వస్తానని రాశాడు ఉత్తరం బల్లమీద పడేసి, కుర్చీలో కూలబడ్డాను తన కొక అన్నయ్య ఉన్నట్టు తెలిస్తే రామం వూరుకుంటాడా! అంతటి నీచుణ్ణని తెలుస్తే నామీద యిదివరకు వున్న ప్రేమానురాగాలుంటాయా!!

రామం అసలే కోపిష్టి రాధ పోలిక

నా మనస్సు రామం చిన్నతనంమీదకు పోయింది.

" రామానికి మూడు సంవత్సరాలు వచ్చేవరకూ నేను పెళ్లి విషయం తలపెట్టనేలేదు. నాన్నగారూ, వారి స్నేహితులూ, నా స్నేహితులు, చుట్టాలూ నన్ను పెళ్లి చేసుకోమని బలవంత పెట్టడమే కారణం పదిమందీ కలిసి ఒకటి చెయ్యమని బలవంతపెడితే అది దైబుద్ధి కాదంటారు అలాగే వద్దన్న పని దైబుద్ధి అవుతుంది కూడా నా పరిస్థితి అలాగే అయ్యింది

గడచిన మూడేళ్ళలోనూ నాన్నగారు చాలా సార్లు చెప్పారు చెప్పించారు నాకు వివాహమంటే భయం వేసేది అనేకసార్లు గోపాలపురం వెళ్లి సింహాచలాన్ని చూడాలనిపించినా, వెళ్ళడానికి ధైర్యం చాలేదికాదు నాన్నగారి దగ్గర పని చేసేవాళ్లు వెళ్ళాలంటే తనకు చెప్పాల ఏ కారణమూ లేకుండా ఏదో స్నేహితుణ్ణి చూడ్డానికంటే— "ఇలాటి వాటిమీద కష్టార్జితం తగలెయ్యడం నా కిష్టంలేదు" అంటారు నాన్నగారు

ఓరోజు నాన్నగారు నన్ను పిలిచి, "అబ్బాయ్! చేస్కో చేస్కో అంటే చేస్కోను చూస్కో, అని పంతంపట్టి నువ్వా సంగతసలు మాట్లాడటం లేదు నేను యివాళా, రేపో హరీమంటాను. నువ్వీలోకంలో ఏకాకివైపోతావు ఒక మనిషికి కనీసం ఒక ఆత్మీయుడైనా అవసరం యీ లోకంలో.

నా అనుకునే వస్తువు—అంటే ఒక ప్రాణి తనుకో—అవసరం నీకు వయస్సేమీ విపరీతం అవలేదు. నీ వయస్సువాళ్ళింకా వివాహాలు చేసుకోనివాళ్ళే వున్నారు. ఆలోచించుకో! ఆ పసికందును వాళ్ళ ఎన్నాళ్ళ పెంచుతారు? నువ్వు ఎలా పెంచగలవు? నిన్ను బలవంతం చెయ్యడం నా ఉద్దేశ్యంకాదు. కానీ ఒక్కసారి జాగ్రత్తగా ఆలోచించు'' అన్నారు.

నాన్నగారి మాట కాదనలేక, తల వూపి, పెళ్ళి చేసుకోడాని కిష్టం లేకపోయినా, ''ఆలోచించి చెపుతానండి'' అన్నాను. ఆ మాత్రానికి నాన్నగారు ఆనంద పడ్డారు.

ఆరోజు రోజులాగే రామాన్ని చూడ్డానికి వెళ్ళాను. రాధతల్లి రామాన్ని ఒళ్ళో కూర్చోపెట్టుకుని, అక్షరాలు రాయిస్తోంది. నన్ను చూసి, ''రా బాబూ'' అంది పరంధామయ్యగారు వ్యాపార విషయాలు, కుశల ప్రశ్నలూవేసి, మేడమీదికి వెళ్ళిపోయారు.

రామం మారాం చేసే సంగతులు, వాడి తెలివి తేటలు అవీ ఆవిడ నాతో చెప్పి, ''రాధ ఉండుంటే ఎంత ఆనందించేదో పాపం!'' అంది నిట్టూరుస్తూ.

నేనూ నిట్టూర్చాను.

''బాబూ ఓ మాట చెప్తాను వింటావా! రోజూ చెప్పేదే అనుకో! అయినా విను'' అని ప్రారంభించింది.

''మే మిక బ్రతికినంతకాలం బ్రతకము. కనీసం బాబుని చూసుకోడానికి నీకు ఒక మనిషి కావాలి కదా! నీ కా వయస్సు ముదరలేదు పోనీ అనుకోడానికి ''

నేను కుర్చీలోంచి లేచి బయటికి రాబోయాను. రామం 'నాన్నా' అంటూ నా కాళ్ళకు చుట్టుకు పోయాడు. గమ్మున వాణ్ణి ఎత్తుకుని, నా హృదయానికి హత్తుకున్నాను. నా కంటవెంట నీరు

ముద్దమందారం

కారింది. రామం తన లేత చేతులతో నా కన్నీరు తుడుస్తూ, ''అమ్మ కావాలి'' అన్నాడు. నా హృదయం భగ్గుమంది. నే చేసిన పాపానికి యీ పసికందుకా శిక్ష?

''ఆలోచించుబాబూ! వాడి ముఖం చూడు. వాడికి అమ్మ అంటే ఏమిటో కూడా తెలీదు'' అంటూ ఆవిడలేచి, నా దగ్గరకు వచ్చింది. నాకు కోపం విపరీతమయ్యింది. ''మా నాన్నగారు యీ మాటలన్నీ చెప్పి నన్ను నప్పించమన్నారా! చాల'' అన్నాను. ఆవిడ ఆశ్చర్యంగా నాకేసి చూసి, ''మీ నాన్నగారు చెప్పాలేమిటి? ఇదేమైనా తప్పు మాటా! రాధ మా కూతురు మాత్రంకాదా! కానీ ఏం చేస్తాం? పోయింది. దానితో పోగలిగామా! ఎలాగూ ఎలాగా పోలేము...'' అంది. ఆవిడ మాట పూర్తి చేసేలోగా పరంధామయ్యగారు క్రిందికి దిగివస్తూ, ''అవునోయ్! అది నిజంకాదా! పోయిన వాళ్ళకోసం మనమూ పోగలమా! ఆకాడికి మనం యీ ప్రపంచంలో ఆనందంగా ఉండాలంటే కష్టాలను జీర్ణం చేసుకోవాలి. మనస్సు రాయి చేసుకోవాలి. చెట్టంత కూతురు పోతే మేం చూడు ఎలా వున్నామో'' అంటూ కన్నీరు గుడ్డల్లో తుడ్చుకుని, లోపలకు వెళ్ళిపోయారు.

నాకు కోపం మరీం తెక్కువయ్యింది.

''రామాన్ని నేను తీసుకు వెళ్తున్నాను. నేనే పెంచుకుంటా. నా కొడుకు నాకు బరువుకాదు. మీకీ శ్రమక్కర్లేదు'' అనేసి, సమాధానంకోసం ఎదురుచూడకుండా రామాన్ని తీసుకుని యింటికి వచ్చేశాను. జరిగినదంతా విని, నా దురుసుతనానికి నాన్నగారు కూడా బాధపడ్డారు.

రామంతో ఆరోజంతా నేను బాధపడ్డాను.

''అమ్మ కావాలి. అమ్మమ్మ కావాలి. అక్కడే బావుంది అంటూ రామం మారాం ప్రారంభించాడు. ఎంతసేపు బ్రతిమాలినా అలి మొండికేసు క్కూర్చున్నాడు. నాకు ఏడుపొచ్చింది.

''నోర్మూయ్!''అనరిచాను. నోరు ముయ్యకపోవడం సరికదా మారాం మానేసి, ఏడుపు ప్రారంభించాడు. పనివాడిని పిలిచి, రామాన్ని ఆడించే 'ఆయా'ని పిలుచుకు రమ్మన్నాను.

వాడెళ్ళి నరసమ్మను తీసుకువచ్చాడు. ఆవిణ్ణి చూస్తూనే రామం శాంతించాడు. ''మీరు యీ రోజునుంచీ యిక్కడే వుండండి. వాళ్ళింటిచ్చేవారు!'' అన్నాను.

''భోజనంపెట్టి యూళ్ళి బాబూ. ఇంటిపనులు కూడా చేసేదాన్ని, అందావిడ. నాలో అహంకారం ఎగిదన్నింది. ''భోజనంపెట్టి నేను పందిస్తాన్లే. పై పనీ, పాడుపనీ ఏమీ చేయనక్కరలేదు. వాడి నాడిస్తే చాలు: ఇదిగో పంద'' అంటూ అలమార లోంచి పది పదు లావిడకు తీసిచ్చాను. ఆవి డానందం పట్టలేకపోయింది. డబ్బు కళ్ళ నద్దుకుని, బాబుని చంక నేసుకుని, నా కో నమస్కారంపెట్టి, వెళ్ళి పోయింది.

విజయగర్వంతో నేను కుర్చీలో వాలాను.

ఏ గొడవా లేకుండా మూడురోజులు గడి చాయి. ఆఫీసుకు కూడా వెళ్ళకుండా యింట్లోనే కూర్చున్నాను. తప్పనిసరయితే మోటారు సైకిలు మీద వెళ్ళి ఓ గంటలో వచ్చేసేవాణ్ణి. నాలుగో నాడు బయాటనుంచి వస్తూ రామానికి ఆట వస్తువులు కొనితెచ్చాను. వాడు పరమానందంతో ఆటలో మునిగిపోయాడు. నేను కుర్చీలో కూలబడ్డాను. నా మనస్సులో సింహాచలం మెదిలింది. సింహాచలం గుర్తు రాడానికి కారణం లేకపోలేదు. ఇంటికి వస్తుండగా దారిలో ఒకమ్మాయిని చూశాను. ఆ పిల్ల నడకతీరు, ఒడ్డూ పొడుగూ సింహాచలాన్ని గుర్తుకు తెచ్చాయి.

తివాచీమీద కూర్చుని ఆడుకుంటున్న రామాన్ని చూసేసరికి సింహాచలం కొడుకు ఎలా ఉంటాడో అనిపించింది. వాడు ఆడుకోడానికి బొమ్మ లుంటాయా. ... లేక కుండ చిప్పలతో......

నే వూహించలేకపోయాను.

భయంతో రామాన్ని నా గుండెకు అదుము కున్నాను. ఒకవేళ భగవంతుడింకా నన్ను శిక్షించ దలుచుకుంటే

సింహాచలం ఎలావుందో!


''నాన్నా'' అన్నాడు వూపిరాడక రామం. రామాన్ని వదిలేసి, ఆయాసంతో కుర్చీలో కూలబడ్డాను. ఇంతలో నర్సమ్మగారువచ్చి, ''బాబూ పంతులమ్మగారొచ్చారు'' అంది.

''పంతులమ్మగారేమిటి'' అన్నాను.

''అవునుబాబూ. మన బాబుకి ప్రయివేటు చెప్పే పంతులమ్మ'' అందావిడ. రామానికి ప్రయివేటా? దానికో పంతులమ్మా. ''రమ్మను'' అన్నాను. ఆవిడ వెళ్ళి పంతులమ్మగారిని పిల్చుకొచ్చింది. ఆశ్చర్యంతో నా కళ్ళు పెద్దవయ్యాయి.

''నమస్కారం'' అందామె చేతులు జోడిస్తూ

''కూర్చోండి'' అన్నాను యాంత్రికంగా. ఆమె.



కూర్చుంది. నేను యిందాక చూసిం దామెని. అవును. ఆకుపచ్చచీర, చామనఛాయ, చక్కని ఆరోగ్యమయిన, అందమైన శరీరం. సవయో....

వూహాలను తెంపేశాను.

ఆమె గొంతు సవరించుకుని, "మన బాబుకి ప్రయివేటు చెప్పేదాన్ని నేను. బాబూకి అయినాడు వుందనికాదు. అసలు కారణం..." ఆమె ఓ లిప్త వస్తాయించి, మళ్ళీ ప్రారంభించింది.

"మేం చాలా బీదవాళ్ళం ఒకనాడుమాత్రం యీనాటంత బీదవాళ్ళం కామని మా అమ్మ అంటుంది. నేను జ్ఞానం తెలుసుకునే వయస్సుకి వచ్చేసరికే అంతా అయిపోయింది సుభద్రమ్మ గారే నన్ను స్కూలు ఫైనలువరకూ చదివించి, ట్రైనింగు చేయించారు. ఇప్పుడు బాబు చదువు వంకను నెలనెలా పాతిక రూపాయ లిస్తున్నారు.."

అంటూ ఆగింది

"బాబుకి యిప్పుడు ప్రయివేట్లూ అవీ ఏమీ అక్కరలేదు కాన్వెంటులో చేర్పాలనుకుంటున్నాను" అన్నాను కొంచెం దురుసుగా— సుభద్రమ్మగారి మీద కసితో.

రామంవెళ్ళి ఆమె ఒళ్ళో కూర్చున్నాడు

నా మాటలకు ఆమె నిరాశగా నవ్వింది

"తెలుసు ఆమాత్రం వూహించి ఆవిడే చెప్పారు కానీ, ఆశతో ముక్కూ ముఖం తెలియని మీతో— సిగ్గువిడిచి బీద అరుపులు అరిచాను" అందామె ఆమె కంఠం వణికింది రామాన్ని క్రిందకుదింపి, లేచి నుంచుంటూ, "శెలవు" అని రెండుచేతులూ జోడించింది రామం ఆమె చీర కుచ్చిళ్ళు పట్టుకుని మారాం చేశాడు ఆమె వంగి రామాన్ని బుజ్జగిస్తూ "తప్పు అలా అల్లరి చెయ్యచ్చా! ఇదిగో నీకు చాకలెట్లు తెచ్చాను మళ్ళీ రేపొస్తాను. ఏం? ఏదీ నవ్వు అదీ మాబాబు మంచివాడు" అంది రామం బుద్ధిమంతుడిలా నవ్వుతూ వస్తువుల ముందు కూర్చున్నాడు. న్నాడు ఆమెనిట్టూర్చి, నాకేసిచూసి వెళ్ళిపోయింది నేనుతలెత్తి ఆమెకేసి చూశాను గడపదాటి ఆమె వెళుతుంటే తలలోంచి పువ్వు—మందారపువ్వు— క్రిందపడిపోయింది. మందార పువ్వుచూడగానే నా ప్రాణం ఝల్లుమంది గమ్మున వెళ్ళి ఆపువ్వు తీసుకుని జేబులో పెట్టేసుకున్నాను ఇంతలో నరసమ్మగారువచ్చింది.

"వంటులమ్మగార్ని పిలవండి" అన్నాను. ఆవిడ నాకేసివిచిత్రంగా చూసి, గబగబవెళ్ళిపోయింది. జేబులోంచి మందారపువ్వుతీసి, దానికేసి చూశాను. అందులో సింహాచలం కనిపించింది. బయట అడుగుల శబ్దంవిని పువ్వు జేబులోకి తోసేశాను. ఆమె వస్తూనే "పిలిచారట"అంది. ఆమెకేసి చూశాను. కళ్ళు ఎర్రగావున్నాయి. ఈకాస్త సేపటిలోనే ఆమె ఏడ్చివుండాలి అవునుపాతిక రూపాయలాదాయం ఆపాతిక విలువ నాకేంతెలుసు?

"మీరుబాబుకి పాఠం చెప్పడానికి రేపటినుంచీ రావచ్చు మీకు జీతంయాభై యిస్తాను వాడు మారాంచేయకుండా చూస్తే చాలు .. పాఠాలు చెప్పినంత పుణ్యం" అన్నాను

చక్కని ఆమె కళ్ళలో ముత్యాల్లా కన్నీరు మెరిసింది. "శలవు రేపటినుంచీ వస్తాను"అంటూ ఆమె చేతులు జోడించింది.

ఆరాత్రంతా టేబులుమీద పెట్టిన మందార పువ్వును చూస్తూ కాలంగడిపాను మనస్సంతా విషకుంభంఅయిపోయింది సింహాచలానికి సంవత్సరంలో వస్తానని మాటిచ్చి నాలుగేళ్ళు దాటింది.. ఎలావుందో అసలువుందో, లేదో. .. ఆమె కొడుకు. నాపెద్దకొడుకు .

* * *

రోజూవుదయం ఏడుగంటలకు వచ్చేదామె. అప్పటికి రామం స్నానంవగైరాలు పూర్తిచేసుకుని మరీ కూర్చునేవాడు అప్పటితో నరసమ్మగారు వంటపనికి పోయేది ఆమెవచ్చి కథలుచెప్పడం, బొమ్మలు వేయించడం లాటివి చేయించి ఎనిమిదిన్నర ప్రాంతంలో వెళ్ళిపోయేది "టీచర్‌తో చెప్తా"నంటే రామం ఎంత పంతాన్నయినా వదిలేసేవాడు

రోజూ ఆమె మందారపువ్వు పెట్టుకుని వచ్చేది మందారకూ ఆమెకూ కూడా ఏదైనా సంబంధం వుందేమో ననిపించింది నాకు

ఆమెరెండుజీతాలు పుచ్చుకుంది

ఏమిటో ఆమెయింట్లో తిరుగుతుంటే నాకు సింహాచలం గుర్తుకువచ్చింది ఆవిడను గురించి మాట్లాడుకునేటపుడు 'టీచర్' అనడమేగాని, ఆమె పేరు తెలియక పోడం ఏమిటనిపించింది ఒకనాడు ఆవిడనివాళ అడిగి తీరాలి అనుకున్నాను

ఆరోజామె పాఠంచెప్పి వెళ్ళిపోతూ, "మనబాబు కొన్నాళ్ళుపోతే నాకే చదువుచెప్పేలా వున్నాడు అబ్బ ఎంతతెలివో" అంది రామం బుగ్గ ముద్దు పెట్టుకుంటూ నేనునవ్వేసి, "అల్లరివెధవ మీపేరు చెపితేగానీ ఏమారాము మానడు" అని, "అన్నట్లు మిమ్మల్ని టీచరుగారనడమేగానీ మీపేరుతెలీనే తెలీదు" అన్నాను

ఆమె సిగ్గుపడింది

"సుశీల" అంది

నేనామెకేసి, కళ్ళకేసిచూశాను మత్తెక్కించే ఆమెకళ్ళు నేలచూపులు చూస్తున్నాయి నాలో అక్షణంలో వింతకోర్కెలు చెలరేగాయి అతికష్టంమీద నిగ్రహించుకున్నాను

ఆమె "శలవు" అని నమస్కరించి వెళ్ళిపోతుంటే తలెత్తి ఆమెకేసి చూశాను నల్లని తాచుపాములా, చక్కగా చిక్కగా నిగనిగలాడ జడ తలలో మందారపువ్వు నడుస్తుంటే అటూయిటూ తాళయుక్తంగా వూగి, కోర్కెలను రేకెత్తించే జడ! సన్నని నడుము .

నిట్టూర్చి కూలబడ్డాను

* * *

మర్నాడు సుశీల పాఠంచెప్పడానికి వచ్చేసరికి నేను ముస్తాబయికూర్చున్నాను పదయ్యేసరికి "నమస్తే" అంటూ ఆమెవచ్చింది నేనూ "నమస్తే" అన్నాను. నాకళ్ళు మిరిమిట్లు గొలిపాయి ఆకుపచ్చటి అంచున్న తెల్లటిచీర, ఆకుపచ్చటి రవిక వేసుకుంది జడవదులుగా వేసుకోడం వల్ల చెవులమీదపడుతోంది చక్కగా కాటుక పెట్టుకున్న ఆమె కళ్ళు మిలమిలా మెరిసి పోతున్నాయి

బాబుకి ప్రయివేటు చెప్పే గదిలోకి వెళ్ళిపోయింది ఆమె. రాధ చనిపోయిన యిన్నాళ్ళకి నామనస్సు స్త్రీ అందంమీదకు పోయింది యాంత్రికంగా కుర్చీలోంచి లేచి, ఆగదివైపు వెళ్ళాను. సుశీల గదిలో రాసుకుంటున్న రామంవెనుక నిలబడి వంగి, పలకకేసి చూస్తోంది అలా వంగడంవల్ల ఆమె మెళ్ళోగొలుసు క్రిందకు వాలి, చిన్నగా వూగుతోంది. అలా ఓ నిమిషం చూసి చైతన్యంలోకొచ్చి, అది మర్యాదకరం కాదని వెనక్కి వచ్చి కుర్చీలో కూర్చున్నాను ఇంతలో నరసమ్మగారు వచ్చింది

"టీచరు గారిని పాఠం అయ్యాక ఓసారిలా రమ్మని చెప్పండి" అని నేను నారూముకు వెళ్ళి కూర్చున్నాను హృదయంలో ఆరాటం బయలుదేరింది సుశీలని ఏమైనా నాదానిగా చేసుకోవాలి... చేసుకు తీరాలని పట్టుదల నిమిషాల మీద కొండంతయ్యింది ఆవేశంతో వళ్ళు వేడెక్కింది నుదుట చెమట పట్టింది ఒక వేళ సుశీలంగీకరించకపోతే...

ఏమయితే అదయ్యింది అడిగి తీరాలని నిశ్చయించుకున్నాను నేనడిగితే వినక పోతే నాన్నగారి చేతా, సుభద్రమ్మగారి చేతా కూడా అడగించచ్చు అనుకున్నాను ఓ గ్లాసుడు మంచినీళ్ళు తాగాను. నావూహాలకు ఒక సభ్యత కలుగ జేసుకుంటూ ఆమెను అడిగేవిధం ఆలోచింపసాగాను

"పిలిచారట" అందామె

"ఆ. అవును కూర్చోండి" అన్నాను ఆమె బల్లకెదురుగా వున్నకుర్చీలో కూర్చుంది నేను గొంతు సవరించుకునేలోగా రామంవచ్చి, "నాన్నగారూ ఈరోజు టీచరు పుట్టిన రోజట ఇదిగో యీ పెన్నుయిచ్చారు నాకు" అన్నాడు "సరేలే వెళ్ళు డుకో" అన్నాను రామం వెళ్ళిపోయాడు

"ఈరోజు మీపుట్టినరోజా' అన్నాను ఆమాట అనేసరికి విపరీతమైన ఆయాసం వచ్చింది. "అవును" అందామె చాలా నెమ్మదిగా నేను ధైర్యం చేసి," "మరిమావాడికి స్వీట్స్ తెచ్చిస్తే చాలా" అన్నాను ఆమె తలెత్తినాకేసి చూసింది నేనామె కళ్ళల్లోకి చూడలేక, తలదించుకున్నాను

"మీవంటివాళ్ళకు ఏమివ్వగలము పైగా మీపంచన బ్రతుకుతున్న వాళ్ళం అయినా,మీరు నిండుమనస్సుతో తీసుకుంటారనే నమ్మకంతో యీ చాకలెట్లు తెచ్చాను" అంటూ తన బ్యాగ్ లోంచి ఓ ఆరు చాకలెట్లు తీసి టేబిల్ మీద పెట్టింది " మీరివ్వడం నేను తీసుకోపోడమూనా, విషమిచ్చినా తింటాను" అంటూ ఒక చాకిలెట్ తీసుకుని కాయితం వొలిచి, చాకలెట్ నోట్లో వేసుకుంటూ , "మీరూ తినండి' అన్నాను.

సభ్యతకోసం ఆమె ఒక చాక్లెట్ నోట్లో వేసుకుంది. పెదిమలు విడకుండా నములుతుంటేఆమె మూతినాకు వింతగా కనుపించింది ఇంతలో ఓచిన్న వూహతట్టి, డ్రాయర్‌లోంచి కొత్తపార్కర్‌పెన్నూ ఓ పందరూ పాయలూ తీసి టేబుల్‌మీదపెడుతూ "మీరు పుట్టినరోజుకి నాప్రజంట్స్" అన్నాను. ఆమె ముఖం వివర్ణమయ్యింది లేచినిలబడింది. ఆసమయంలో ఆమె వక్షస్థలం చురుకుగా పైకీ క్రిందకూఆడసాగింది. నేనూ లేచినిలబడ్డాన.

వైజ్ఞానిక గాథావళి-64

కొంచెము గదా – తేడా ?

– న్యూటన్ –

– డాక్టర్ –




గురుగ్రహానికి కనపడిు నాలుగు ఉపగ్రహాలూ గురుడిచుట్టూ ముందుకి పోతూనే తిరుగుతున్నాయిగాని కొంతకాలము ముందుకీ మళ్లీ వెనక్కీ, మళ్లీ ముందుకీ చొప్పున—వక్రగతితో— తిరగడములేదని గెలీలియో టెలిస్కోపుతో చూచి చెప్పేడు వక్రగతితో భూమి/ చుట్టూ తిరుగుతున్నాయి అని అనుకునే గ్రహాలు వాస్తవంగా సూర్యుడి చుట్టూ తిరుగుతున్నాయనీ, భూమినుంచి మనము చూస్తూండడమువల్ల ఒకొక్కప్పుడు అవి వెనక్కి వెళుతూన్నట్టు కనపడుతోందిగాని వాటి గమనము సూర్యుడిచుట్టూ అండవృత్త (Elliptical) మార్గము లోనే అనీ కెప్లరు (1571—1630) నిర్ధారించాడు గమించే వస్తువుకి దేనికైనా తిన్నగా ఋజురేఖలో ఒకే దిశలో సమవేగంతో గమించడమే స్వభావమనీ, దాని గమన దిశ మార్చడానికీ, గమనవేగము మార్చడానికీ పై శక్తి అవసరమవుతుందనీ గెలీలియో నిరూపించాడు

ఏ వృత్తమార్గంలోనో ‘క’ నుంచి ‘ఛ’కు తిరిగే గ్రహము, గమనమునకు సహజముగా వుండే గుణాన్నిబట్టి ‘క’ నుంచి ‘చ’ కు గదా గమించవలసినదీ, అది ‘ఛ’ దగ్గర ఉన్నదంటే మరిదానిని ‘చ’నుండి ‘ఛ’ కు లాగే పై శక్తి ఏదో దానిమీద పనిచేస్తూండాలిగదా ఆ శక్తి—లేక ఆకర్షణయొక్క గుణాలు ఏమిటి ? అని న్యూటను (1642—1727) జిజ్ఞాస చేశాడు

‘చ’ దగ్గర ఉండవలసిన గ్రహము ‘ఛ’ దగ్గరకు వచ్చిందంటే ఆకర్షణ ‘కే’ అన్న కేంద్రము వైపున్నదన్నమాట. అనగా ‘కే’ దగ్గరున్న సూర్యుడు లాగుతున్నాడన్నమాట. ఈ ఆకర్షణ వస్తువుకున్న సహజగుణమే నన్నమాట వస్తురాశి పెరిగినకొద్దీ— దానిది పెరిగినా, దీనిది పెరిగినా, రెండూ పెరిగినా—ఈ ఆకర్షణ కూడా పెరగాలి కనక రెండు వస్తువుల నడుమ వర్తించే ఆకర్షణ ఆ వస్తువుల వస్తురాసులు గుణించిన లబ్ధము పెరిగే నిష్పత్తిలోనే పెరుగుతుంది అన్నమాట ఇది సులువుగానే తెమిలిపోయింది. వస్తువుల నడిమి దూరానికీ ఈ ఆకర్షణకీ ఉన్న సంబంధపు సూత్రము తెమలాలి

న్యూటను మహా మేధావి. సూర్యుడివంటి కేంద్రవు వస్తువుచుట్టూ అండవృత్త మార్గములో తిరగాలంటే గ్రహము లాంటి దానిమీది ఆకర్షణ ఏ గణిత సూత్రము ప్రకారము వర్తిస్తూ ఉండాలి? అవి లెక్కవేశాడు అప్పటికి గణితజ్ఞులెరిగిన పద్ధతుల ప్రకారము గ్రహము యొక్క కక్ష్యను కనుక్కునే ఉపాయము లేకపోయినది. న్యూటను స్వంతముగా కుట్టకము (Calculus) అన్న గణిత పద్ధతిని నిర్మించుకుని, ప్రతిలోమ ద్వివర్గ సూత్రము (Inverse Square Law) ప్రకారము గమిస్తూన్న వస్తువు యొక్క కక్ష్య అండవృత్తమే అవుతుందని లెక్కగట్టాడు. గ్రహగతులను నిర్ణయిస్తూన్న విశ్వవ్యాపిసూత్రము దొరికిపోయింది అన్నమాట! అప్పటికి న్యూటనుకు 23 ఏండ్లు. ఇంకొకడైతే గభీమని ప్రచురణ చేసేసివుండును. గ్రహాలది అండవృత్తమార్గమే నాయె. తాను కనుక్కున్న సూత్రము ప్రకారమూ అవి అండవృత్తములోనే తిరగాలాయెను మరిసూత్ర మిదీ అని చెప్పేయడానికి సందేహ మేమిటీ? న్యూటను వేచినది, ఈ సూత్రము, భూమిచుట్టూ తిరిగే చంద్రుడిపట్ల వర్తిస్తున్నదా? అని చూడడానికి భూమి ఉపరితలముమీద ఆపిలుపండు చెట్టును వీడిన మొదటి సెకనులో 16 అడుగులు పడింది (ఇది కొలిస్తే తెలుస్తుంది.) చంద్రుడు భూమికి భూమియొక్క 60 వ్యాసార్ధాల దూరంలో ఉన్నాడు. కనక చంద్రుడిమీద భూమి యొక్క ఆకర్షణ భూమిమీది ఆకర్షణలో $1/(60 \times 60)$ వంతుండాలి. తిన్నగా పోవడములో చంద్రుడు సెకనుకు 0 0044 అడుగు భూమివైపు పడాలి. అంటే నిమిషానికి 16 అడుగులు వాస్తవంగా



ఇంతదూరమే పడుతోందా అని సోదా చూసుకున్నాడు న్యూటను అప్పటికి తెలిసిన భూవ్యాసార్ధపు కొలత 3436¼ మైళ్ళు. దీనినిబట్టి లెక్కవేస్తే 16అడుగులురాలేదు. 14 అడుగులు వచ్చింది "తేడా కొంచెమే గదా, అదిన్నీ చంద్రుడంత దూరపులెక్కలో!" అని న్యూటను డబాయించలేదు తాను హించిన సూత్రము గణితపు టూహాయే గాని నిజంగా విశ్వంలో వర్తిస్తూండలేదేమోనని కొన్ని సంవత్సరాలపాటు ఆ లెక్కలు వెనక్కి పెట్టేశాడు

విజ్ఞానము సాధించడమూ దానిని ప్రజకందించడమూ మాత్రమే వైజ్ఞానికుల ఆశయము దానివల్ల వచ్చే కీర్తి ప్రతిష్టలూ, లాభాలూతో వారికి ప్రమేయములేదు కొంచెము తేడా వచ్చినా వారికి సంతుష్టి కలగదు తేడా లేకుండా వచ్చినా ప్రచురించే ఖ్యాతికకోసము వారు ఎగబడరు ఆలస్యమైతే మట్టుకేమి, తాను కనుక్కొన్నది ఇంకొకడు కనుక్కొని అచ్చువేసేస్తే మట్టుకేమి? సత్యమూ తెలియడముకదా కావలసినదీ? వాస్తవానికి న్యూటనుకి లెక్క కుదరకపోడము ఇతరుల కొలతలు తప్పు అవడమువల్ల. భూమధ్య బిందువుకడ 1° కోణము పొడిచే భూమ్యుపరిరేఖ అరవై మైళ్ల పొడవుంటుందని నమ్మేరు శాస్త్రజ్ఞులు, న్యూటను సమకాలికులందరూ ఈ విలువనిబట్టే న్యూటను కూడా లెక్క వేశాడు 1672 లో పికార్డు అనే ఫ్రెంచి వైజ్ఞానికుడు డిగ్రీ విలువ 60 మైళ్లూ కాదనీ, సుమారు డెబ్బయి మైళ్లు అనీ కొత్త కొలతలు ప్రకటించాడు. ఈవిలువతో లెక్కగట్టితే చంద్రుడు నిమిషానికి నిమిషానికీ భూమివైపు 16 అడుగులు పడుతూన్నట్లు తేలింది న్యూటను గురుత్వాకర్షణసూత్రము భూమిమీదా, గ్రహ పరిసరాలలోనూ, సూర్య మండలములోనూ— వర్తిస్తున్నది విశ్వమంతటా! అయితే దాని ప్రచురణ మాత్రము హేలీ చేశాడు స్వంతకర్చుతో

హూక్నీ, హేలీనీ రెన్ అనే వైజ్ఞానికుడు 1684 లో సవాలు చేశాడట, విలోమ ద్వివర్గ సూత్రము ప్రకారము వర్తించే ఆకర్షణ క్షేత్రములో— అంటే భూమి గ్రహాలూ సూర్యక్షేత్రములోలాగ తిరిగే వస్తువు దారి అండవృత్తమని నిరూపిస్తే ముప్పయి రూపాయల ఖరీదు గల పుస్తకము ఇస్తానని హేలీ సంగతంతా దాచి న్యూటనును "అలాగ తిరిగే దారి ఏమిటి?" అని అడిగేడట దానిని ఇదివరకే నిరూపించిన న్యూటను "అండవృత్తము" అన్నాడట హేలీ "ఆ సంగతి ఎలా తెలిసింది" అంటే, న్యూటను "నేను లెక్కవేసి కనుక్కున్నా" నన్నాడట హేలీ తబిబ్బిళ్లన్నీ కనుక్కొని రాయల్ సొసైటీవారికి చెప్పి తన కర్చుతో న్యూటను పుస్తకాన్ని అచ్చు వేయించాడట. ఆ తరవాతనే తెలిసింది లోకానికి న్యూటన్ గురుత్వాకర్షణసూత్రము. ●



అగరొత్తి కాలిపోయింది

"కొలకలూరి"

రవి ఉలిక్కిపడిలేచాడు గుండె ఎందుకో వేగంగా కొట్టుకొంటూవుంది. కిటికీలోంచి చూశాడు. ఇంకా సూర్యోదయం కాలేదు మసక చీకట్లో కాకుల అరుపులు ఏడ్పులులాగా వినిపించాయి

మంచం దిగలేదు వెల్లకిలా పడుకొనే పైకప్పు చూస్తున్నాడు కనిపించీ కనిపించక అయోమయంగా, హృదయంలాగావుంది. వూరి వెలుపల కొండలమీద సూర్యోదయమై, ఆ వెలుతురు కిరణాలు కిటికీలోంచి గదిలోకి వచ్చేదాకా మంచం దిగలేదు రవి

రాత్రి పడుకోబోయేముందు వెలిగించిన అగరొత్తుల గుత్తి కాలి, టేబిల్‌మీద చెల్లాచెదురుగా నుసి పడివుంది కాలకుండా మిగిలిన పుల్లలు, సంస్కారం అయ్యాకవుండే మృతదేహంలోని భాగాలు గుర్తు తెచ్చాయి వళ్ళంతా జలదరించింది. గుండె కొట్టుకోవటం ఎక్కువయింది.

టేబిల్ టైంపీసు, బాత్ రూంలోకి వెళుతుంటే తలుపు రెక్క తలకు కొట్టుకొంది. కొద్దిగా బొప్పికట్టింది. గడ్డం చేసుకొంటుంటే తెగింది. ఎడంకన్ను విరామంలేకుండా అదురుతూ ఉంది.

అప్పటికే పని మనిషి వచ్చి, గదులూడ్చింది వేడి నీళ్ళు సిద్ధం చేసింది.

'బాబూ! కుంకుడుగాయలు కొట్టేదా?' అడిగింది.

'ఇప్పుడొద్దు. తలస్నానం సాయంకాలంచేస్తా' సని స్నానం చేస్తుంటే కాలుజారి గోడమీదపడ్డాడు. గూడు నొప్పి పుట్టింది

'ఏమిటిదీ?' అనుకొన్నాడు. 'అమ్మా, అమ్మడూ ఎలా ఉన్నారో?' మరీ భయం ఎక్కువయింది.

రవికి తండ్రిలేడు. తల్లి, చెల్లి వున్నారు. ఉద్యోగరీత్యా పొరుగూరు వచ్చాడు పెళ్ళికాలేదు.

స్నానం ముగించి వచ్చేసరికి హొటల్‌నుంచి టిఫిన్, కాఫీ తెచ్చి వుంచింది పనిమనిషి

టిఫిన్ తిన బుద్ధి పుట్టటంలేదు తనకు. తెలియని తొందర ఏదో గుండెలమీద తారాడుతూ వుంది.

కాఫీ ముగించి, సిగరెట్టు కాల్చుకొంటూ కూర్చున్నాడు రవి. మంచినీళ్ళు కూజాలో పెట్టి, వాడు నీళ్ళు బాత్‌రూం బానలోకి తోడి, కారియర్ తీసుకొని హొటల్‌కు వెళ్ళింది పనిమనిషి భోజనం తేవటానికి

రవి పుస్తకాలు ముందువేసుకొని కూర్చున్నాడు. ఆరోజు చెప్పవలసిన పాఠం సిద్ధం చెయ్యాలని తలంపు ఎంతసేపు చదివినా ఏమీ తలకెక్కటం లేదు 'ఏదో ఒకటి చెప్పవచ్చులే' అనుకొని పుస్తకాలు మూసి ఈజీ ఛైర్లో పడుకొని విశ్రాంతిగా కళ్ళు మూసుకొన్నాడు గుండె కొట్టుకోవడం తగ్గ లేదు

'ఈ గుండె కేమయిం దివాళ' చిరాకుపడుతూ సిగరెట్టు ముట్టించుకొని, కిటికీలోంచి లోకంమీదికి పొగ వదులుతూ వున్నాడు కొంచెం తలనొప్పిగా వున్నట్లు అనిపించింది అసహనంగా, కోపంగావుంది. కారణం తెలియదు అమ్మ ఆరోగ్యం గుర్తుకు వస్తే బాధ కలుగుతూవుంది చెల్లి ఎలా చదువుతూవుందో? అమ్మణ్ణి ఒక ఇంటిదాన్ని చేసిందాకా తన కీ దిగులు తప్పదనిపించింది అమ్మడు కాపరానికి వెళితే అమ్మ తన దగ్గరకు వస్తుంది. అందాకా ఎక్కడోవున్న ఆమె ఎలా వుందో అనే ఆలోచనలతో, తల బద్దలు కొట్టుకోవటం తప్పదేమో!

రవి ఆ వూరి కాలేజీలో ఫిలాసఫీ లెక్చరరు. మూడేళ్ళనుంచి ఉద్యోగం చేస్తున్నాడు చెల్లి పెళ్ళి అయ్యాక పెళ్ళి చేసుకొందామనుకొంటున్నాడు చెల్లికి ఆ యేటితో చదువు ముగుస్తుంది. వేసవిలో పెళ్ళి చెయ్యాలి

లెక్చరరుగా చేరాక, పాఠం బాగా చెబుతాడనే విద్యార్థుల అభిప్రాయం సంపాదించుకోవాలని, ఎంతో కృషి చేశాడు 'ఫరవాలేదు ఆయన క్లాసు బాగుంటుంది' అనిపించుకొన్న తర్వాత ఆ స్థితి అయినా నిలుపుకోవాలని ప్రయత్నలోపం రాకుండా చూచుకొంటూ వచ్చాడు. తీరా క్లాసు గుర్తుకు వచ్చేసరికి, లేచి టేబిల్ దగ్గరకు నడిచాడు.

పుస్తకాలు సరిజేసుకొని కూర్చున్నాడు. ఒక పుస్తకం తీశాడు చదువుతున్నాడు ఏమీ అంతు పట్టటంలేదు. అక్షరాలు మాయమయ్యాయి, ఆ తావులో రమ కనిపించింది పుస్తకం మూసి వెనక్కు వాలాడు ఏమీ పాలుపోవటంలేదు మళ్లీ పుస్తకం తెరిచాడు. ఈసారి రాధ కనిపించింది చిరాకుగా పుస్తకంమూసి, కోపంగా టేబిల్‌మీద కొట్టి, రూంలోంచి వెలుపలికివచ్చి, బైట కూర్చున్నాడు.

రాధ కళ్ళలో మెదులుతూవుంది.

రాధ అందమయిందే! తెలివి కలిగిందే! రవికి ఇష్టంలేదు. అతనివైపు ఆప్యాయంగా, ఆదరంగా కొంచెం, చిలిపిగాచూస్తుంది అందుకేనేమో రవికి కోపం రాధ ఫస్ట్ ఇయర్ ఫిలాసఫీస్టూడెంట్

రమ అంత షోకీనుకాదు తెలివితక్కువదికాదు ఆమెను చూడటం రవికి ముచ్చట. రమ అతని ముఖంలోకి ఎప్పుడూ చూడలేదు. ఎదురైతే సిగ్గుతో కుంచించుకుపోతుంది అప్పుడెంతో అందంగా వుంటుంది ఆమె ఎప్పుడూ పరధ్యానంగా వుంటుంది అలాంటి సమయంలో ఆమె ముఖాన విషాదచ్ఛాయలు కనిపిస్తాయి ఏదో పోగొట్టుకొన్నట్టు బాధగా వుంటుంది. ఎన్నోసార్లు అనుకున్నాడు, 'ఎందుకలా వుంటావు' అని అడగాలని ఎప్పుడూ అలా ప్రశ్నించలేదు రమ సెకెండ్ ఇయర్ ఫిలాసఫీ స్టూడెంట్

రాధకంటే రమ పెద్దది దాదాపు రవి కున్నంత వయస్సు వుంటుంది అంత ఆలస్యంగా ఎందుకు చదువుతూవుందో కూడా తెలియదు తెలుసుకోవాలని అనిపించినా, ఎందుకో తెలుసుకోలేదు.

ఆలోచనలకు అంతరాయంగా పని మనిషి కేరియర్ తెచ్చింది. అన్నం వడ్డించటానికి సిద్ధమవుతూవుంది

రవి అన్నం దగ్గర కూర్చున్నాడు సహించటంలేదు రెండు ముద్దలు కూడా సరీగ్గా తినలేక పోయాడు. విస్తరి దగ్గర్నుంచి లేచాడు పని మనిషి వింతగా చూస్తూ వుండిపోయింది.

బట్టలు వేసుకొనేలోపల మిగిలినవి తీసుకొని ఆమె వెళ్ళిపోయింది. తలకు నూనె రాసుకొంటుంటే బట్టలమీద రెండు చుక్కలుపడ్డాయి. నొసటిమీదకు నూనె జారింది. తుడుచుకొంటుంటే చేయి వణికింది

తలుపుకు తాళం వేసేటప్పుడు రెక్కలమధ్య వేలు పడి నలిగింది. రెండుసార్లు వేస్తే తప్ప తాళం పడలేదు మేడ మెట్లు దిగుతుంటే కాళ్ళు వణికాయి ప్రహరీ దాటగానే ఎదురు దెబ్బ తగిలి పడబోయి నిలద్రొక్కుకొన్నాడు

'ఏమయింది నాకు' తనలో తనే గొణక్కుని కార్నర్‌లో రిక్షాకోసం ఆగాడు. ఎటునుంచీ రిక్షా రాకపోకలు కనిపించలేదు.

టైం పదయింది ఫస్ట్ అవర్ క్లాసుంది. అప్పటికే చాలా ఆలస్యమయింది. కంగారుగా వున్నాడు నడక సాగింది మధ్యలో రిక్షా ఎదురయింది ఎక్కాడు రిక్షా కదిలింది.

కాలేజిముందు రిక్షా ఆగింది దిగాడు. పిల్లలెవరూ క్లాసులకు పోయినట్టులేదు. అందరూ వరండాల్లో ప్రిన్సిపాల్ గదిముందు, అక్కడక్కడా చెదురు మదురుగా వున్నారు.

ఎందుకైనా సమ్మె చేస్తున్నారేమో! ముందుకు సాగడు.

విద్యార్థుల జట్లు జట్లుగా వెళ్లిపోతున్నారు అరుపులూ,ఆవేశమూలేవు సమ్మె కాదేమో

ఇంతలో ఆడపిల్లల జట్టు ఎదురయింది రానివచ్చి రాధ గబ గబా దగ్గరకు వచ్చింది. చెప్పింది.

'రమ చనిపోయింది సార్ కాలేజీకి సెలవు'.

"ఏమిటి?"

'రమ చనిపోయింది!'

'రమ చనిపోయిందా?'

'అవునుసార్ కిరోసిన్ ఆయిల్ వంటిమీద పోసుకొని కాల్చుకొని చనిపోయింది రాత్రి'

రవికి అప్పటికిగాని రమ చనిపోయిందనేవార్త మనస్సు కెక్కలేదు రెండు క్షణాలు చలనంలేకుండా మవునంగా నిలబడిపోయాడు.

'రమను చూడడానికి వెళుతున్నాం సార్! మీరూ వస్తారా? మీ స్టూడెంట్‌గా!'

'సరే!' రవి వాళ్ళతోపాటు నడక సాగించాడు.

రాధ అనిన 'మీ స్టూడెంటుగా' చెవుల్లో గింగురుమంటూవుంది ఆమె అలా ఎందుకంది? ఆలోచన కలిగింది.

రమ ఎలా తన విద్యార్థినో, రాధ కూడా అంతే! కాని అంతకంటే 'మీ స్టూడెంట్' అనటానికిక మరొక అవకాశంవుంది.

రమ ఫస్ట్ ఇయర్‌లో చేరినప్పుడు హిస్టరీ స్టూడెంట్ కాజీలో చేరిన రెండో వారం తన దగ్గరకు వచ్చింది హిస్టరీనుంచి ఫిలాసఫీకి మార్పించుకుంటాననీ మీ అభిప్రాయం చెప్పండి అనీ అడిగింది. అందుకు తనేమీ అభ్యంతరం చెప్పలేదు ఏ సబ్జెక్టు చదివితే ఎంత మేలుంటుందో వివరించాడు ఆమె ఫిలాసఫీ తీసుకొంటానంది ఆమె ఆ నిర్ణయానికి వచ్చిన తర్వాత ఆఫీసులో జరగవలసిన పనంతా తనే చూశాడు అందువల్ల రమనుగూర్చి రాధ 'మీ స్టూడెంటుగా' అని వుంటుంది అంతకంటే ఇంకా అనేందుకు అవకాశం ఏముంది? రమతో అప్పుడు తప్ప తనింకెప్పుడూ ఏమీ మాట్లాడలేదు. ఏమో కొంతమంది ఆడపిల్లలు కాపురాలుచేసే ఆడవాళ్ళకంటే ఆరిందాల్లా మాట్లాడుతారు, మసలుతుంటారు.

రవి మనస్సు నిండా విచారం నిండివుంది. అయితే గుండెదడ, కాళ్ళవణుకు, తగ్గి మనస్సు సంచరించటం ప్రారంభమయింది

'పాపం రమ ఏడిపిస్తుండే వాళ్ళుంసార్' రాధ చెబుతూవుంది

'ఊ!'

'మీకు కనబడితే మీ మాష్టారు వస్తున్నారు చూడు తల్లీ, వెళుతున్నారు చూడుభాగ్యశాలీ అనో అంటూ వుండేవాళ్ళుంసార్'

'ఎందుకూ?'

'సరదాకి!'

రవికి రాధమీద చిరాకు కలిగింది రమను అలా అంటూండే అందుకూ, ఆ విషయం నిర్భయంగా తనతో అన్నందుకూ. మీ మాష్టారు అన్నట్టుగానే తనతోనూ మీ స్టూడెంటు అంది అంటే ఆమెను సరదాగా ఏడిపించినట్లే తననూనా? రాధమాటలు నచ్చలేదు

'అప్పుడు రమ ఏమనేది' అని అడుగుదామను కొన్నాడు. కాని ఏమీ మాట్లాడలేదు.

'ఆ మాటలూ, ఈ మాటలూ అని కంటతడి పెట్టుకొనేట్టు చేసేదిసార్ రాధ. పాపం రమ కళ్ళ నీళ్ళు కళ్ళలో క్రుక్కుకొని నోరెత్తకుండా వూరుకొనేది ఇంకోమ్మాయి చెప్పింది.

'పాపం రమ!' అనుకున్నాడు రవి. ఆమెమీద జాలి కలిగింది.

తోవవెంట నడుస్తుంటే పిచ్చి పిచ్చి ఆలోచనలు వెంటబడి వస్తున్నాయి.

'ఈవిధంగా ఎందుకు చనిపోయింది? అనే ప్రశ్న మాత్రం రవిని వెంటాడుతూ వుంది. అప్పుడప్పుడూ 'రాధ మాటలు కారణం కాదుగదా' అనిపిస్తూ వుంది.

విద్యార్థులంతా విచారంగాలేరు. కొందరి ముఖాలలో బాధ కనబడుతూవుంది. కొందరు నిర్వికారంగా వున్నారు అయితే ఎవరి ముఖంలోనూ సంతోషంలేదు. రాధ ముఖంలో లీలామాత్రంగా భయంకరమైన సంతోషం, రవికి కనిపించినట్లయింది

'రమ వాళ్ళు చాలా బీదవాళ్ళండి' విద్యార్థిని ఎవరో చెప్పింది

'బీదవాళ్ళు అంతా చనిపోతున్నారా? ఎంతమంది ఏదో విధంగా జీవించటంలేదూ? రమ మరణానికి కారణం ఇదికాదు' అనుకొన్నాడు.

'రాధా! రమ ఎందుకు చనిపోయిందంటావ్?' ప్రశ్నించాడు.

'ఏమో! ఏమోనండి! నాకెలా తెలుస్తుంది సార్?'

రవి మాట్లాడలేదు నడుస్తూ వున్నాడు.

'నాకేం తెలియదుసార్! పాపం ఎందుకిలా చనిపోయిందో!' రాధ చెప్పింది.

వెనుకా ముందు వున్న విద్యార్థులు రవి వాళ్ళతో కలిశారు

రమకు జీవితంమీద విరక్తి పుట్టివుంటుంది. ఆశాలతలు ఎండిపోయి వుంటాయి భవిష్యత్తు అంధకారంలా కనిపించి, ఏం చేయటానికీ చేతకాక, చేతనయిన చావు తెచ్చుకొంది చనిపోయింది.

అయితే ఆమె అలా తయారు కావటానికి కారణంమాత్రం అంతు చిక్కలేదు.

రవి ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

'రమ తల్లి రమను తిడుతూ కొడుతూవుంటుంది' విద్యార్థి చెప్పాడు

'ఎందుకూ?' రవి ప్రశ్న వేయకముందే మరో విద్యార్థి చెప్పాడు. 'ఆమె సొంత తల్లికాదు. మారు తల్లి'

సవతితల్లులెంతమంది. మొదటి సంబంధం సంతానాన్ని తన సంతానంలాగా చూచుకోవటం లేదూ? పోనీ ఎంతమంది హింస పెట్టటంలేదూ? అందరూ చనిపోతున్నారా?

'రమ తండ్రి ఏమీ అనడా భార్యని?' రవి ప్రశ్నించాడు.

'ఏమంటాడు సార్! ఆయనొక తాగుబోతు ఇంటి దగ్గరున్నాడు అంటే తాగాడు అనే! తారీ

డ్రైవరు. ఎప్పుడో వారానికి రెండు మూడు రోజులుంటాడు ఇంటివద్ద. ఉన్నప్పుడు రమను వూరికినే తిడతాడు. అప్పుడప్పుడగా చేయి చేసు కోవటంకూడా చూశాను అనవసరం చదువుతూ వుందని, ఉద్యోగంచేసి నాలుగురాళ్ళు తెచ్చి కుటుం బానికి అండగా నిలబడకుండాపోయిందనీ తాగిన మత్తులో ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడు తుంటాడు మేమే వినలేక పోతుంటాము పాపం ఎలా సహించేదో!' విద్యార్థి చెప్పాడు. అతను రమ ఇంటి కెదురు మేడలో అద్దె కుంటున్నాడు ఆమె మరణవార్త కాలేజీకి తెచ్చింది అతనే!

రమ ఇంటర్ మీడియట్ చదివింది తప్పింది. మళ్ళీ పరీక్ష వ్రాయలేదు వ్రాయాలనే అనుకో లేదు. సర్వీసు కమీషన్ ఉద్యోగం వచ్చింది. తాలూకా ఆఫీసులో యల్. డి సి. గా చేరింది నాలుగేళ్ళ ఉద్యోగం చేసింది. ఇంతలో త్రీ ఇయర్ డిగ్రీ కోర్సు వచ్చింది ఆమెకు ఇంటర్‌లో వచ్చినమార్కు లతో ఫస్ట్ ఇయర్‌లో చేరింది ఉద్యోగానికి సెలవు పెట్టి. ఆమెకు పెళ్లి కాలేదు. పెళ్ళి చేయాలనే తలంపే తండ్రికి కలగలేదు. ఉద్యోగం చేస్తూ సంపాదించుకొన్న కొద్ది డబ్బుతో, చదువు పూర్తి చేయాలని భావించుకొంది. రమ ఏం చేసినా అంతగా పట్టించుకోని తండ్రి కాలేజీలో చేరుతుంటే కూడా ఏమీ అనలేదు. తీరా నెల తిరిగేసరికి ఇంటికి వచ్చే ఆమె జీతం ఆ నెలలో రాకపోయేసరికి తండ్రికి బాధ కలిగింది తండ్రిది స్వతహాగా ఆమెను ఏమీ అనే స్వభావం కాకపోయినా భార్య చెవిలో గూడుకట్టు కొని నందలు చెబితే ఒకటో రెండో బుర్రకెక్కు తూ వుండేవి. తాగిన మత్తుతో తిరిగి పోతున్న తలలోకి ఆమె పోరు చొరబడితే ఆ సమయంలో ఏం అంటున్నాడో, ఏం చేస్తున్నాడో తెలియకుండా అయిపోయేవాడు. అన్నీ సహిస్తూ వుండేది రమ.

వెనుకనుంచి స్టాఫ్ మెంబర్సు అయిదుగు రారు గురు వస్తుంటే రవి కొంచెం ఆగాడు వాళ్ళు వచ్చి కలిశారు. పిల్లలు ముందుకు వెళ్ళిపోయారు

'రమ కాలేజీలో చేరిన మొదట్లోనే ఈ అమ్మాయి ఆత్మహత్య చేసుకొనే బాపతే అను కొన్నాను' అన్నాడు సైకాలజీ లెక్చరరు.

'యస్ యస్ యల్ సి పాసయిన పిల్లలు

అగరొత్తి కాలిపోయింది

పి. యు. సి. లో చేరినట్లే ఒక రకమయిన మాన సిక క్షోభలో మునిగిపోయినవాళ్ళు—పిరికివాళ్ళు—ఆత్మహత్య తరగతిలో చేరుతారు. వెనకా ముందుగా పి. యు. సి. పాసయినట్లే—ఆత్మహత్య చేసు కొంటారు' ఆయన చెప్పుకుపోతున్నాడు.

'రమకున్న మానసిక క్షోభ ఏమిటంటారు' ఎవరో ప్రశ్నించారు

'ఎలా చెప్పగలం?' సమాధానంతో తిరిగి ప్రశ్నించాడు మళ్ళీ చెప్పాడు. 'వయస్సు ముదిరిన పిల్లకదా ప్రేమ వైఫల్యమేమో!'

'నేనలా అనుకోను. ఆమె గుణవతి కాలేజీ ఆడపిల్లలు అందరిలో అంత నెమ్మదిగా వుండేవాళ్ళే లేరు రమతప్ప ఎవరో అన్నారు

'నువ్వు గమనించిందేమిటో' అదే నేనూ గమ నించింది. అలాంటివాళ్ళను నువ్వు గుణవతిఅంటావు. అంటున్నావు నేను ఆత్మహత్య తరగతిలో చేర్చు తాను' చాలా గంభీరంగా చెప్పాడు సైకాలజీ లెక్చ రరు.

'ఏమయ్యా నువేం మాట్లాడవేం?' అన్నా రెవరో రవిని ఉద్దేశించి

'అతనేం మాట్లాడుతాడు. సెన్సిటివ్ టైప్' అన్నాడు సైకాలజీ లెక్చరరు . .

రవి ఏమీ అనలేదు తలవంచుకొని నడుస్తు న్నాడు తోవన ఎవరూ రమను గురించి ఇంకేమీ మాట్లాడుకోలేదు వినే విషయం లేకపోవటంతో రవిని ఆలోచనలు చుట్టుముట్టాయి

రమ ఎవరినైనా ప్రేమించిందేమో! పెళ్ళి వీలుకాకుండా పోయిందేమో! 'అతను' తిరస్క రించాడు కాబోలు కుల మతాలు అడ్డు వచ్చి వుండ వచ్చు అంతస్తులు దాటరానివి అయిపోయివుండాలి

ఇలాంటి ఆలోచన రవికి అసలు ఇష్టంలేదు. అయినా వున్న మనస్సు వూరికినే వూరుకోవటం లేదు. రమ ఎవరినైనా ప్రేమించి వుంటుందను కొంటే అర్థంలేని బాధ కలుగుతూవుంది ఆమెను చూచిన ఎవరికీ రమ ప్రేమిస్తుందనికానీ, ప్రేమింప బడుతుందనికానీ అనిపించదు

అంతకుముందురోజు జరిగిన సంఘటన వచ్చి మనస్సులో కూర్చుంది. పేడ పురుగులాగా మెదడు తొలిచి వేస్తూ వుంది ఆమె ఎందుకలా చేసిందో అర్థం కాలేదు అర్థం కావటంలేదు

మధ్యాహ్నం ఫస్ట్ అవర్ క్లాసులో అటెండెన్సు తీసుకొంటూ కూర్చున్నాడు రవి. రమ తలుపులో నిలబడింది. రవి చూశాడు చాలా అందంగా కని పించింది. 'కమిన్' అన్నాడు ఆమె ఒకడుగువేసి, రెండుక్షణాలు మౌనంగా నిలబడి, గిరుక్కున వెను దిరిగి, పర్మిషన్ అడగకుండా వెళ్ళిపోయింది ఆమె ఎందుకలా వెళ్ళిందో తెలియలేదు తెల్లవారేసరికి చనిపోయింది.

అవర్ పూర్తి కాగానే రమను పిలిచి, ఆ ప్రవ ర్తనకు చీవాట్లు పెడ్దామనుకొన్నాడు. తీరా గంట గడచి, రవి క్లాసులోంచి వెలుపలికివచ్చి, రమను పిలవమని ప్యూన్ని పంపితే అప్పటికే ఇంటికివెళ్ళి పోయినదని తెలిసింది

పోనీ, ఇంటికివెళ్ళి, ఎందుకలా వెళ్ళిపోయావని అడుగుదామనుకొన్నాడు. అయితే వెళ్ళలేదు బాగుం డదనుకొన్నాడో, మరచిపోయాడో, రేపు ఫస్ట్అవర్‌లో అడుగుదామనుకొన్నాడో!

'నిన్న సాయంకాలం నేను వెళ్ళివుంటే ఆమె బ్రతికేదా' అనుకొన్నాడు రవి! పోనీ తన మానసిక సంక్షోభం అయినా చెప్పేదా?' ఆలోచించసాగాడు. విపరీతంగా బాధ కలుగుతూవుంది క్షణం క్షణం అది అధికమయి పోతూవుంది

లెక్చరర్లు రమ ఇంటికి కొచ్చారు ఇంటిచుట్టూ జనం మూగివున్నారు కాలేజీ స్టూడెంట్స్ ఎక్కువ మంది ఉన్నారు ఆడపిల్లలు రమ శవం చుట్టూ గుమిగూడివున్నారు ఇల్లు చాలా చిన్నది పేదతనానికి ప్రాతినిధ్యం వహించే ఇల్లులాగ వుంది

రమ తండ్రి ఇంటి దగ్గర లేదు ఏ వూరో లారీతో వెళ్ళాడు తల్లీ, ఆమె కొడుకులూ కూతు ళ్ళూ ఏడుస్తూవున్నారు ప్రక్క యిళ్ళ ఆడవాళ్ళు ఆమెకు వోదార్పు కలిగే మాటలు చెబుతున్నారు. ఎవరెవరో ఏవేవో దిగులుగా, సానుభూతిగా, జాలిగా మాట్లాడుకొంటున్నారు

లెక్చరరు దగ్గరకు పోయేసరికి, విద్యార్థినులు తప్పుకొన్నారు రవి చూశాడు రమ ముఖం వికృ తంగా కనిపించింది కాలి, బొబ్బలువచ్చి, పగిలి, చెమ్మ చెమ్మగా, ముఖం భయంకరంగ వుంది. తల కాలిపోయింది వెంట్రుకలు కమిరిపోయాయి. ముఖందాకా గుడ్డ కప్పారు రవి తొలగించ బోయాడు. సైకాలజీ లెక్చరరు వద్దని వారించాడు. రవి ఇంకేమీ కదలలేదు కళ్ళలో తిరుగుతున్న నీళ్ళు ప్రక్కకు తిరిగి కర్చీఫ్‌తో అద్దుకొన్నాడు.

రాధ దగ్గరకువచ్చి, 'ఇటురండిసార్' అంది. వెళ్ళాడు ప్రక్కకు

'ఆ చీరతోనే వళ్ళు కాల్చుకొందిసార్!'

'ఏ చీర?'


'నిన్న మధ్యాహ్నం కాలేజీకి కట్టుకువచ్చిన చీర!'

'ఏం? ఆ చీర అయితేనేం? ఏ చీర అయితేనేం?'

'ఆ చీర చాలా బాగుంది!'

'నువ్వేమయినా అన్నావ ?'

'అవునుసార్! 'రమాదేవిగారూ! ఎవరికోసం ఈ చీర సింగారం' అన్నానండి మాటాడకుండా ఫస్ట్ అవర్ మధ్యాహ్నం మీ క్లాసుకి వచ్చింది'



రవి గుండెల్లో మరమేకు దిగినట్లు అయింది. అర్ద్రాలయిన కళ్ళలోంచి రెండు నీటిబొట్లు జారాయి.

'ఇక్కడెందుకు నువ్వు. ఇంటికి వెళ్ళు. ఎక్కడా ఏమీ వాగకు. వెళ్ళు ఇంటికి'

రాధ పిల్లి పిల్లలాగా వెళ్ళిపోయింది.

ఎప్పుడో లెక్చరర్లు పిలవకుండా వెళ్ళిపోయారు రవి దగ్గర కొక విద్యార్థివచ్చి, 'రాత్రి రెండు గంటల దాకా చదువుతూ వుండటసార్. ఇదిగో ఇక్కడే కూర్చుని . ' అక్కడకు వెళ్ళారు.

ఫిలాసఫీ టెక్స్టు అక్కడేవుంది. నోట్సు కాలి పోయింది. 'రమ కాల్చుకోలేదుసార్. ఎవరో ఆమెను కాల్చారు' అంటూ బాధగా చెప్పాడు.

'అలా మాట్లాడకు. వూరుకో!'

టెక్స్టు, కాలిన నోట్సు రవి తీసుకొన్నాడు నోట్స్ పూర్తిగా కాలిపోలేదు. దాన్ని తిరగవేశాడు నోట్సంతా తను చెప్పిందే! ఒకచోట తెలుగులో నాలుగు వాక్యాలు కనిపించాయి.

"ఆయన ఒక్కర్నే నమ్ముకొన్నాను. నేను ప్రేమించలేదు. ఈ తల్లీ తండ్రీ సాక్ష్యంగా నేను ప్రేమించలేదు — ప్రేమిస్తేమాత్రం ఏం— ఏం తప్పుంది ఆయనకు నేనెరివనో తెలియదు. అదే పదివేలు నాకంటే చిన్నవాడుకాదు. పెద్దవాడు నిజంగా పెద్దవాడు. నాకు ఆయన భర్తకాడు నన్ను పెళ్ళాడలేదు నాకా కోర్కెలేదు

"ఆయన నాకు అన్నయ్య అన్నయ్య. అన్నయ్య."

నెమ్మదిగా నోట్స్ మూసి అక్కడే పెట్టాడు రమ ఆ మాటలు రాత్రివ్రాసిందో అంతకుముం దెప్పుడైనా వ్రాసిందో తెలియదు ఎవరినిగూర్చి వ్రాసిందో కూడా తెలియదు.

రమ శవం దగ్గరకు వస్తున్నవాళ్ళు వస్తున్నారు. పోతున్నవాళ్ళ వెళ్ళిపోతున్నారు. రవి గుండెలు బరువుగా అయిపోయాయి. బాధగావుంది. వెళ్ళిపోవటానికి సిద్ధమయి, మళీ రమ ముఖం చూశాడు.

మునుపు కనిపించినంత భయంకరంగా వికృతంగా కనిపించలేదు. మామూలుగావుంది. కళ్ళు అద్దుకొంటూ వెలుపలికి వచ్చాడు. రిక్షాలో రూంకి వచ్చాడు. తోవ పొడుగునా రమ ముఖమే కళ్ళలో మెదులుతూవుంది రమ రూపమే హృదయంలో కదులుతూవుంది. రమ ఆలోచనలే మనస్సుని తొలుస్తున్నాయి.

రూందగ్గర పనిమనిషి ఉంది. తాళాలు యిచ్చి తలిస్నానానికి నీళ్ళు పెట్టమని చెప్పాడు ఆమె స్టౌ వెలిగిస్తుంటే గుండెలో అగ్నిజ్వాలలు రగులుతున్నట్లు అనిపించింది. కుంకుడుగాయలుకొడుతూ వుంటే గుండెమీద రాతితో కొట్టినట్లు వుంది తలి స్నానం అయింది.

ఆరోజంతా రవి ఎక్కడికీ పోలేదు. సాయంకాలం కాఫీ తాగలేదు. రాత్రి అన్నం తినలేదు వచ్చి మంచినీళ్ళు ముట్టుకోకుండా లంఖణం చేసినట్లు మంచంమీద పడి ఉన్నాడు. గదిలో లైట్లు వేసుకోకుండా చీకటిలో ఒంటరిగా నిద్రపోయాడు

తెల్లవారింతర్వాత నిద్రలేచి టేబిల్ వైపు చూస్తే, అగరొత్తుల గుత్తి లేకపోయినా, కాలిన అగరొత్తి కనిపించింది. కళ్ళు నులుంకొని చూచేరికి అగరొత్తి మాయమయింది.



వనితాలోకం:

ఢిల్లీలో పనివాళ్ళ సమస్య

శ్రీమతి రాధారాఘవ్

మన వైపున పది రూపాయలిస్తే, వంట మినహా, మిగతా ఎంత పనయినా చేసి పెడతారు ఇక్కడ అలాకాదు పనివాళ్లు వాకిళ్లు తుడవరు. రోజూ పొద్దుట జమేదారిణి (పాకీ అమ్మాయి) వచ్చి దొడ్డి, వీధి మేడమెట్లు, స్నానాలగది కడిగిపోతుంది. దీనికి నాలుగో అయిదో అర్పించాలి పట్టెఅంట్లకి పది రూపాయలు, గదులు తుడవడానికి వేరే. బట్ట ఉతకడానికి వేరే పాల సీసాలు తెచ్చినందుకు, మాలీకి పిల్లలను స్కూలులో వదిలేందుకు, ఎవరికి వాళ్లకు బోలెడంత డబ్బు ఇచ్చుకోవాలి అన్నీ లెక్కవేస్తే తడిసి, మోపెడయి మధ్యతరగతి గృహిణికి తలకు మించిన భారమవుతోంది.

సాధారణంగా స్టేట్‌లో (రాష్ట్ర ప్రభుత్వంలో) ఉద్యోగాలైతే, ఎంత చిన్న వాళ్లకైనా, ఆఫీసు ప్యూన్లు వచ్చి ఇళ్ల దగ్గర పనులు చేస్తారు. అదే సెంట్రల్‌లో అయితే (కేంద్ర ప్రభుత్వం) ఎంత పెద్ద ఉద్యోగమైనాసరే ఆ అవకాశముండదు స్వంత నౌకర్లను పెట్టుకోవాల్సిందే కనుక ఇటువైపు వాళ్లు చాలామంది ఫుల్ టైమ్ సర్వెంటును (రోజంతా ఉండే పనివాడిని) పెట్టుకుంటూంటారు.

వాళ్లకు తిండిపెట్టి ముప్పయి రూపాయలిస్తే సరిపోయేది యిదివరకు కాని యిప్పుడు వాళ్ల గిరాకీ హెచ్చింది. ఏభైలు, అరవైలు పెంచేశారు. అంత యిచ్చినాగాని, అన్ని పనులకూ వాళ్లమీద ఆధారపడి ఉండడం గ్రహించి మహా ఘరానాగా ఉంటున్నారు. ఈరోజుల్లో అన్ని విధాలా మంచివాళ్లు దొరకడమే గగనమైపోతోంది. నెమ్మదిగా ఉండి పనులు బాగా చేస్తారని, ఇక్కడవుంటే కొండవాళ్లనే చాలా మంది పెట్టుకుంటూంటారు కాని కొన్ని నెలలయేసరికి వాళ్లు కూడా స్నేహాలుపట్టి చెడిపోయి, ఎదిరించడం, ఏమైనా అంటే పోతామని బెదిరించడం చేస్తూంటారు కోపమొచ్చి వాళ్లను మానిపించినా అంట్లు తోమేవాళ్లు ఒక పట్టాన కుదరరు. అదనుచూసి, వాళ్లు కూడ జీతం పెంచేసి, నెత్తెక్కి కూర్చుంటారు. ముందునించీ ఇక్కడ ఉండిపోయిన వాళ్లమాట ఏమోగాని, క్రొత్తవాళ్లను కొందరిని అడిగితే, వాళ్లు కూడా నాలాటి సమస్యనే ఎదుర్కొంటోన్నట్టు చెప్పారు చూస్తూ చూస్తూ పట్టె అంట్లకు అంతంత జీతాలివ్వలేక, ఏకంగా మరో మంచి నౌకరు కుదిరేదాకా మిగతా పనులతో పాటు ఈ పనులూ గృహిణి నెత్తెక్కి కూర్చుంటాయి మన వైపున మూడు రూపాయిలు జీతమిచ్చి పనులు చేయించుకునే ఒక అతి సామాన్య గృహిణి పాటి సుఖం కూడ ఇక్కడ ఒక పెద్ద ఆఫీసరు భార్య అనుభవించదేమో అనిపిస్తూంటుంది.

ఇక్కడివాళ్ళతో యిన్ని తిప్పలు పడలేక మన వైపునించి తెచ్చుకుందామంటే, ఒక పట్టాన యింతదూరం ఎవరూరారు. డబ్బును చూపెడితే, ఒకవేళ వచ్చినా, చూడలేక కొందరు అగ్గిపుల్ల వేయడానికి చూస్తారు.

మనం పనివాళ్లను ఎందుకు పెట్టుకుంటాం? చేసుకోగల ఓపిక లేకపోడే కదా." డబ్బయితే ఆయిందని అంతదూరంనుంచి తెచ్చుకుంటే ఎన్నో సాధకబాధకాలు ఎదుర్కోవాల్సివస్తుంది ఊరు చూడాలని వచ్చి, చూడ్డం అవగానే ఏదో గొడవపెట్టి పోతుంటారు ఒక రకం. వయసొస్తే మగవాళ్లు లొంగకపోతారా? అన్న ఆశపెట్టుకుని యింత దూరం వస్తారు మరికొందరు వయసులో ఉన్నదాన్ని తెచ్చుకుంటే వాళ్లు మరొక సమస్య సృష్టిస్తారు.

ఈ రోజుల్లో బాగా తెలివి మీరిపోయిన యీ పనివాళ్లతో పని చేయించుకోవాలంటే తెలివితేటలు చాలా ముఖ్యం. వాళ్లతో మెలకువగా ప్రవర్తించడం అలవాటు చేసుకోవాలి. డబ్బిస్తున్నామని వాళ్లను బానిసల్లా చూడడంకాక మంచి మాటలతో చేయించుకునే నేర్పు, ఓర్పు గృహిణికి ఎంతైనా అవసరం

ఈరోజుల్లో మంచి పనివాళ్లు దొరకడమే చాలా అరుదు. అదృష్టవశాత్తు దొరికినా ఎంతకాలం సవ్యంగా ఉంటారు? సమాధానం కాలమే చెప్పాలి —నాకవశ్యంగా వాళ్లతో చేయించుకోవడం ఒకెత్తు, చెప్పుడుమాటలువిని, చెడిపోయి ఒక్కరోజూ వాళ్లు ఎదురు తిరగడం, యింకొక ఎత్తు.

ఆమధ్య మా బంధువులింటికి వెళ్ళాను. ప్రక్కగదిలో విశ్రాంతి తీసుకుంటోన్న నాకు యీ క్రింది మాటలు వినిపిస్తున్నాయి.

"ఏమే తులసమ్మా! నిన్న పప్పు రుబ్బి పెట్టమంటే, వచ్చేవుకావేం? వూరికే చేస్తానా? డబ్బిస్తాగా"—అంటోం దొకావిడ.

"వాళ్లమ్మగారు దానిమెడకో పుస్తె ముడేసింది ఆవిడను ఇంకేం వదులుతుంది యిది" మరొకావిడ సమాధానం.

"మీ అమ్మగారు నిద్రపోతోందేమిటే, లేక కన్ను కప్పవచ్చావా?"—ఇంకొక ఆవిడ ధర్మసందేహం

"అయినా ఇదొక సత్యకాలంది. ఎంత డబ్బిచ్చి పెట్టుకుంటేమాత్రం రాత్రి పగలూ ఇంటిపట్టునే పడుండాలని ఎక్కడుంది? పై పనులు చేసుకుంటే, యింకో నాల్గు డబ్బులొస్తాయి." ఒక పూబోడి ఉవాచ

"బాగా చెప్పావు మొన్న యిది కాఫీ త్రాగుతూంటే చూశాను. పట్టి మడ్డినాళ్లుకో"

"ఏమోపాపం! అన్నమైనా కడుపునిండా పెడతారో లేదో?"

"ఏమే? అన్నంలోకి కూరవేస్తుందా? అంత చాకిరీ చేయించుకు గంజినీళ్లే పోస్తుందా? మహాతల్లి!"

"ఏమోబాబూ! ఆవిడ తీరే వేరు సరదాగా నలుగురితోవచ్చి కూర్చోదు. ఇది సర్దు, అది సర్దు లేకపోతే పుస్తకం పట్టుకు కూర్చోడమూను— తలనొప్పయినా రాదేమో?"

పొరుగువారి పనిమనిషి గురించి, ఇరుగుపొరుగ అమ్మలక్కల సానుభూతి వాక్యాలవి పిల్లలు పెద్దయేసరికి గృహిణులకు కొంచెం తీరుబాటు కల్గుతుంది. చేతినిండా పనిలేనివాళ్లకు అక్కర్లేని విషయాలేమీ ఉండవుగా. తమ కబుర్లతో సౌఖ్యం కల్గించుకోకుండా, పుస్తకాలతోటీ, కుట్లతోటీ కాలక్షేపం చేసేవాళ్లంటే ఈ బాపతువాళ్లకు తెలీని యీర్ష్య, కసి కల్గుతూంటాయి. దానికి పర్యవసానమే యిది.

"తులసమ్మంటే ఏదో అనుకుంటున్నారు. పోనీ నా ప్రాణం పోతేగాని— మధ్యాహ్నం ఉప్పుగడ్డ తడపమంటే, 'అలాంటి పనులు నావల్లకాదమ్మా మా!' అని తెగేసి చెప్పేను ఏమనుకుంటున్నారో?"— అప్పుడే విన్న నాటిన బీజం ఆ పనిమనిషిలో మొలకెత్తిందన్నమాట

ఏదో తెలిని ఉద్రేకంతో ఒక్కఉదుటున లేచి నిలబడ్డాను. "చేయించుకునేది ఆవిడ, చేసేది యిది. మధ్య అనవసరంగా పాపం మీ కెందుకు శ్రమ. డబ్బు చాలకపోయినా, పని యిష్టం లేకపోయినా, ఆ మనిషే మానేస్తుందిగా. మిమ్మల్నేమీ తన తరపు వకాల్తా పుచ్చుకోమనలేదు గదా. అనవసరంగా మీకు కంఠశోష దేనికి?"— నాలిక చివరిదాకా వచ్చిన యీ మాటల్ని నాలిక చివరే మింగేశాను—లాభంలేదు. ఒక్కరోజు ఉండి వెళ్లిపోయేదాన్ని. ఇలాంటి వాళ్లను ఎదుర్కోవడంవల్ల, వాళ్లకీ చెడ్డదాన్ని అవుతానే గాని ప్రయోజనం కనిపించదు ఈ సమస్యమీద ఒక వ్యాసం వ్రాయాలని అప్పుడే నిశ్చయించుకున్నాను—అద్దంలో చూసుకుంటే, లోటుపాట్లు ఎలా తెలుస్తాయో అలాగే పుస్తకంలో చదివినప్పుడైనా, తెలుసుకోగల్గి, తమ ప్రవర్తన సరిదిద్దుకోవచ్చు.

కొందరు మగవాళ్లు తమ హోదాకోసం నౌకర్లను పెడతారు. ఆడవాళ్లకు యిష్టం ఉండదు. అయినా ఎదురు చెప్పలేక వూరుకుంటారు. ఈ బాపతు వాళ్లకు పనుంటావచ్చు ఒంట్లో ఓపికా ఉంటుంది. వాళ్లకు అడుగడుగునా పనివాళ్ల మీద అపనమ్మకమే—పాలకు పంపితే, దాన్లో త్రాగేసి నీళ్లు కలిపి తెచ్చాడనో, కాయగూరల్లో డబ్బు మిగుల్చుకున్నాడనో, దుకాణంనుంచి తెచ్చే సామాన్లు కొన్ని అమ్మేశాడనో అనుమానం ఆఖరికి వంట చేయిద్దామన్నా, చేస్తూ చేస్తూ ఎక్కడ నోట్లో వేసుకుంటాడో నన్న భయం. ఇన్ని భయాలూ, అనుమానాలూ ఉన్నవాళ్లు పనివాళ్లతో ఏం చేయించుకోగలరు? ఇరవైనాల్గ్గంటలూ వాళ్ల చుట్టూ కాపలాకాస్తూ, ప్రతి పనీ తామే చేసుకుంటూ, అనవసరంగా పోషిస్తున్నామని సాధిస్తూంటారు.

ఇలాంటి వాళ్ల దగ్గర పనివాళ్లు ఆట్టేకాలం నిలబడరు.

అక్కడ్నించి ఇరుగువాళ్ల పనిమనిషిని, పొరుగువాళ్ల పనిమనిషిని పిలిచి, "ఇంత జీతమిస్తున్నాం. అక్కడికీ అన్ని పనులూ మేమే చేసుకుంటున్నా, అదేమిటో మా దగ్గర రెండు రోజులైనా నిలవడంలేదు." అని ఏకరువు పెడుతూ, "నువ్వు చూడు పాపం. ఎంత పని చేసి పెడ్తున్నావో" అంటూ సానుభూతి ఒలకబోస్తూంటారు.

వాళ్లు విన్నంతసేపూ విని, తిరిగివచ్చాక, "ఆ యీ రోజుల్లో ఎవరు చేస్తున్నారు. ఆ అమ్మను చూడండి—జీతమిస్తూ, అంతపనీ ఆవిడే చేసుకుంటున్నా దిక్కులేదు" అంటూ తమ యజమానులమీద తిరగబడుతూంటారు.

ఆమధ్య గంగా భాగీరథి ఒకావిడ హిందీరాక, తెలుగు మాట్లాడే మా పని మనిషి కనిపించేసరికి, వూసుపోకకు నేత్తంకట్టి, నామీద ఎక్కిస్తూండేది— "చూడు మేము డబ్బులిస్తున్నా వంట నాకు తప్పడమేలేదు. అలాంటిది నువ్వు మాత్రం, కూర్చోబెట్టి అన్ని పనులూ ఎలా చేయగలవు? కరువు రోజులు. జీతం ఎక్కువ చేయమను"— ఇలా సలహా లిస్తూండేదట. దాంతో మా పని మనిషికి పనంటే విసుగుదల, సణగడం, సామాన్లు దబదబ లాడించడంలాంటి అన్ని రకాల విసుర్లు వచ్చాయి.

ఒకరోజు వాళ్ల నౌకరు దేనికోసమో మా యింటికి వచ్చాడు. ఆవేళ ఏదో పండుగ. పులిహోర చేసుకున్నాం. తెలుగువాడుగదా అని కొంచెం ఆ కుర్రాడికి పెట్టాను. కొంతసేపు నిలబడిపోయి ఆ అబ్బాయి అన్నాడు: "ఇలా ఆప్యాయంగా పెట్టిన తిండి తిని ఎన్నాళ్లో అయింది అమ్మగారూ! మన తెలుగువాళ్లు కదా అన్న భ్రాంతితో చేరాను. ఇక్కడ వచ్చి రెండు నెలలయింది. ఒక్కరోజూ కడుపు నిండా తిండి పెట్టలేదు. అనుకోవడానికి [illegible] "వాణా? నానా?" అంటూ కొంత కొంత ఎత్తి పెడుతుంది. [illegible] నాకు కాపలా కాస్తారు. జీతం [illegible] పిలిస్తే వెంటనే రాలేదనో, [illegible] పించాయనో, బజారునుంచి ఆలస్యంగా వచ్చాననో గ్లాసు బద్దలు కొట్టాననో [illegible] రెండున్నా [illegible] మనవేసి, [illegible] ఇరవై యే మిగిలించంటూరు. అదైనా ఇచ్చేలిస్తాం, రేపిస్తాం అంటూ [illegible]. పోతానంటే పోనివ్వరు. డబ్బిపోతేపో [illegible] చేయలేనండి. చెప్పా పెట్టకుండా [illegible] కుంటున్నాను" అన్నాడు. దీనంగా ఆ అబ్బాయి చెప్పేది వినేసరికి నాకూ, మా పని మనిషికీ [illegible] ఏదోలా అనిపించింది. ఢిల్లీలో, ఎవడిదైనా వెనుక యింత గ్రంథం ఉందనుకున్నట్టుంది. ఆనాట్నుంచి మా పనిమనిషి విసుర్లు తగ్గిపోయాయి.

క్రిందటి సం. మా బంధువులింట్లో పెళ్లికి వెళ్తూ, 15 రోజుల దానికి ఎందుకని, మా పని మనిషిని వదిలిపెట్టి వెళ్లాం. మేము వచ్చేసరికి ప్రక్కావిడ దగ్గర పదిహేను రూ. అప్పు చేసినట్టు తెలిసింది. ఏమీ అనలేక, అంత డబ్బా ఎందుకు వాడేవని అడిగాను. ఎండలు మండిపోతాయి. డ్రింకులు, ఐస్‌క్రీంలు కొనుక్కున్నాను అంది ఘరానాగా. తర్వాత నెమ్మదిమీద తెలిసింది. ఇదంతా ప్రక్కావిడ ప్రభావమని, ఫలితంగా నాకు డబ్బు వదిలినా, ఆవిడకు పచ్చళ్లకు కారాలు, ఇడియాలకు పప్పు రుబ్బుకోవడాలులాంటి శ్రమ తగ్గిందన్నాను.


ఆడవాళ్లే కొంత అజ్ఞానంగా ఉంటారనుకుంటే, కొందరు మగాళ్లు ఆంతుకు తీసిపోరు. ఎక్కడ్నించో రైలు ఛార్జీలుపోసి, మనిషిని తెచ్చుకున్నవాళ్లు కొట్టుకుపోతారు. ఇంకో 5 రు. ఎక్కువిద్దాం. మనింట్లో చేస్తారేమో అన్నకాడికి దిగుతారు. ఇలాంటి ఆనరా పనివాళ్లు మనల్ని మరికొంత బెదిరిస్తారు. మరోరకం మనుషులు— "మీమనిషి కొంచెం పప్పు రుబ్బించి పెట్టరూ? మా దాసీది రాలేదు. కొంచెం అంట్లు తోమించి పెడుదురూ" అనడుగుతారు. ఎవరింట్లో పని చేయించడం వాళ్లకే బ్రహ్మ ప్రళయమైతే, పైవాళ్లకుకూడ ఎక్కడ చేయించి పెట్టగలం? సాధారణంగా ఢిల్లీలో ఇంటిగలవాళ్లతోటే ఈసమస్య వస్తుంది.

మనింట్లో చూస్తే రెండు రోజుల కొకడు పోతాడు. వాళ్లింట్లో అన్ని పనులూ చేస్తారు, చాలాకాలమూ పడుంటారు. ఆవిడేమైనా బెల్లం పెడ్తుందేమో? అన్నారట ఎవరో, నా గురించి ఛలోక్తిగా.

ఒక మనిషిని నమ్మకపోవడం, చూస్తూ చూస్తూ వాళ్లకు దొంగతనం కట్టడంలాంటివి వెంటనే చేయలేను నేను. ఎవరిన్నో నమ్మకేని ఆరంతదూరం వచ్చారుకదా అని, ఉన్నంతలో ముందు వాళ్లకే పెడతాను. వాళ్లకు ఒక రోగమొచ్చినా, చూస్తూ వదిలేయ బుద్ధికాదు. వాళ్లను కూడ మనుష్యుల్లా చూస్తూ, వాళ్లకు కూడ శుభ్రంగా తిండి పెడితే, వాళ్లు దొంగతిండి తినాల్సిన అవసరం ఎందుకు వస్తుంది? వాళ్లయందు మనకు నమ్మకంలేనట్టు, వాళ్లకు కాపలా కాస్తున్నట్టు తెలిస్తే, ఆత్మాభిమానం ఉన్న ఏ పనివాళ్లూ సహించలేరు. అప్పుడే మరికొన్ని చిక్కులు తెచ్చి పెట్టుకున్న వాళ్లవుతాము. మనం చేసుకోలేక పనివాళ్లను పెట్టుకున్నప్పుడు, చూసీ చూడనట్టు కొన్నిటికి వాళ్లను వదిలేయాలి.

మనం ఎన్ని విధాల చూసినా ఒకోసారి పనివాళ్లు, ఎదుటివాళ్ల మాటలకు లొంగిపోయి మారిపోతూంటారు. ఎవరిమీదైనాసరే, చెడు మాటలప్రభావం ఎక్కువగా పని చేస్తుందిగదా. అలాంటిది చదువు సంధ్యలురాని పనివాళ్లను అనుకునీ ప్రయోజనమేమిటి?

ఇలాంటి వ్యాసాలు పనివాళ్లు చదవలేరు. కనుక పనివాళ్లను చెరప ప్రయత్నించేవాళ్లు, తమ కాలక్షేపం కబుర్లవల్ల, ఎదుటి గృహిణి ఎంత అశాంతి పాలవుతుందో, ఎన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందో, ఒక్కసారి సహృదయంతో ఆలోచించి చూసుకుని, తమ ప్రవర్తన సరిదిద్దుకోడానికి ప్రయత్నించాలి.





5

వైశాలిలోని వీధి పందిరాలమీద చీకటి అలుము కొంది వెన్నెలరాత్రి రసికులు కూటాగారానికి సమీపంగావున్న ఉద్యానంలో తమ ప్రియురాండ్రతో విహరిస్తున్నారు కొందరు ఇళ్ళకు మళ్ళుతున్నారు ఘనమైన వృక్ష చ్ఛాయయందూ, శిలలపైనా యింత వరకు ఎందరివో గళములలో తమ ప్రియురాండ్ర కర కమలాలు పెనగిఉన్నాయి ఇప్పటికే నిరంకుశు లైన యువకులెందరో రసికురాండ్రయిన రూప వతులతో విచిత్రమైన మైకంతో అక్కడకు వస్తున్నారు వాళ్ల పెదవులలో ఉన్న ఆసవమింకా తడితీయలేదు వాళ్ళ ఆ ప్రియురాళ్ళ నర్తకు లాన్నా లేక గాయకురాళ్లో అయిఉన్నారు పగలు వాళ్ళవైపు ఎవ్వరూ కన్నెత్తి అయినా చూడరు వైశాలిగదా! నృత్త సంగీతాలు అక్కడ అవసరం కాబట్టి ఈ కళాకారులు లలిత కళలవలె ఆద రింపబడుతున్నారు ఈ నాట్యకత్తెలు, ఈ వేశ్యలు వైశాలిలోని యువకుల మనస్సుకి ఆసక్తి, ఉల్లాసం కలిగించడానికి అవసరం

ఉద్యానానికి ఒక వైపు యింకా ఒర్శకబృందం ఉంది. ఉద్యానాన్నంతా నవ్వుతో నింపేలాగ దర్శ కులు అప్పుడప్పుడు బిగ్గరగా నవ్వుతున్నారు దూరంగా ఎక్కడో చెట్లకింద ఏకాంతంగా ప్రేమా లాపం చేస్తూ ఒక 'జంట' అదరిపడుతోంది పశ్చిమ ప్రదేశాలనుంచి బొమ్మలాటను ప్రదర్శించే పటు లెంతమందో వచ్చారు

రసికులైన కొందరు యువకుల కోరికపై ఈ సమయంలో ఒక నాటకం ఆడబడుతోంది దివాన దీపం కాంతిలో ప్రతి బొమ్మ స్పష్టంగా కనబడుతోంది. పుత్తళికల ఆకృతులు సరిగా స్త్రీ పురుషుల్లాగ ఉన్నాయి గుర్రాలు, ఒంటెలు, ఏను గులు, కుక్కలు, చిలుకలు, గోరువంకలు, పక్షులు మొదలైవాని బొమ్మలు సైతం ఉన్నాయి రెండు సగాల అవరణలో ఇమిడి అది విశ్వకర్మ చేసిన చిన్న సృష్టి అన్నట్టుంది. సూత్రధారుడు ప్రేక్షకులకు కనిపించడంలేదు. ఆ కర్రబొమ్మలున్న ప్రదేశా నికి సమీపంగా ఒక అందమైన చిత్రమయమైన తెరవుంది. దాని వెనక నిలబడి సూత్రధారుడు పుత్తడుల్ని ఆడిస్తున్నాడు రెండు చేతుల్లో ఉన్న పది వేళ్ళపైనా, నాలుకపైనా అతనికి అద్భుత మైన అధికారం వుంది అతనికి సమీపంగానే ఒక వాద్య యంత్రం అడగివుంది—కాబట్టి పుత్తళి కలు మాట్లాడ్డమే కాకుండా, పాడుతూ ఆడుతూ ఉన్నాయి సూత్రధారుడు తన కళలో ఎంతో నిపుణుడు అందుచేతనే చూడవచ్చిన వాళ్ళల్లో నిలబడిన ఎందరో గాయకురాళ్లు విస్మితలై పుత్త డుల నృత్త సంగీతాల్ని ఆసక్తితో చూస్తున్నారు నాటకం అపూర్వంగావుంది— ఒక వృద్ధుడు ఒక ఒక యీడు వచ్చిన కన్యను వివాహ మాడ్డానికి సిద్ధ పడ్డాడు కన్య తన చెలికత్తెలతోకూడి ఆ వృద్ధుణ్ణి పరిహాసమాడుతోంది తుదకు అతడు విఫలుడై, 'వివాహంపద్దు' అన్నాడు వ్యంగ్యంగా మాట్లాడ బడే కటువైన మాటలు క్షణంలో చూచేవాళ్ళను గంభీరుల్ని చేస్తాయి క్షణంలో వాళ్ల దాన్ని గురించి గొణుక్కుంటారు క్షణంలో అక్కడ హాస్యధారలు వెలువడతాయి దర్శకులకు వెనక ఒక మనుష్యుడు నిలబడ్డాడు ఇతరులకు చూపడాని కవసరమైనంత వరకు అతడు పుత్తడులవైపు చూస్తున్నాడు కాని అతని దృష్టి నలువైపులా తిరుగుతోంది తరవాత అతడు మెల్లగా నిట్టూర్చి నాట్యం చూడడానికి మళ్ళీ పుత్తడులవైపు ముఖం తిప్పు తున్నాడు

ఇంతలో ఒక వైపు కొంత సందడి ప్రారంభించింది చూస్తుండగా రేవా తన అంగ రక్షకు లిద్దరితో ఆయాసపడుతూ ఆ అక్కడికి వచ్చింది పాలివెంట వుండు రేవాను ఉద్యానంలో చూచి నాగరికులు శీఘ్రంగా మార్గమిచ్చారు రేవ కళ్ళు ఎర్రబడు తున్నాయి ప్రేమ భగ్నమయింది నాటక మాగింది

'ఏమిరా, నేటి రాత్రి మా భవనంలో నాటకం ఆడాలని నేను మీకు చెప్పలేదూ? ఇక్కడ ఏమైనా ముత్యాలు ఒలుకుతున్నాయని ఇక్కడ అరుస్తు న్నారు? మీకేమైనా జ్ఞానముందా? మహానాముడి ఆహ్వానానికి సందేహిస్తే లాభమేమైనా కలుగు తుందా?'

''కాని, అమ్మా . '' నాటకాన్ని ఆపుతూ గడ్డాలూ, మీసాలూ ఉన్న ప్రముఖ సూత్రధారు డన్నాడు

'అమ్మాలేదు, గిమ్మాలేదు, నీ జాతి ఈశ్వరుని కెరుక ఈ నటులకు దూరంగా ఉండాలని ఆ సాకేత నగరం సన్యాసి చెప్తుండేవాడు అది నిజమే '

'కాని, అమ్మా, మేము పరదేశులం మమ్మల్ని వెంట తీసికొనిపోతానని మీరు చెప్పారు మీకై ఎదురు చూచి చూచి అలసిపోయాము అయినా మీ దర్శనం కాలేదు ఏమి చేయం? ఆకలితో అటమటించడంకంటె ఎక్కడైనా కళను ప్రద ర్శించి పొట్టపోసికోవడం మంచిదని తలచాం మీర్లు కోరితే ఇప్పుడైనా మీవెంట రావడానికి సిద్ధంగా ఉన్నాము' అని గడ్డములూ మీసములూ ఉన్న సూత్రధారుడు వినయంతో అన్నాడు

'ఇప్పుడేమి తీసికెడతాను నా నెత్తి? రేపు తీసి కెడతాను మీరు మీ డేరాలోనే ఉండండి' ఇలా అని ఆమె ఎంత శీఘ్రగతితో వచ్చిందో అంత వేగంగానే వెళ్లిపోయింది

'అయ్యో, పాలీ, నాటకంలో ఏమి చూడాలి?' అని తొట్రుపాటుతో ఎవడో ప్రశ్నించాడు అతడు సుధీరుడు అతని చెలికాడు అతని నోరు మూస్తూ 'మాట్లాడకు' అన్నాడు అతడు చిరం జీవి అతడు సుధీరుణ్ణి ఆపాడు కాని అతడు త్రాగిన మైకంలో ఉన్నాడు అతని చేతి కింకా కట్టు ఉంది

'నేను వూరుకోను నీవు ఉండు నేను మాట్లాడ తాను మాట్లాడి మాట్లాడి చస్తాను. ప్రపం చానికి చాటి చాటి చస్తాను '

'మెల్లగా మాట్లాడు, సుధీరా' అని చిరంజీవి అధికార పూర్వకంగా అన్నాడు

'మెల్లగా ఎందుకు మాట్లాడాలి? బిగ్గరగా మాట్లాడతాను నేను లిచ్ఛవీయుణ్ణి నే నెవరికీ దాసుణ్ణికాను నేను మాట్లాడతాను, తప్పకుండా మాట్లాడతాను '

'సుధీరా '

'నేను ఎవరికీ భయపడను చిరంజీవి అభ యుడే అనేమిటి? అభయుని బాబుకైనా భయ పడను పాలి నాది నా సొంతం ఆమెను పెళ్ళాడు తాను లేదా నరకుకొని చస్తాను ఆత్మహత్య చేసు కోను నేను భయపడను తెలిసిందా?'

చిరంజీవి సుధీరుని నడుము పట్టుకొని సరిగా నిలబెట్టి అతని నోటికి తన చేతిని అడ్డంపెట్టాడు బొమ్మలాట దగ్గర మూగినట్లే ఈ యిద్దరి దగ్గర కూడా పెద్ద గుంపు మూగింది చిరంజీవి కంగారుపడ్డాడు మత్తులో సుధీరుడేమైనా పేల తాడేమో అనే భయంచేత అతణ్ణి అక్కడినుండి తొలగించడానికి అతడెంతో ప్రయత్నించాడ కాని సుధీరుడు బలశాలియైన చిరంజీవి చేతులనుండి ఎట్లో తప్పించుకొని పరుగెత్తిపోయి ఒక పర్వతం వంటి సైనికుడి వెనక దాక్కున్నాడు అతడు అరచి యిలా చెప్పసాగాడు—

'సోదరులారా, ఏ వృద్ధుణ్ణి అయినా నమ్మడానికి ముందు యోచించండి మేలుకోరే వారం అని చెప్పే యీ రాజధురంధరులూ, సమాజ ధురంధరులూ, ధర్మ ధురంధరులూ—అంతా చోరులూ, దాంభి కులూ, విషపూరితులూ అయిన సర్పాలు

చిరంజీవి కలతచెంది సుధీరుణ్ణి పట్టుకొన డానికిపరుగెత్తాడు కాని సుధీరుడు ఒకరిని విడిచి వేరొకరి వెనకదాగి దాగుడుమూతలు ఆడడం ఆరంభించాడు అతణ్ణి మైకం, క్రోధం ఆవరిం చాయి అతడు శిష్టతను అధిగమించాడు—

'లిచ్ఛవీయులార్లారా, చూడండి, నా యీమిత్రుడు కూడా శత్రువైనాడు నన్ను ఇతడు నిర్వీర్యుడుగా ఉండమని ఉపదేశిస్తున్నాడు ఒక విషసర్పంచేసే బుసలముందు నన్ను పందగా, కుత్సితునిగా ఉండ మని సలహా యిస్తున్నాడు కాని, నేను స్వతంత్ర మైన లిచ్ఛవీయుణ్ణి. పాలి నాది నేను అభయు డికికాని, అతని బాబునకుకాని భయపడను.'

సుధీరుడు చిరంజీవినుండి తప్పించుకున్నాడు. పాలి, అభయుల పేర్లు ప్రజలలో కుతూహలాన్ని కలిగించడానికి తగి ఉన్నాయి అతడు ఒక చిన్న గుంపులోకి పోయి అన్నాడు—'స్నేహితులారా, ఇక్కడ నిల్చియున్న ప్రతి యువకుడూ నాకు మిత్రుడు. ఈ పందయమైన చిరంజీవిని పట్టుకొనండి విశేషమేమంటే, ఇతడు వివాహితుడు, బంధితుడు ఇతడు నా నోరు వ య్యగోరుతున్నాడు. కాని నేను నా నోరు మూసుకోను పాలి వృద్ధుల కోసంకాదు, యువకులకోసం అని గొంతెత్తి చెప్తాను ఆమె నాకోసం నాకు మత్తెక్కినదని మీరు అనుకోకండి నా హృదయంలోని నిజమైన అభిప్రాయాన్ని నేను మీ యెదుట వ్యక్తం చేస్తున్నాను ఇక్కడ నిలబడ్డ ప్రతి యువకుణ్ణి కత్తి దూసి నావెంట ఉండమని ఆహ్వానిస్తున్నాను'

పాలి, అభయులను గురించి ప్రకటంగా చెప్పడం ఎంత భయంకర విషయమో చిరంజీవి బాగా ఎరుగును. ప్రజా సమూహం పెద్ద దవుతోంది. దానితోపాటు సుధీరుని ఆవేశమూ పెరుగుతోంది. చూపరులు ఎక్కువ కాగానే చిరంజీవి సుధీరుని మీదికి ఉరికి అతణ్ణి పడగొట్టాడు. అతనికి తెలివి తప్పడాని కెంతో సమయం పట్టలేదు. చిరంజీవి అతణ్ణి భుజం మీదికి ఎత్తుకొని తీసికొనిపోయాడు

ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి కొంచెము దూరంగా ఒక చెట్టు చాటున బొమ్మలాటను శాంతంగా చూస్తున్న మనుష్య డొకడు ఇదంతా వింటున్నాడు అతని వెనకనే గడ్డంగల సూత్ర ధారుడు నిలబడ్డాడు అతడు కొంచెం వ్యాకులంగా ఉన్నట్లున్నాడు గుంపు చెదరిపోయాక అతడు ఆ మనుష్యుని చెవిలో, 'సంజయా, అభయు డెవరు?' అని ప్రశ్నించాడు

'మీరు ఉదయం నన్ను ఎవరిని గురించి అడిగి నారో అతడే నిర్భయుడైన లిచ్ఛవియ సర్దారు మహా యోధుడు ఇప్పటి ప్రేయసుడు అతడే!'

'అతడు పాలిని తీసుక పోవాలని అనుకుంటున్నాడా?'

'అవును అతడు పాలిని తీసుకు పోగలడు'

'ఇది కాజాలదు'

'ఇది నీ చేతిలోలేదు మహారాజా, అభయుణ్ణి ఎవ్వరూ ఆపలేరు. విష సర్పం, అభయుడూ ఒకే మార్గంలో కనిపిస్తే సర్పాన్ని విడిచి అభయుణ్ణి చంపాలని లిచ్ఛవీయుల ఘోర శత్రువులు కూడా చెప్తారు.'

'నెమ్మదిగా మాట్లాడు, సంజయా'

సంజయుడు వూరుకున్నాడు రాజా బింబి సారుడు మెల్ల మెల్లగా చెట్టు మొదట కూర్చున్నాడు. సూత్రధారుని వేషములో కూడా అతని రూపం మరుగుపడలేకపోయింది కృత్రిమమైన గడ్డమూ, మీసమూ తగిలించుకున్నా అతని కళ్లల్లోని జ్యోతి ఏ సుందరినైనా ఆకర్షింపగలిగివుంది. ఇంతలో ఒక వ్యక్తివచ్చి భోజనం తయారైందని చెప్పాడు

'ఉస్ నాయకుడు అను' అని సూత్రధారుడు అతణ్ణి మందలించాడు బింబిసారుడు తన అనుయాయులు ఎనిమిది పది మందితో ఏకాంతంగా భోజనం చేయడానికి కూర్చున్నాడు అభయుణ్ణి వెదకడానికీ, అతణ్ణిచూచి వీలైతే అతనితో సంభాషించడానికీ అతడు నిశ్చయించుకున్నాడు

వాళ్లల్లో ఒకడు, 'మహారాజా, ఇందుకోసం పోవడానికి నా మనస్సు నిరాకరిస్తోంది' అన్నాడు

'చేపట్టిన కార్యాన్ని పూర్తి చేయకపోవడం అపజయమే నేను అపజయాం ఎరగను' అని బింబిసారుడు నిర్భయంగా అన్నాడు



ఆమ్రపాలి

'ఇక్కడ మిత్రుడిలాగ మంచి చెడ్డలు ముచ్చటించ గోరడం చేసినందుకు క్షమింపగోరుతున్నాను. మహారాజా, జీవితంలో ఏదో ఒక ఉత్కృష్ట కార్యం చేయడానికి ప్రాణాలు కాపాడుకోవడం అవసరం కాని ఒక స్త్రీకై ప్రాణాలు బలివ్వడం అంత అవసరంకాదు.'

'నేను బ్రాహ్మణ్ణికాను విచారకుణ్ణికాను.'

'వీరు మరణాన్ని పొందేవారూ, మరణాన్ని ఇచ్చేవారున్నూ. కాని ఇది అంతా సమయం వచ్చి నప్పుడే శోభిస్తుంది'

'నా వెంట రావద్దని మీ అందరితో నేను మొదటే చెప్పాను. మీలో ఒక్కడూ ఒప్పుకోలేదు ఇప్పుడు ఇక్కడికి వచ్చాక ఏమి కోరతారు? పారిపోవాలం టారా?'

'మహారాజా, మీ శరీరం మీదికాదు, మాది దేశానికి చెందింది దానికి దెబ్బ తగలడానికిముందే మే మందరం ఆత్మార్పణ మవుతాం కాని'

'పాలి మహలు మీరెన్నిసార్లు చూశారు?' అని మహారాజు ఎప్పటి రాజసపు నిర్భీతితో అడిగాడు.

తన మాట కొంచెమైనా గమనింప బడకుండడం చూచి సంజయుడు అధికంగా మాట్లాడలేకపోయాడు కాని అతని హృదయం లోపలలినుండి ఒక గజం ఉబ్బింది ఈ సమయంలో తిరిగి వెళ్ళిపోయేమాట చెప్పకుండా, బింబిసారుని హృదయంలో పాలిని చూడనిదే మరలనని సంజయుడు గట్టిగా నిశ్చయించుకున్నాడు

ఇంతలో ఇద్దరూ ఉలికిపడ్డార ఎదుట చెట్ల నీడలో ఎవరిదో పాదాల చప్పుడు వినిపించింది బింబిసారుడూ, సంజయుడూ ఆ వైపుకు మెల్లగా పోయారు

*   *   *

'నేను పోతాను, తప్పకుండా పోతాను'

'నేను నిన్ను పోనివ్వను'

'ఎందుచేత?'

'సరిహద్దులో ఉన్న మాగధీయులు మా గ్రామీణులకు ఉద్రేకం కలిగించారు యుద్ధం జరగడానికి అవకాశం ఎక్కువగా ఉంది'

'దీనివల్ల ఏమవుతుంది? .' అని పాలి నిశ్చితమైన స్వరంతో తన సోదరుణ్ణి ప్రశ్నించింది.

'ఏమీలేదు' అని కోపం వ్యక్తం చేయకుండానే ఆనందుడన్నాడు.

'కాని అకారణంగానే ఒక స్త్రీని యుద్ధానికి ఈడ్చుకొనిపోయేపని పురుషుడు చేయలేడు!'

ఈసారి పాలి ఖిన్నురాలయింది—'నేను స్త్రీని అవడమే గొప్ప అపరాధమన్నమాట. స్త్రీని అవడం వల్ల యుద్ధానికి పోరాదుకదూ? యుద్ధానికి సంబంధించిన శౌర్య విజయాల్ని విధాత పురుషుల కొరకే ఏర్పాటు చేశాడా? వాటిని పొందే అధికారం పురుషులకేవుందా? పురుషు డవడంవల్లనే కదా ఈ అధికారం? ఏమి వీరపుంగవా?' కోపాన్ని ఏమాత్రం తగ్గించకుండా ఒకే గుక్కలో సోదరుని భయభ్రాంతుణ్ణి చేయడానికి పాలి అంది. ఆనందుడు కొంచెం విసుగతో, నువ్వు ప్రజల నోళ్లను మూయించాలి' అన్నాడు.

'నే నింత చపలనా?'

'ఇంతకంటె ఎక్కువ'

అయితే నీ వెంట తీసికొనిపో యుద్ధంలోఎంతో మంది మనుష్యులుంటారు నా యీ చాపల్యంతో పెక్కుమంది నోళ్లు మూస్తాను'

'మరచిపోయాను' అని ఆనందుడు కోపంతో ముందుకు సాగాడు—'పాలీ, యుద్ధానికి వెళ్లేటప్పుడు పూరికే మనం శస్త్రాన్ని తీసుకుపోతాం యుద్ధానికి ఆహ్వానించే జయభేరి వినగానే మనం రణరంగంలో చేతిలో ఉన్న శస్త్రాస్త్రాల్ని క్రింద పెట్టి వాగ్యుద్ధం ఆరంభిస్తాం మాటలాడడంలో ఎవడు జయిస్తాడో అతడే యుద్ధములో జయిస్తాడు, కాబట్టి నిన్ను యుద్ధానికి పోకుండా ఆపనక్కరలేదు నిజమేనా? కాని యుద్ధానికై గిలగిలలాడే వో సౌర్యమూర్తీ, నే నీ సారి మాగధీయులతో పోరాడడానికి వెళ్తున్నాను అక్కడ వాళ్లు మాటలకు బదులు ప్రాణాల్ని ఇచ్చి పుచ్చుకొనే ఆట ఆడతారు. కాబట్టి నాతో నిన్ను తీసికొని పోనందుకు క్షమించు!'

'నేను క్షమించే అంత శౌర్యవంతురాల్నికాదు'

'కాదు, నీవు బుద్ధిమంతుల్ని పిచ్చివాళ్లనుగా చేసే విప్లవ మూర్తివి'

'అయినా నన్ను నీ వెంట తీసికొని పోవటం లేదేమి?' అని కోపంతో ఉన్న ఆనందునికి బదులు పలికింది.

'నన్ను నీ వెంట తీసికొని పో నేను మాగధీయుల్ని నిశ్చయంగా పిచ్చివాళ్లను చేస్తాను'

'కాని, దీనికిముందు నేనే ఉన్మత్తుడను అవుతాను' అని ముకుటం ధరిస్తూ ఆనందు డన్నాడు

అతని ముఖంలో కోపం శాంతించింది హాస్యం ఉంది.

'నీవు ఇక్కడే ఈ మైకాన్ని విడవాలి గాంభీర్యం కలిగి ఉండాలి ఏమంటే ఇప్పుడు' అని అతడంటూ ఉంటే పాలి మధ్యలోనే యిలా అంది— 'ఇంకా మాట్లాడేవంటే శస్త్రాల్ని దాచివేస్తాను. రేపు నిన్ను పోనే పోనీయను.' సోదరు డన్నదాని భావ మేమిటో ఆమె బాగా ఎరుగును ఒక్క క్షణంపాటు ఇద్దరూ ఒక్కమాటుగా మౌనం వహించారు పాలి పైకెంత చపల అయినా మానసికంగా ఆమె గాంభీర్యం కలది తనతండ్రి మానసికస్థితిని ఆమె గ్రహింప గలిగి ఉంది. తండ్రికి ఇతని వివాహాన్ని గూర్చిన చింత ఎంత ఉందో ఆమె బాగా ఎరుగును. తండ్రీ, కుమారు లిద్దరూ అభయుణ్ణి గురించిన విషయం గుప్తంగా ఉంచారు కాని పాలికంతా తెలుసు. అభయుని చేష్టలూ, కుట్రలూ ఆమెకు బాగా తెలుసు. ప్రపంచంలో ప్రతిదేశంలోనూ అన్యాయాలు, అత్యాచారాలూ చేసే పురుషుడు తప్పకుండా జీవిస్తాడు. అతడు చేసే దుండగాలను గుర్తించ డానికి తగిన జ్ఞానం ప్రపంచంలోని శ్రేష్ఠులైన సత్పురుషుల కుంటుంది. జీవితంలో శుద్ధమూ, సుందరమూ, నిర్మలమూ అయినది ఏ కొంచెమున్నా దాని విలువ కనుక్కోడానికి ప్రకృతి అట్టిదుండగులను బ్రతుకనిస్తుంది.

అభయుడు అత్యాచారపరుడూ, అనాచార పరుడూ అని పాలి బాగా ఎరుగును. కొందరు స్త్రీ పురుషుల్ని చూడగానే, తగినంత కారణం లేకపోయినా వాళ్లపై మన కసహ్యం కలుగుతుంది. అభయుడంటే అలాగే రోత.

ఏ కారణంచేత ఆనందుడు పాలిని ఇంట్లో ఉండగోరాడో ఆకారణంచేతే పాలి యింట్లో ఉండ గోరలేదు ఇంట్లో ఉంటే ఏదోవిధంగా తనకు వివాహాన్ని గురించిన ప్రసంగం వినవలసివస్తుందని ఆమె ఎరుగును పాలి ఖిక్కిలి తెలివైంది. కొంటెతనంతోపాటు ప్రకృతి ఆమెకు మిక్కుటమైన జ్ఞానాన్ని ప్రసాదించింది తనకై ప్రజలు ఎందుచేత ఉన్మత్తులవుతారో ఆమెకు బాగా తెలుసు పాండిత్యం, సౌందర్యం, అద్భుతమైన చురుకుదనం—ఈ మూడూ పాలి ఆకర్షణకు ముఖ్యతత్వాలు ఇవే ఆమె శత్రువు లోపాన్ని పూరిస్తాయి కాబట్టియే ఆమె మనసును ఎవడూ జయించలేదు యువకు డెవడైనా అందగాడైన విద్వాంసుడు గాలేడు విద్వాంసుడైతే రూపవంతుడు కాడు అందగాడూ, విద్వాంసుడూ అయితే ప్రథమ సంభాషణలోనే పాండిత్యమో లేక మూఢత్వమో తెలిసేది పాలిని జయింపగల సుందరుడు, విద్వాంసుడు, అద్భుతమైన బుద్ధిశాలి అయిన యువకుడు ఇంత వరకు లభించలేదు అటువంటి సమయంలో ఆమె తన వివాహాన్ని గురించిన ప్రసంగాన్ని వేళాకోళంగా తేల్చి వెయ్యక మరేమి చేస్తుంది?'

'నిజమే కాని, ఏమి చేయను?'

'ఇక్కడ ఒంటరిగా కూర్చోవడం నాకు బాగుండదు' అని సోదరునకు నచ్చ చెప్తూ పాలి అంది.

'ఇందుచేతనే నేను చెప్తున్నాను—ప్రజలూ చెప్తున్నారు. ...'

'ఏమి చెప్తున్నారు?' అని పాలి కళ్లు ఎర్రచేసి అడిగింది

'ఒక్కరైతేకంటె ఇద్దరుండడం సరి.....అని ప్రజలంటున్నారు.' ఇలాటి వాక్యం జిహ్వ పైకి వచ్చినా ఆనందుడు మాట్లాడలేకపోయాడు. అతడు వూరుకున్నాడు మాట మార్చి అతడన్నాడు—

'మన శత్రువులు అడవి మనుష్యులుకారు. మాగధీయులు....

'మాగధీయులేకానీ. వారి రాజు వచ్చినాసరే.....

'అతడు వస్తే ఏమి చెప్తావు?'

'మొదట నేను గాదు, నా బాణం మాట్లాడుతుంది. తరవాత నేను మాట్లాడతాను. ఒకసారి నా యెదుట నిలబడనీ, అప్పుడు......

పాలి మాట్లాడుతూ ఒక్కసారిగా ఆగిపోయింది. ఆమె దృష్టి ఎదుటనే నిల్చిన ఆకరక్షకుడగు పురుషునిమీద పడింది—అతని గడ్డమూ, మీసముల వెనక ఒక చక్కని ముఖం మరుగుపడి వుంది ఈ విషయం అతణ్ణి చూచిన వారందరికీ తెలుస్తుంది, అతడు పుత్తళికల సూత్రధారుడు.

(సశేషం)

వారఫలం

1-7-1966 శుక్రవారం మొదలు

7-7-1966 గురువారం వరకు.

మేషం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. మీకు అంతగా యిష్టం లేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో యిదివరకటి కంటే బాగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాలు ప్రయోజనకరంగా వుంటాయి.

వృషభం : వృత్తివ్యాపారాల్లో మీరు యింత వరకు చేస్తున్న ఆలోచనలు యిప్పుడు కార్య రూపాన్ని సాధించగలవు వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో ప్రయోజనంగల వార్తలను వింటారు. రాజకీయవ్యవహారాల్లో బలహీనపడగల సంఘటనలు జరుగుతాయి ఆరోగ్యం బాగాఉంటుంది వారం ప్రారంభంలో ఆందోళన కలుగుతుంది.

మిధునం : ఏ వ్యవహారంలోను విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశంలేదు వృత్తిలో కొన్ని అవకాశాలు ఆకర్షణీయంగా కన్పిస్తాయిగాని అవి కార్యరూపాన్ని ధరించడంకష్టం సాహసముతో కూడినవ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన ముమ్ముందు యిబ్బంది కలుగుతుంది

కర్కాటకం : ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం అనుకోని వ్యవహారాలు నెరవేరడం వంటిసంఘటనలు జరుగుతాయి. వ్యాపారంలో కొత్తవారిపోటీని ఎదుర్కోవలసి వస్తుంది ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది ప్రయాణాలు శ్రమమీద ఫలించవచ్చును. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

సింహం : వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు చురుకుగా సాగడం వలన అధికాదాయం లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా వుంటాయి అవసరానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది బంధువుల వ్యవహారాల్లో-మీరు శ్రమపడి కృషిచేసినా మాటదక్కక పోవచ్చును.

కన్య. కొన్నివ్యవహారాలు మీరు భవిష్యత్తున్న దృష్టిలో వుంచుకొని వ్యవహరించడం వలన ప్రస్తుతం మీరు పొందవలసినంత ప్రయోజనాన్ని పొందలేక పోవచ్చును. అధికారులవలన జరగవలసిన పనులు సులువుగా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా ప్రోత్సాహకరంగా వుంటాయి. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

తుల : ఈవారం మీకార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. వ్యాపారంలో మీఆలోచనలు సరియైన వని రుజువు కావడం వలన అధికాదాయంతోపాటు ఆత్మవిశ్వాసంకూడా లభిస్తుంది. వ్యవహారాలు బాగా ఉంటాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

వృశ్చికం : వృత్తిలో మీఎదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. ఆదాయంమాట యెలాగ ఉన్నా అవసరానికి యేదొఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం తగదు. ఆరోగ్యం బాగా ఉండదు.

ధనుస్సు : వృత్తి వ్యాపారాల్లో మీకార్యక్రమాలు అనుకొన్నట్లు గానే నెరవేరతాయిగాని ఫలితం మాత్రం సంతృప్తి కరంగా ఉండదు. ఉద్యోగంలో యితరులు చేసిన పొరపాట్లకుకూడా మీరే బాధ్యత వహించవలసి వస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం అధికంగా కాగలదు

మకరం : ప్రతివ్యవహారంలోను యేదోఒక సందేహం కలుగుతుండడం వలన సాహసించి యేపనీ చేయలేరు. వృత్తిలో కొంతమంది వ్యక్తులు నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు.

కుంభం : మీరు స్వతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా వుంటాయి. ప్రయాణాల్లో విలాలుగాకు వస్తువులు పోవచ్చును. వృత్తిలో సాటివారితో పోటీ జరుగుతుంది. ఉద్యోగంలో మీరు యిదివరకు చేసిన నిర్ణయాల వల్ల యిబ్బంది కలుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషికి ఆటంకాలు వస్తాయి.

మీనం : మీరు యిదివరకు ఆరంభించిన పనులను యిప్పుడు లాభదాయకంగా పూర్తిచేయగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో కొత్తసమస్యలు తలయెత్తవచ్చును. ప్రయాణాలు ప్రయోజన కరంగా ఉంటాయి సాంఘిక వ్యవహారాల్లో ప్రముఖపాత్రను వహించగలరు

—మహేష్ ●

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్ తో చేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4"×2", 4"×4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి. సం॥

పెదకథ

బందితులు

ఆదివిష్ణు



హెమింగ్వేమీద అభిమానం చాలా వున్నది నాకు ఆయన రాసిన పుస్తకాలన్నీ చదవనూలేదు చదివిన ఒక్క పుస్తకంతోనే ఆయనంటే ప్రాణంపెట్టే స్థితి కొచ్చేను 'ఓల్డ్ మాన్ అండ్ ది సీ !'

నా పెళ్లినాడు ఓ మిత్రుడు ఆ పుస్తకాన్ని కానుకగా యిచ్చేడు ''తోచినప్పుడల్లా చదువుకో, మంచి పుస్తకం'' అని చెప్పి రెండు ముక్కలు ఇంగ్లీషులో మొదటి పేజీమీద రాసివుంచేడు.

వయస్సు ముదిరిన బెస్తవాడు, అతనికి మనోహరమైన కొన్ని జ్ఞాపకాలు, అతనికో కుర్ర నేస్తం, వాళ్లిదరి స్నేహం, సముద్రం, దానిలోని సొరచేపలూ, సముద్రమ్మీద ఎగిరే చిన్ని చిన్ని పిట్టలూ—వీటన్నిటితో సుందరమైన కథ తయారయింది. రాసిన పద్ధతికి చేతులు రెండూ జోడించేయాలి

ఆమధ్య పెళ్లయిన కొత్తలో (ఆషాఢమాసంలో కాబోలు) ఆకథని యావత్తూ తెలుగులో రాసేను స్నేహితులకు చూపించేను చదివి బాగుందని మెచ్చుకున్నారు ఆనక, అసలు పుస్తకమూ చదివేశారు.

ఆ పుస్తకాని కొక యోగ్యతాపత్ర మివ్వడం నా ఉద్దేశంకాదు. అందుకు నా స్తోమతెంత? నాకు నచ్చిన పుస్తకం గురించి పదిమందికి చెప్పుకోడం, వాళ్లది చదివేరని తెలిసినా గూడాను (నా అలవాటు

ఈ కథకీ, ఆ పుస్తకానికీ ఏవిధమైన సంబంధమూలేదు కాపోతే, ఆ పుస్తకాన్ని మూడో తడవ చదవడానికి ప్రారంభించిన వేళా విశేషం చెప్పుకో దగ్గది! ఒక పేజీ తిప్పేనో లేదో నా గది గుమ్మం ముందు ఓ కుర్రాడు తారట్లాడుతూ కనిపించేడు

చాలామంది కుర్రాళ్లనింతకుముందు వే నెన్నో సార్లు చూసేను మా అక్కయ్యకీ, అన్నయ్యకీ పిల్లలున్నారు అవకాశం దొరి తే నెత్తినెక్కి రాజ్యం చేసేయగల పెంకిఘటాల్లో క్లాన్‌వన్ రవుడీలు! అస్తమానూ అల్లరి అయినా ముద్దుగానేవుంటారు,

ఈ కుర్రవాడి విషయంవేరు తొమ్మిదేళ్ల వయస్సుంటుందేమో బొమ్మలా, అచ్చుపోసిన బంగారు బొమ్మలా మెరిసిపోతున్నాడు తృటిలో నన్ను ఆకర్షించేడు పుస్తకం మూసి వాడివేపు కన్నార్పకుండా చూడటం మొదలుపెట్టేను.

నా గది గుమ్మమెక్కి వీధివేపు చూస్తూ నించున్నాడువాడు కాసేపలా నించుని, అకస్మాత్తుగా గంతు వేయడంతో 'విశేష మేదో' జరిగుంటుందని అనుమానించేను

లేచి వెళ్లి వాడి పక్కన నించుని చూసేను గుమ్మంముందు నిల్చిన వర్షపునీట్లో రెండు కాగిత ప్పడవలున్నాయి ఓ పడవ మునిగిపోయివుంది రెండోదానికి రాయి అడ్డు తగలడంతో ఆగిపోయివుంది

నేను వాడిపక్కన నించునివున్నట్టు గమనించేడు కాబోలు, తలెత్తి నావేపు చూసేడు ఆనక గుమ్మం దిగి నీళ్లలో నించున్నాడు. తర్వాత అన్నాడు.

''మా బుజ్జి పడవ మునిగిపోయింది.''

''మంచిపన్జరిగింది. రెండోది నీదేమిటి?''

తలూపేడు వాడిమొహంలో వెల్తురు తళుక్కున మెరిసింది అప్పుడు మరింత ముచ్చటగా కనిపించేడు

కాసేపటికి వాడి పడవ రాయిని తప్పించుకుని ముందుకుసాగింది. కదుల్తోన్న పడవని చూస్తున్నాడు

''నీ పేరేమిటోయ్?''

''పార్థ'' స్పష్టంగా చెప్పేడు

''పడవలు చేయటం నీకు బాగా చాతొచ్చేవిటి?''

''. .''

''ఏం చదువుతున్నావ్?''

''నాలుగు ''

వాడిపడవ దూరంగా వెళ్లింది పార్థుడు, జారిపోతున్న తననిక్కర్ని పైకి లాక్కుంటూ ఆపడవని వెంబడించాడు అప్పుడక్కడ వాడితో పాటు నాకూ ఆడుకోవాలనిపించింది గది తలుపు వేసి గుమ్మం దిగేన్నన్నమాటేగానీ మరో అడుగు ముందుకు వేయలేక పోయేను

సరిగ్గా నాగది ముందు ఓ డాబా వున్నది ఆడాబామీదఓఆడకూతురు తీరిక చేసుకుని పార్థుడివేపు కుతూహలంగా చూస్తోంది. నన్ను చూచిగూడా ఆమె అక్కడ్నుంచి కదల్లేదు నాపెద్దరికం చప్పున

గుర్తుకు రావడంతో మళ్లీ వెంటనే గదిలోకి వొచ్చేసి తలుపు వేసేను

ఈవూరికి ప్రత్యేకమైన ఆఫీసు పనిమీద వొచ్చేను మూడునెలలపాటు వేసివూళ్లో వుండాలి మావాళ్లందర్నీ వొదిలేసి నేనొక్కడ్నే ఇక్కడి కొచ్చేను. ఈగది కుదుర్చుకోడం చాలా సులభంగా జరిగిపోయింది. అన్ని సదుపాయాలూ వున్నాయి. మంచిపొరుగు. ఈవూరొచ్చిన పదిరోజుల్లో రాసిన అయిదుత్తరాలో శ్రీమతికి విషయాలన్నీ రాసేను. శ్రీమతి నుంచి ఇవాళ వొచ్చిన జాబులో నేతీసుకున్న గదితాలూకు సదుపాయాలు గురించి రాయమని రాసింది ఏమిటో ఖంగారు మనిషి.

నాకు గదినిచ్చిన శ్రీధరరావుగారు బడిపంతులు ఇంటిదగ్గర'ప్రైవేట్లు' ఏర్పాటు గొడవున్నది కేవలం ఆయన స్వార్జితంతోనే లంకంత యిల్లు కట్టేశాడు ఆయన ముందుచూపున్న మనిషనీ, రెండోపెళ్లితో సుఖంగా వున్నాడనీ టూకీగా ఆయన గురించి తెలిసిన వివరాలు

ఇంట్లో మొత్తం ఎంతమంది జనాభావున్నారో తెలీదు. చాలానిశ్శబ్దంగా వుంటుంది ఇల్లు. అప్పుడప్పుడూ పార్వ్థా, బాబ్జీల సందడి మినహాయిస్తే మరేయితరుల గొంతూ సాధారణంగా వినిపించదు

ఓరోజు బాగా పొద్దుపోయింతర్వాత గదికొచ్చేను. మనసంతా ఇంటిమీద వుండటం చేత త్వరగానిద్ర పట్టిందికాదు. ఏమైనా చదివేందుకు మనసొప్ప లేదు లైటు ఆర్పి సిగరెట్టు ముట్టించేను వోరు చేదుగాతయారైయ్యేంతవరకూ సిగరెట్లు కాల్చాను. రాత్రి పదిదాటిందనుకుంటాను పక్కవాటాలో పార్వ్థుడేదో గొణుగుతున్నాడు ఎవరో సముదాయిస్తున్నారు కాసేపటికి పార్థుడు పాటపాడమని అడిగేడు ఆవిడ పాడింది.

గోపాల కృష్ణుడు నల్లన
గోకులములో పాలు తెల్లన
కాళిందిలో నీళ్లు చల్లన
పాటపాడవే నాగుండె ఝల్లన . .

పాటవింటూనే, నాకెప్పుడో పరిచయమైన గొంతుని గమనించి ఉలిక్కిపడి లేచి కూర్చున్నాను ఓ సుందరమైన రూపాన్ని ఊహించాను. అంతలోనే కాదని సరిపెట్టుకున్నాలను. మళ్లా అవునిపించింది

లైటు వేశాను ఉన్నపళంగా ఆపాటపాడుతున్నావిడను చూడాలను కున్నాను. సభ్యత స్ఫురణకొచ్చి ఆప్రయత్నం మానుకున్నాను పాట ఆగిపోయినా, నామనసు లోని బొమ్మ చెరిగి పోలేదు

ఉదయం పార్థుడ్ని కదిపి విషయం తెలుసుకుందామనకున్నాను స్నానం ముగించి అద్దం ముందు నించున్న వేళ పార్థుడు సంచీ వూపుకుంటో మరో ఇద్దరి నేస్తాల్తో స్కూలుకి వెళ్లబోతున్నాడు గబగబా గుమ్మందగ్గర కొచ్చేశాను. పార్థుడ్ని పిలిచేందుకు నోటిదాకా వొచ్చిన మాటని, నాగది గుమ్మంముందున్న డాబాఅమ్మాయిని చూచి దాచేసుకున్నాను లోపలికొచ్చి కూర్చున్నాను

ఆక్షణంలో డాబావారి అమ్మాయి మీద కోపం చాలా వొచ్చింది ఆవిడకి మరేం పని లేనట్టు డాబామీద అస్తమానూ ఆవిహారాలేమిటి? కళ్లింతవి చేసుకుని నేలవిూద బతుకుతూన్న మిమ్మల్ని చీమల్తో పోల్చి చూడటమేమిటి? నాన్‌సెన్స్.

ఆఫీసు కెళ్లేంతవరకూ పాటపాడినావిడ కోసము ఎదురు చూసేను ఏ పనిమీదైనా తిరుగుతూ ఆవిడ నాకు కనిపిస్తుందేమోనని. కనిపించలేదు. గడిచిన కొద్ది రోజుల్లో ఆమె నాక్కనిపించేవుంటుందిగానీ, ఎప్పుడూ ఈ పాట పాడకపోవడాన నే నావిడ్ని అంత శ్రద్ధగా చూచి ఉండను.

సాయంత్రం ఆఫీసునుంచి తిరిగిరాగానే తిన్నగా కిటికీ దగ్గిర కుర్చీవేసుక్కూర్చున్నాను.

కొన్నేళ్లక్రితం నేనో తెలుగు సినీమా చూసేను. ఆ సినిమాలో నోపాట విని ముగ్ధుడినయ్యేను తర్వాత అదేపాటని అనేకమంది పాడుతూండగా విన్నానుగానీ అప్పుడు నేనంత ఆనందించలేదు.

నేను కాలేజిలో చేరిన కొత్తరోజుల్లో సుందర శివరావు వాళ్ల మామిడితోటలో అదేపాటని వినడం జరిగింది నిజం చెప్పాలంటే ఆ సినిమా చూస్తూ ఆపాట విన్నప్పుడు గూడా నేనంతగా చలించలేదేమో. పాట పూర్తయింతర్వాత నా కనుకొలకులో నీళ్లు నిలవడం గమనించి మా సత్యం మెల్లిగా అన్నాడు—

"ఈమాత్రం దానికే ఏడుస్తావేంరా, ఫూల్!"

నిజానికి నేను ఫూల్‌నేమో! సినిమాచూస్తూ—శ్రీరాముల వేషధారికి నమస్కారం చేసేయగల పిచ్చివాడిని వేదిక ఎక్కి లంకేశ్వరుడి దవడ పగల గొట్టేయగల పిచ్చివాడిని.

"మా ముద్దుకృష్ణయ్య లీలలు
మంజుల మధు మురళి లీలలు
మాకేరిసారి కల గోలలు
మాకు ఆనందవారధి నోలలు!"

ఆనాడు అనుకున్నాను సుందరశివరావు అదృష్టవంతుడని అపర సరస్వతీదేవి సత్యవతి మనసుని గెలుచుకున్నాడు సత్యవతినీ, సుందర శివరావునీ ఆనాడే చూసేను. సత్యవతి కమ్మని కంఠం తేనెలొలకగా, ఆ మధురానుభూతిని ఈ గుండెల్లో దాచుకున్న భాగ్యం ఆనాడే కలిగింది

మా కాలేజీ ప్రెసిడెంట్ గిరీకి సుందర శివరావు పోటీచేసి హెచ్చు మెజారిటీతో ఎన్నికయ్యేడు. ఆ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని అతని మిత్రులందరికీ పార్టీయిచ్చేడు ఆ సాయంత్రం వాళ్ల మామిడి తోటలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన ఆ పార్టీకి మా సత్యం వెంట నేనూ వెళ్లేను.

సుందర శివరావుతో నాకేవిధమైన పరిచయమూ లేదు వాళ్లవర్గంలో నా కెవ్వరూ తెలీదు. సత్యం మా మేనబావ వాడు సుందరశివరావు, సత్యవతుల క్లాసుమేటు వాళ్లందరూ మంచి స్నేహితులు.

నేను సత్యంతో తిరగడం మూలంగా ఆనాటి పార్టీకి నేనూ వెళ్లవలసి వొచ్చింది పైగా—నా ఓటు సుందరశివరావుకే వేశాను.

సుందర శివరావు ఏర్పాటుచేసిన పార్టీ తాలూకు పూర్తి వివరాలు సరిగ్గా జ్ఞాపకంలేవుగానీ, మనసుకి నచ్చిన ముచ్చటైన సన్నివేశాలు కొన్ని యిక్కడ ఎత్తిరాస్తాను.

పార్టీ జరుగుతున్నప్పుడు సుందరశివరావు సత్యవతిని తన సరసన నిలబెట్టుకుని ఇంగ్లీషులో ఉపన్యాసం చెప్పేడు వాళ్లిద్దరూ కలిసి ప్రేమించుకున్నట్టు, త్వరలో వాళ్ల పెళ్లి జరగబోతున్నట్టూను, అప్పుడు సత్యవతి మొహంలో సిగ్గు మొగ్గలు తొడిగింది. పెద్దకళ్లని సగానికి మూసి హాయిగా నవ్వింది.

చాలు—ఆ నవ్వు నా కిప్పటికీ గుర్తు! ఒక మనిషికి అన్నీ అందుబాటులో ఉన్నప్పుడు కులాసాగా నవ్వితే ఆ నవ్వు అలాగే వుండి తీరుతుంది

సత్యవతి నవ్వేసి తలదించుకుంటూన్న సమయంలో నా పక్కన కూచున్న సత్యం 'వన్స్‌మోర్ ప్లీజ్!' అన్నాడు

సుందర శివరావు అంతకుముందు చెప్పిన నాలుగు మాటల్నే మళ్లా చెప్పేడు పాపం!

నాకు తెలుసు—మా సత్యం వన్స్‌మోర్ అభ్యర్థన సుందర శివరావుయొక్క అమోఘమైన ఉపన్యాస శిల్పానిక్కాదు, సత్యవతి అందమైన నవ్వునుద్దేశించి సుందర శివరావు ఆతర్వాత చాలా చెప్పేడు. అదే మామిడి తోటలో మేమందరం మెచ్చుకునే రీతిలో ఓ సుందరమైన తాజమహల్ కట్టించే ఉద్దేశముందనీ, దాన్లో వాళ్లిద్దరే కాపురముంటారనీ చెప్పేడు.

అతని ఊహాగానం విని అసూయ చెందినవాడి న్నేను. ఈ 'నేను'కి ప్రేమించడం తెలీదు. అథవా ప్రేమించినా, సుందర శివరావు కట్టించబోయే తాజమహలు మాటల్లో నైతం చెప్పుకోగల తాహతు ఆరోజుల్లోలేదు. అందుచేతనే సుందర శివరావు బంగారు జీవితమ్మీద జెలసీ జెందేను.

పార్టీ ముగిసింతర్వాత కాబోయే అర్ధాంగిచాత పాట పాడించేడు సుందర శివరావు అప్పుడావిడ ఆపాట పాడింది

ఇళ్లకి వెళ్ళబోయేముందనుకుంటాను, అందర్తో పాటు లేచి నించున్న సుందర శివరావు గబిక్కున కూర్చున్నాడు మామిడి చెట్టుకి నడుం ఆనించి సత్యవతివేపు అమాయకంగా చూసేడు. అందరం ఖంగారు పడిపోయేము. అప్పుడు తెలిసింది.

అన్నీవున్న మనిషికి, అన్నీ ఉన్నాయనే విషయం గుర్తుకొచ్చి గుండెల్లో పోటు రావడమనేది ఒక రకమైన వ్యాధి. 'అతి'ని భరించలేని నాజూకు తనంగల మనిషి సుందర శివరావు.

సత్యవతి కొంచెం సేపతనికి ఉపచారం లాంటిదే చేసింది అతని గుండెమీద సున్నితమైన ఆమె చేతిని రాసింది. ఒకా నొక అందమైన ఆడపిల్లయొక్క అందమైన చేతికి వైద్యరీత్యా విలువెంతో నాకు ఆనాడే తెలిసింది. అలాంటి ఆడపిల్ల సాన్నిధ్యంలో మరణమే కలిగినా అదీ ఒక గొప్ప అదృష్టంగానే భావించవచ్చు మరేం ఫర్లేదు. వెధవ బ్రతుకు—నీరసంగా, రసహీనంగా ఎన్నాళ్లు బ్రతికితేమాత్రం ఏం ప్రయోజనం గనక?

కాసేపటికి సుందరశివరావులేచి నించుని పెదాల మీదుగా నవ్వేసి అన్నాడు.

"ఐయామ్ ఆల్‌రైట్ మై డియర్ ఫ్రండ్స్ థేంక్యూ సత్యా! థేంక్యూ వెరీమచ్."

ఆ రోజుల్లో సుందర శివరావులా తిరుగుదామనిపించేది నాకు. అతనిలా సిగరెట్లు కాల్చేస్తూ, అతనిలా తెలివిగా (అందంగా) మాట్లాడుతూ, అతనిలా సరదాగా— ఎన్నో కోరికలు! కానీ, అదేం పాపమో! ఆ పార్టీ ముగిసిన మరుచటి రోజునుంచీ అతను నన్ను చూచి గూడా పలుకరించేవాడుకాదు. అక్కడికీ రెండు మూడు తడవలు అతన్ని పలుకరించి నా అభిమానం చంపుకున్నానేగానీ, అత

వ్నే ననుకున్నంత 'ఛొరవ' గల మనిషికాదు వి పుట్టినరోజు పండుగళాటిదో నేనూ ఏర్పాటుచేసి సుందర శివరావునీ, అతని ప్రేమనీ, అతనిపాస్సై టీని యావన్మందినీ పిలిచేసి ఇంకేదో చేసేయాలని పించేది. కానీ, అతని చుట్టూతావున్న 'హంగు'ని చూచి ఆ కోరిక చంపుకునేవాడిని.

—నన్ను కొన్నాళ్లపాటు 'ఆలోచింప' జేసిన "ఆ సుందర శివరావు భార్యేనా యీమె? లేపోతే— అదే పాటని నా మనసుకి నచ్చే రీతిని అంత చక్కగానూ ఎలా పాడగలదు? ఎలా పాడుతుం దసలు?

నే నీ గదిలో చేరి యిన్ని రోజులైనా, ఒక్క రోజుగూడా సుందర శివరావు కన్పించలేదు శ్రీధర రావుగారికీ, నే నూహిస్తూన్న ఈ సత్యవతికీ సంబంధ మేమిటో తెలీదు. వోవేళ, పరిస్థితులు అనుకూలించక సుందర శివరావు సత్యవతిని పెండ్లాడలేక పోయేడా? ఏమో—అదీ జరిగుండవచ్చు. ఈ ప్రేమ కథలు ఒక్కోమాటు బలీయమై పోగలవు

దొడ్లో అలికిడైనట్టు గమనించేను. కిటికీ గుండా ఆత్రంగా చూసేను మెరపుతీగలాటిపడుచు తెల్లని బట్టల్లో మరింత మెరిసిపోతోంది. సన్న జాజులు అతి నాజూగ్గా కోసుకొంటోంది మూటికి మూరుపాళ్లు సత్యవతే! నమ్మకంగా సాక్షాత్తు ఆవిడే!

అకస్మాత్తుగా ఆమె నా కిటికీవేపు చూసింది గబిక్కున అక్కడ్నుంచి లేచివొచ్చి హోల్డాలుమీద కూర్చున్నాను. సుందర శివరావు గుర్తుకొచ్చేడు. అంతగా ప్రేమించిన అతను సత్యవతినెందుకు పెళ్లి చేసుకోలేదు?

సత్యంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నాకు అంతగా

బంధితులు

లేవు. అతను నాగార్జునసాగర్‌లో ఎన్జెనీర్నాడు. వెంటనే అతనికో ఉత్తరం రాశాను.

"......ఈ విషయంలో కుతూహలం పొరపాటు కాదేమో సత్యం! నా మనసుకి నచ్చిన మనుషుల్లో వాళ్లిద్దరూ వున్నారు గనక యింతగా రాయడమవుతోంది నిజమే నీతో తిరిగి నన్నాళ్లూ వాళ్ల విషయం నీతో ముచ్చటించలేదు. అంత మాత్రం చేత నేను వాళ్లని మరిచిపోయేనని అనుకోవద్దు

రాత్రి నాకు నచ్చిన పాట విన్నాను ఆదేపాటని కొన్నేళ్లక్రితం నీతోపాటు సుందర శివరావు పార్టీ కొచ్చినప్పుడు విన్నాను. ఆనాడు నా పరవశత్వాన్ని మందలించావు గూడాను కానీ సత్యం—ఆపాటంటె నా కెంతో యిష్టము. నే నిప్పు డిక్కడ కవిత్వ మేదో రాయబోతున్నానని ఖంగారు పడకు నీ అభిరుచి నాకు తెలుసు. నీతో అడ్జెస్టు కావడమూ తెలుసు.

సత్యవతి ఆ పాట పాడింది. మీ సుందరశివరావు ఆరోజుల్లో ఆపిల్లని తప్ప మరెవ్వరినీ పెళ్లి చేసుకోనని మనందరికీ చెప్పేడు. బహుశః నీ కిది గుర్తుం టుందనుకుంటాను. రాత్రి ఆదే పాట వినిపించగానే సత్యవతి జ్ఞాపకమొచ్చింది. ఆతర్వాత నే నిక్కడ సత్యవతినీ చూసేను. ఇన్నిరోజులైంది ఇప్పటికొచ్చి సుందర శివరావు నాకీ యింట్లో కనుపించలేదు. కారణం చెప్పలేనుగానీ, సుందర శివరావు మాట తప్పి మరో పిల్ల నెవర్నైనా పెళ్లాడాడేమోనని పిస్తుంది. ఇది కేవలం ఒక అనుమానం.

నీకు వాళ్లిద్దరి విషయం మేమైనా తెలిస్తే వెంటనే జవాబు వ్రాయి. ఏంతోచక రాసిన ఉత్తరమని కొట్టి పారేయకు. నీ జాబుకోసం ఎదురు చూస్తుంటాను. ..."

ఉత్తరాన్ని పూర్తి చేసి, ఆ వేళే పోస్టు చేయడానికి బయటకువెళ్లేను. పోస్టు చేసి తిరిగి గది కొస్తుండగా, నా గదిముందు పార్థూ, బుజ్జీ ఇద్దరూ కర్రలతో కత్తియుద్ధం చేస్తున్నారు. వాళ్లని చూస్తూ అక్కడే నిలబడిపోయేను.

రాను రాను ఆ యుద్ధం మంచి రక్తిగా తయారవుతోంది పార్థుడు చాలా తమాషాగా కర్ర తిప్పుతున్నాడు. బుజ్జి దొంగదెబ్బ తీసేందుకు ఎదురు చూస్తున్నట్టుంది వాడప్పుడే బిక్కమొహం పెట్టి దొంగచూపులు చూస్తున్నాడు. రాస్కెల్!

తృటిలో పార్థుడి కాలిమీద బుజ్జిగాడు కొట్టేడేను వెంటనే వాళ్లిద్దరి మధ్యకి వెళ్లి, బుజ్జి ప్రయత్నాన్ని వారించి, న్యాయంగా పోరాడమని హెచ్చరించేన పార్థుడు ఉత్సాహంగా తలూపేడు. గానీ, బుజ్జిమాత్రం నావేపు మిర్రున చూసేడు

డాబా తాలూకు పనిలేని ఆడకూతురు మరో మగవాడితో క్రింది ఈ ధర్మయుద్ధాన్ని చాలా యిదిగా చూస్తున్నట్టు గమనించి గబగబా నా గదిలోకి వచ్చేను.

బయట మళ్లా యుద్ధం ప్రారంభమయింది. ఈ తడవ కొంచెం జోరుగా సాగుతోంది యుద్ధం సినిమాల్లోలాగా పార్థుడు తన ఎడంచేతిని ఎత్తిపెట్టి కుడి చేత్తో కర్రని మహా సరదాగా తిప్పేస్తున్నాడు.

సరిగ్గా ఆదే సమయంలో ఓ లావుపాటి ఆడ మనిషి అక్కడికొచ్చింది. సాగుతూన్న యుద్ధం టక్కున ఆగిపోయింది. అక్కడ్నుంచి ఆవిడ గొంతు చించుకోడం మొదలైంది.

"అయ్యో, అయ్యో, నీ కళ్లు నెత్తిమీది కొచ్చె యిత్రా పార్థూ! నీ చేతులు విరిగిపోనూ—చిన్న వెధవన్నేసి నీ యిష్ట మొచ్చినట్టు కొట్టేస్తూన్నావుట్రా! నిన్నని ఏం ప్రయోజనం, చెట్టంత ఎదిగి ఈ అఘాయిత్యాన్ని చూస్తున్న వాళ్ల ననాలి కడుపుకి కంటే తెలుస్తుందికానీ, ఎంత మొత్తుకుంటే ఏం ప్రయోజనం? ..నీ కెన్ని సార్లు చెప్పాలిరా మడ్డి వెధవా, ఈ రవుడీ ఆటలొద్దని ఇంకాఇక్కడే నిలుచున్నావేరా? కదులు." అన్చెప్పి బుజ్జి చెవిపుచ్చుకు బరబరా లాక్కుపోయిందావిడ

పార్థుడు బిక్క మొహంతో, నేలమీద కాలితో రాస్తూ నిలుచున్నాడు.

డాబామీదున్న ఆవిడ, ఆతన్తోసహా—తుపాకీ గుండు తగిలిన పిట్టల్లా రివ్వున డాబా దిగేశారు.

"కడుపుకొట్టింటె తెలుస్తుంది గానీ—"

నాకూ బాధనిపించింది. ఎలాగైతేనేం ఈ భూమ్మీద ఈవి డొక్కర్తే కనిపిస్తున్నారు కాబోలు బిడ్డల్ని! పిల్లలిద్దరూ ముచ్చటగా ఆడుకుంటున్నారని చూడ్డంగానీ, మాకు పిల్లల్లేరని కాదుగా ఆ డాబా వాళ్ల సంగతేమిటో తెలీదుగానీ, కొన్ని రోజుల్లో నేనూ తండ్రిని కాబోతున్నాను

"అమ్మా! తల్లీ! నువ్వేమో ఆ గది దాటి ఒక్కడుగు ఇటు రావు మీ పార్థు డేమో యిక్కడ



వసి పిల్లవాడ్నిష్టమొచ్చినట్టు కొట్టిపారేస్తున్నాడు ఆదేమంటే మిడిగుడ్లు పెట్టుకు మింగేట్లు చూస్తున్నాడు రా! వచ్చి వాడి అవతారాన్ని చూడు ఏ గాలికి బతుకుతే మాకేమన్నట్టు కూర్చుంటే నష్ట మెవ్వరికి ?''

ఆవిడింకా అరుస్తూనే వున్నది

రాత్రి పక్కవాటాలోంచి మెల్లిగా మాటలు వినిపించేయి పార్థుడికి బుద్ధి చెబుతోంది సత్యవతి

''అల్లరిగా తిరక్కూడదు నువ్వు బాగా చదువుకోవాలి పది మందిలోనూ మంచి అనిపించుకోవాలి. నువ్వు నా మాట వినకపోతే నా కేడుపొస్తుంది పార్థూ. చెప్పు.....అమ్మ ఏడుస్తే నీకు బాగుంటుందా?''

వెంటనే శ్రీమతి గుర్తుకొచ్చింది నాకు. ఆమధ్య వారం రోజులపాటు విపరీతమైన దగ్గుతో బాధపడిపోయేను. అది కేవలం సిగరెట్లు అతిగా కాల్చడం వలనని మా ఆవిడ నింద! రెండు రోజులు చెప్పి చూచింది. ఆ రెండు రోజులూ కావాలని చెప్పి మరింత ఎక్కువగా కాల్చాను. అప్పుడన్నది, కళ్ల నిండా నీళ్లు నింపుకుని.

''కనీసం నా ముందైనా సిగరెట్లు కాల్చకండి. మీ దగ్గు చూస్తూంటే భయమేస్తోంది. దాని క్కారణాన్ని పదే పదే గుర్తు చేసి నన్ను బాధ పెట్టకండి. నేను బాధపడటం మీ కిష్టమైతే మరి నేనేం చెప్పలేనంతే!''

శ్రీమతి గుర్తుకు రావడంతో సిగరెట్టు కాల్చాలనిపించింది. సిగరెట్టు ముట్టించి పొగ వదిలేను. ఇక్కడొక మాట మనవి చేయాలి. నేను కలల్లో కొంచెం సరదాగా తిరితే మనిషిని. ఈ అలవాటిప్పటిది కాదు. చాలా మంది నన్ని విషయంలో ఎగతాళి చేసేవారు గూడాను

''అతనా! వట్టి తిక్క మనిషి మనం చెప్పేది వింటూనే మనల్ని మరిచిపోయి తిక్కపోజుపెట్టేసి వెళ్ళిపోతాడా''వటాని! తోచని సమయాన్ని తోచే విధంగా మల్చుకోడమనే పద్ధతిని 'తిక్క' అంటే నేనేం చేసేది?

కొన్ని రోజుల్లో పుట్టబోయే మా చిరంజీవి వయస్సు ఈ క్షణంలో నాలుగేళ్లు చందమామ మా యింటికో వెల్తారు అవునాండి, ఇది మొదటి భాగం వా డుత్త పెంకి ఘటం వాళ్లమ్మని క్షణం వూపిరి పీల్చుకోనివ్వడు వాళ్లమ్మ దగ్గిర వాడికి చనువెక్కువ ఇరవైనాలుగ్గంటలూ మాటలు కావాలి ముచ్చటపడి ఏదైనా వాడితో చెప్పడానికి ప్రయత్నిస్తే యక్ష ప్రశ్నలు. ప్రాణంతీసి పారేస్తాడు ఈ పోరు పడలేక శ్రీమతి వాడిని నా దగ్గరికి పంపింది ఓవాడు అప్పుడు మా ఇద్దరి మధ్య నడిచిన సంభాషణా క్రమం యిది.

''ఒరేయ్ ఏమిట్రా అల్లరి?'' నేను

''అల్లరికాదు గురూ!'' వాడు.

''ఒరేయ్, ఒరేయ్! నాన్నగార్ని 'గురూ' అన కూడదు''

''మరి నువ్వు ఆ కళ్లజోడు మావయ్యని గురూ అంటావేం?''

''వాడా? వాడు వెధవ గనక''

''గురూ అంటే ఏమిటి?''

''ఇదిగో విన్నావా? వీ డిక్కడ నన్ను తినేస్తున్నాడు''



"లోకం తెలీదు." మా ఆవిడ.

మరి ఒక్కోమాటు మ్మా, కళ్లజోడు మామయ్యా ఇద్దరూ కలిసి ఎవర్నో తిడతారెందుకూ వాడు వెధవకాడా?"

"నీతో నేను వాగలేనురా చిట్టీ! మ్మాటకుమ్మూందు నన్ను నువ్వు అని పిలవకు"

"ఏమని పిలవాలి?"

"డాడీ! అని"

"ఎందుకని"

"నువ్వు మాబ్బాయివి గనక"

"పిలవకపోతే"

"కొడతాను"

"ఎందుకని"

"అబ్బబ్బ చంపేస్తున్నావురా చిట్టీగా"

"నా కివాళ డబ్బు లివ్వలేదు అమ్మ నడిగితే తం దగ్గిర్లేవంది"

"ఇప్పుడు డబ్బుల్తో పనేమిట్రా?"

"కొనుక్కోవాలి."

"ఏమిటి?"

"సిగరెట్టెలు"

"అయ్యబాబోయ్! నిన్ను సిగరెట్లు కాల్చమని ఎవరు చెప్పేర్రా?"

"అమ్మ"

"విన్నావా? వీడిని సిగరెట్లు కాల్చమని సలహా ఇచ్చేవా?"

* * *

"వాడిని చూసైనా ఆ పాడు సిగరెట్లు మానేస్తారండి" మా ఆవిడ పథకం యిది

"సర్లే. నువ్వు నోరుమూసుకో చూడు చిట్టీ నువ్వు సిగరెట్లు కాల్చకూడదు నాన్నా! తప్పు"

"మరి నువ్వు కాల్చకోవచ్చా?"

"నేను పెద్దవాడిని"

"మరి నేను పెద్దయింతర్వాత కాల్చనా?"

—సిగరెట్టు చివరంటా కాలి, వేలిని కాల్చేసింది. దాంతో కలనుంచి బయటపడ్డాను ఛీ. వెధవది, సిగరెట్లు మానేయాలి ఈ దురలవాటు పిల్లలక్కూడా సంక్రమిస్తే అప్పుడేంగావాలి కనుక?

మావాడు పార్థుడిలా కొంచెం అల్లరి, కొంచెం బుద్ధిగా వుంటే చాలు. మా అక్కయ్య వాళ్ళ వాకు ఆడపిల్ల పుడుతుందని జోస్యం చెపుతున్నారు వాళ్లదంతా స్వార్థం మా పిల్లకి పెళ్లిచేసే ప్రయత్నంలో వాళ్లతో కాళ్ల బేరానికి రావాలని వాళ్ల ఉద్దేశం. మా అమ్మ గూడా వాళ్ల జట్టే ఎటు తిరిగీ అన్నయ్య, నాన్నగారూ, నేనూ, మా ఆవిడ, అందర్నీమించి మా వదిన— మా అంటరికోరికా నాకు కొడుకు కావాలనే

నిద్రకి కళ్లు మూతలు పడుతూన్నవేళ మా వాళ్లంతా గుర్తు కొచ్చేరు ఆ రాత్రి కలల్లోనే గడిపేను.

ఆఫీసు కెళ్లడం, అద్దె గదికి రావడం మినహా వేరే వ్యాపకమంటూ లేదు చాలా యాంత్రికంగా ఉన్నదిక్కడ నా వ్యవహారం. సాయంత్రం ఈ వూళ్లో మొట్టమొదటిసారిగా సినిమాకెళ్లేను మా వూళ్లో చూడటం పడని ఇంగ్లీషు సినిమా 'నార్త్ బై నార్త్ వెస్ట్' ఇంటర్వెల్లో ఇక్కడ ఆఫీసులో పనిచేసే మోహనరావ్ కలిశాడు మోహన రావెంట కొత్త మనిషి ఒకతనున్నాడు. పరిచయం

బంధితులు

చేశాడు శర్మట మొన్న నిమధ్య ఒక కథ పత్రికలో రాశాట్ట, నేను చదవలేదుగానీ ఆ కథ చాలా బాగుందని మోహనరావ్ మెచ్చుకున్నాడు. శర్మ మా యిద్దరికీ టీలు తెచ్చేడు.

సినిమా పూర్తయింతర్వాత మోహనరావొక్కడూ నాతోపాటు సెంటర్‌వరకూ వచ్చేడు దార్లో ఆత నన్నాడు

"ఈ శర్మ మీ యింటి ఓనరు గురించే ఆ కథ రాసేడు దానిమీద కొన్ని గొడవలూ వచ్చేయి"

"మా యింటి వోనరుకి ఒక కథ గూడా ఉన్నదా"

"ఆహా మొదటి పెళ్లాముండగానే రెండో పెళ్లాన్ని కట్టుకున్న ఘనుడు మీ రా పని చేయగలరా?"

"నే చేయకపోయినా చాలామంది చాటుగా చేస్తున్నట్టు తెలుసు"

"ఇందులో తిరకాసూ ఏడ్చిందిలేండి మొదటి పెళ్లానికి పిచ్చెత్తిందని ఒక గొప్ప పుకారు పుట్టించి రెండో పెళ్లాన్ని పట్టిగ్గా పెళ్లాడేడు మొదటి పెళ్లాం నిజంగా తనకి పిచ్చెత్తింది కాబోలనిచెప్పి నూతిలో దూకి చచ్చింది"

"నాకీ విషయాలు తెలీవుసుమా?"

"శ్రీధరరావు డబ్బుకోసం ఎంత పనైనా చేసేయగల పురుగు ఉత్తమాయమనిషి కొన్నాళ్లకి మీకూ తెలుస్తుందిలేండి"

మోహనరావ్ వెళ్లిపోయేడు శ్రీధరరావుగురించి ఆలోచనలుమాత్రం నన్ను విడిచిపెట్టలేదు కానీ పూరొచ్చింది ఆఫీసు పనిమీద ఆ పనేదో చక్కబెట్టుకు వెళ్లవలసిన వాడిని అనవసరంగా శ్రీధరరావు గురించి నాకిన్ని ఆలోచన లెందుకు? అని చాలా తడవలనుకున్నానుగానీ, ఆచరణలో ఓడిపోయేను సత్యం అన్నట్టు నేను 'ఫూల్' నేమో!

సత్యం దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది క్షేమ సమాచారం వగైరా మినహాయింపి ఆ ఉత్తరంలో నాక్కావలసిన విషయాలు యివి.

" ఇక్కడ నీకో కథ చెప్తాను దాన్ని నీ గుండెల్లో దాచేసుకో నేను సత్యవతిని ప్రేమించానని చెబితే నమ్మవేమోగాని నేను ప్రేమించిన మాట నిజం అయితే ఆ సత్యవతికి డబ్బు కావాలి హోదాగల ఒక మొగుడు కావాలి

సత్యవతిని చదివించింది సుందర శివరావు! అందుచేత నేను సత్యవతిని గెలుచుకోలేకపోయేను అందుచేత విధవయ్యింది సుందర శివరావుకి గుండెజబ్బుంది, నాలుగేళ్ల క్రితం సుందర శివరావుని ఆ జబ్బు మింగేసింది మొన్నీమధ్యనే సత్యవతి పుట్టింటికి కెళ్ళిపోయిందని తెలిసింది వెళ్లేప్పుడు అత్తవారింట చిన్న సైజు యుద్ధం చేసిందిట అయ్యా! ఇదీ కథ

సత్యవతికి పెళ్లయ్యేంతవరకూ నా ప్రేమని దాచుకున్నార్రా రావ్! ఆమె మొగుడు పోయింతర్వాత ఆమెనే మరిచిపోయాను నీ ఉత్తరం నాకు చాలా గుర్తు చేస్తోంది అందుచేత చదివి దాన్ని చించవతల పారేశాను ఇకముందు సత్యవతి విషయాలు నువ్వు నాకు ఉత్తరాలు రాయక ఇది నా రిక్వెస్టు

సత్యం"

సాయంత్రం గదికి వెళ్లగానే పార్థునిచూసేను. కావాలని చెప్పి నా గదిలోకి పిలిచేను. రెండు చాక్లెట్లు వాడి చేతిలో పెట్టేను వాటిని దూరంగా వుంచి అన్నాడు

"తప్పు నేను తినగూడదు అమ్మ పిన్ని తిడుతుంది"

"ఎందుకనిట?"

"మీ రిచ్చిందేమీ తినగూడదు?"

"ఫర్లేదు తిను మీ అమ్మ పిన్నికి నేను చెబ్తాగాని తిను"

భయంగా తీసుకున్నాడు

"మీ అమ్మగారి పేరేమిటోయ్?"

"సత్యవతమ్మ"

"మరి మీ నాన్నగారి పేరు?"

"తెలుగా"

"పేరేమిటి?"

"సుందరంగారు చాలా మంచివారు మాటిన్నాన్నా మంచివాడె అమ్మ పిన్నికి అమ్మంటే యిష్టంలేదు. నన్ను తిడుతుంది బాబ్జీకి అమ్మ నాన్న ఏమైనతేస్తే దాన్లోని నా కస్సలేం పెట్టదు"

"బాబ్జి ఎవరు?"

"అమ్మ పిన్ని కొడుకు"

"చూడు పార్థూ! మీ అమ్మా, నువ్వూ ఎంచక్కా మీ చిన్నాన్న దగ్గిర కెళ్లి పోకూడదూ?"

"మా అమ్మరాదు"

"ఎందుకుట?"

"మా అమ్మ వాళ్లందర్తో పోట్లాడేసిందిగా. అందుకు"

పక్కవాటాలోంచి 'పార్థూ' అని కేక విని బిరబిరా పార్థుడు మిగిలిన చాకలెట్ నోట్లో వేసుకుని పరపర నమిలి మూతి తుడుచుకుంటూ అన్నాడు

"అమ్మపిన్ని పిలుస్తోంది"

"వెళ్లిరా! అప్పుడప్పుడూ వొస్తుండు"

పార్థుడు వెళ్లిపోయేడు వాడు వెళ్లినవేపు చూస్తూ నించున్నాను నా గది గుమ్మం దగ్గిర. డాబామీద వాళ్లిద్దరూ నావేపూ, పార్థుడివేపూ చూస్తున్నారు ధైర్యంచేసి నే నింకా అక్కడే నించున్నాను డాబామీద నించున్నాయన నన్ను చేత్తో పిలిచేడు వెళ్లేందుకు ముందు సంకోచించేను

రండి మాస్టారు! మీ ముందే మేట్లున్నాయి. రండి"

ధైర్యం చేసుకుని వెళ్లేను నేను మెట్లెక్కుతూండగా, ఆవిడ కిందికి దిగేసింది ఆయనొక్కడే డాబామీద ఉన్నాడు నన్ను సాదరంగా ఆహ్వానించేడు. తన ముందున్న పేము కుర్చీ చూపించాడు. కూర్చున్నాను ఆతనవరకూ వెలుగుతోన్న ట్రాన్సిస్టర్ని ఆపచేసి పక్కగా పెట్టి అన్నాడు

"నా పేరు ముకుందరావు పోస్టల్ డిపార్టుమెంటులో పనిచేస్తున్నాను"

నన్ను నేను పరిచయం చేసుకున్నాను.

"మీకు వీళ్లందర్తో ముందు పరిచయముందా?"

"వాళ్ళకి నాన్నగారు నాకెంచెం తెలుసు. మీరంతా కలిసి వున్నారు"

"అలా చెప్పండి సుందరరావు నాకు దూర

బ్బలక్షవు. మొన్న మీరూ విన్నారుగా ఆ కామా ఝమ్మగారు మమ్మల్ని ఎంతలేసి మాటలన్నారో. మాకు పిల్లలు లేరంటే అది మా ఖర్మ! కానీ, పిల్లల్ని పిల్లలుగా చూచే గుణం మాకుంది కడుపుకి కంటేమాత్రం రాక్షసత్వం మంచిదా?''

ముకుందరావు ఇచ్చిన సిగరెట్టు ముట్టించు కుంటూ మవునం వహించేను

''వీళ్లందరి కథ చెప్పాలని నాకేమాత్రంలేదు అవుతె మీకూ పార్థుడంటే యిష్టం గనక వాళ్ల కథ చెప్తాను చెప్పేదాండి?''

''చెప్పండి''

''సుందర శివరావు అంతస్తేమిటో మీకూ తెలు సనుకుంటాను వాళ్లింట్లో బంగారం భోంచేస్తా రన్నా అతిశయోక్తికాదేమో అలాంటియింట పుట్టిన పార్థుడు యిక్కడింత హీనంగా బతుకు తూంటే మనసున్న మనిషెవ్వడూ సహించలేడు. అంతమాత్రంచేత వాళ్ల సొంత విషయాల్లో జోక్యం కల్పించుకోడమూ మంచిదికాదనుకోండి కానీ, జాలనేది వుంటుందికదా! ఇది ఆ కామా క్షమ్మగారికి గిట్టదు ఆవిడమాట శ్రీధరరావుకి వేదవాక్కు''

ఇంకా ఏం చెప్పేవాడో తెలీదుగాని మధ్యలో నేనో ప్రశ్న వేశాను

''అవునూ సత్యవతి వాళ్లత్తమామల్తో పోట్లాడి ఒచ్చేసిందిటగా ఇక్కడికొచ్చి యీ లేని తనాన్ని భరాయించడానికేనా వాళ్లతో పోట్లాడింది?''

నా ప్రశ్నకి ముకుందరావు నొచ్చుకున్నట్టు గమనించేను

''అందుచేతనే మిమ్మల్ని పిలిచేను రావుగారూ! మీకు పూర్తి కథ తెలీదు మీకేకాదు. చాలామందికీ కిటుకు తెలీదు సుందర శివరావు పోవడంతో సత్య వతి స్వర్గాన్నే పోగొట్టుకుంది కాదనను కానీ అతను పోవడం కామాక్షమ్మ, శ్రీధరరావులకి అన్ని విధాలా మంచిది ఈరోజుల్లో డబ్బుముందు కూతురి సౌభాగ్యం, కూతురి కలల విలువెంత? డబ్బు మనుషులు వీళ్లిద్దరూను ఎంతకి తెగించక పోతే చెట్టంత కూతురు ఇంట్లో ఉండగా, కట్టు కున్నభార్య నోరుమూసి రెండోపెళ్లి చేసుకుంటాడా? సత్యవతికి అత్తవారింట్లో స్థానం లేదని వాదించేడు 'తండ్రిమీద భక్తి గౌరవముంటే నాతో వచ్చెయ' మని సత్యవతిని ఆజ్ఞాపించేడు స్వర్గాన్నే పోగొట్టు కున్న అభాగ్యురాలికి యీ లోకంలోగానీ, యీ లౌక్యం తోగాని పనేమిటి తండ్రిమాట కాదనలేక సరే నన్నది ఇక్కడ్నుంచే అసలైన గారడీ ప్రారం భించేడు శ్రీధరరావు కూతుర్ని ఇంటికి తెచ్చు కుంటూ వాళ్ల ఆస్తిలో భాగం అడిగేడు సత్య వతిని, ఈ పార్థుడ్ని కనిపెట్టుకు నుండమని చెప్పి అతను అడిగిన 'భాగం' పంచి యిచ్చారువాళ్లు ఆ 'భాగం' తాలూకు రాబడితో కులుకుతున్నాడీ శ్రీధరరావు తండ్రి పథకం కూతురికి తెలీకకాదు అస్తమానూ జీవచ్ఛవంలా బతికే తనకి లౌక్యంతో పనేమిటనే నిర్ణయాని కొచ్చేసింది సత్యవతి దేవుడు తన సౌభాగ్యాన్ని పాడుచేసినందుకు బాధపడుతుందే గానీ, పార్థుడి భవిష్యత్తు గురించి కించిత్తైనా ఆలో చించదు అందుకే పార్థుడంటే మాకు జాలి మా చాతనయ్యేదేమిలేదని ఒప్పుకుంటాం అయితే పొరుగున వున్న వాళ్లం గనక పార్థుడి క్షేమాన్ని ఎప్పటికప్పుడు వాళ్ల చిన్నాన్న వాళ్లకి తెలిజేసే బాధ్యతని మేం తీసుకున్నాం అందుకే మేమంటే కామాక్షమ్మకీ, శ్రీధరరావుకీ కడుపుమంట''

ఆయన చెప్పిందంతా విని ఆశ్చర్యపోవడం నా వంతయింది శ్రీధరరావు గురించి కథ రాసినశర్మ గుర్తుకొచ్చేడు శ్రీధరరావు కథ అతని రెండోపెళ్లితో ఆగిపోలేదు రెండో భాగం మహా ఘోరంగావుంది ఈ భాగం గూడా శర్మ కథగా రాస్తే ఎంత బాగుం టుంది?

ముకుందరావు భార్య కాఫీ తీసుకొచ్చింది

''తీసుకోండి'' అన్నాడు ముకుందరావు ఆవిడ మరో కుర్చీలో కూర్చుంది ఆవిడముందు కొంచెం యిబ్బందిగా కాఫీ తాగవలసి ఒచ్చింది ముకుంద రావుకి మనుషుల్ని చదవడం తెలుసునేమో—ఖచ్చితంగా అనేశాను

''మీరు బిడియస్థుల్లా ఉన్నారు''

నవ్వేసి వూరుకున్నాను

ముకుందరావు భార్య ట్రాన్సిస్టరు చేతుల్లోకి తీసుకున్నది ట్యూన్ చేసింది

''మా చిన్ని కృష్ణుని మాటలు
మరువరాని తేనె తేటలు
మా పూర్వ పుణ్యాల మూటలు
మమ్ము దరిచేర్చు తియ్యని బాటలు''

ఉలిక్కిపడ్డాను సర్దుకోడం కొంచెం కష్ట మయ్యింది వాళ్లిద్దరిదగ్గిరా సెలవు పుచ్చుకుని గబ గబా డాబా దిగి వచ్చేశాను

* * *

పార్థుడివాళ్లకథ విన్నతర్వాత నాలో గొప్ప మార్పు ఒచ్చేస్తున్నట్టు గమనిస్తున్నాను పిచ్చి ఆలోచనలు లక్షలకొద్దీ నన్ను పాడు చేస్తున్నాయి ప్రతిదీ వెలితిగా కనుపిస్తోంది మనసంతా ఒక పెద్ద గంద్రగోళంగా తయారవుతోంది ఇక్కడ నాకు తెలిసిన పార్థుడి కథ యావత్తూ శ్రీమతికి ఉత్త రంలో రాసేను ఈ కథతో నా కెలాంటి సంబంధ మున్నదో మాత్రం స్పష్టంగా వ్రాయలేకపోయేను ఈ ఉత్తరానికి శ్రీమతి జవాబు రాసింది

''మీ మనసు నాకు తెలుసు ప్రతి అనవసరమైన విషయానికి ఖంగారు పడిపోతుంటారు ప్రపంచంలో జరిగే దారుణాలన్నీ మీరేం భరించనక్కర్లేదు మీ ప్రాసన పార్థుళ్లు ఈభూమ్మీద చాలా మందివున్నారు అంతమాత్రాన వాళ్లందర్నీచూచి బాధపడిపోవడమేమైనా బాగుంటుందా? మీ పెద్ద ఉత్తరం చదివింతర్వాత నాకూ భయంగావుంది అలాటిచోట మీరు ఒంటరిగా వుండకూడదసలు శెలవుపెట్టి వొచ్చేయండిఎంచక్కా ఈవూళ్లో సినిమాలు చూడండి అన్నట్టు ఇవాళ పేపర్ల కుర్రాడు సినిమాకాగితమొకటి ఇంట్లోపారేసి వెళ్లాడు మీ అభిమాన నటీమణి సోఫియా నటిం చిన'ది డిజైర్ అండర్‌ది ఎల్మ్స్' ఆడుతోందిట లోగడ మీరీసినిమాని మెచ్చుకున్నారుగదూ తెలుగు సారంగధర జ్ఞాపకానికొస్తుందని గూడా అన్నారు ఈసినిమా నాలుగు రోజులేనట — అనుగో అప్పుడే పసిగట్టేశారుకదూ— అవును నా మనసు మిమ్మల్ని చూడాలని కోరుతుందన్నమాట నిజమేగానీ మీరు మెచ్చుకున్న సినిమా మీరు చూడ కుండా వుండటం నాకు నచ్చడంలేదుమరి తర్వాత మీయిష్టం ముఖ్యంగా—అనవసరమైన విషయా ల్లో జోక్యం చేసుకునిమీరేం సిద్ధార్థులు కానక్కర్లేదని నామనవి నాఆరోగ్యం గురించి మీరేంఖం గారు పడనవసరంలేదు మా అన్నయ్య డాక్టరన్న విషయం గుర్తుంచుకోండి. వాడు మిమ్మల్ని యాగీచేస్తున్నాడు కనక అనవసరంగా ఖంగారు పడకండి ముందుమీ ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడు కోండి నోలేట్‌నెట్సు ప్లీజ్''

ఉత్తరం చదివేసి నేనేం బాధపడలేదుగానీ, న్నెవరూ అర్థంచేసుకోడం లేదేమోననిపించింది. సిద్ధార్థుడిలాటి సున్నితమైన హృదయం నాదని నేనేంచెప్పడంలేదు నాలాగా నాభార్యగూడా పరాయి వాళ్ల అసహాయస్థితికి సానుభూతి చూపడం కాదనీ చిగురించేందను నాచుట్టూ వున్నజనం నాలాగ వుండాలనే సిద్ధాంతాన్ని నేను మెచ్చుకోను. కానీ నామనసు నర్థం చేసుకో లేక సలహాలు చెప్పే వ్యక్తుల్ని నేను హర్షించలేను

కొంచెం ఆలోచించి చూస్తే నేనీకథలో అన వసరంగా చోటు చేసుకుంటున్నానేమో ననిగూడా అనిపించింది పార్థుడూ, సత్యవతులూ నాకు నాకు సంబంధమేటసలు?

—చాలారోజులు కేవలం ఆఫీసుపనిమీదనే మనసు నిలుపుకో గలిగేను కానీ, ఒనాటి సాయంత్రం పార్థుడిమూలంగానే మళ్లా సిద్ధార్థుడినయ్యాను అయితే ఈసారి యావత్తూ పార్థుడి మీద తోసేయడమూ పొరపాటే. నాఅంతరాంతరాల్లో సుళ్లు తిరుగుతున్న అనుభూతి నోథునాక్క యడం నాచేత కాదు

ఆ సాయంత్రం పార్థుడు నాగది కొచ్చాడు. వాడిచేతిలో ఆల్బమ్ వుంది దన్ని నాకిచ్చేడు.


''చూడండి మానాన్నారూ, అమ్మా అందరూ వున్నారు'' అన్నాడు

కుతూహలం కొద్దీ ఆల్బమ్ తెరిచి చూసేను. భయంవేసింది నిజంగానే భయపడిపోయేను సుందర శివరావూ, సత్యవతి భార్యాభర్తలు వాళ్ల అనురాగానికి హద్దుల్లేవని ఆల్బమ్ చెప్పింది వాళ్ల ఫోటోలు చూస్తుంటే నాకళ్లల్లో నీళ్లూ తిరి గేయి ఆల్బమ్ పార్థుడి చేతిలో పెట్టి,రెండు పప్పరమెంట్లుయిచ్చి నాగదినుంచి పంపేశాను.

అదృష్టవంతుల భాగ్యంతో పోలిక చేసుకున్న వాడు మనసెంత తేలికపడుతుందో, దురదృష్టవంతుల జీవితాల తాలూకు నీడల్ని నాలోవూహించుకుంటే అంత కలత పడిపోతాను ఈరెండోదే జరిగిం దప్పుడు. పార్థుడు తెచ్చిన ఆల్బమ్ నాపెళ్లినాటి కొత్తరోజుల్ని గుర్తు చేసింది సుందరశివరావుని నాతో పోల్చిచూచుకుని తల్లడిల్లిపోయేను. రేపొద్దున్న చావనేది చెప్పి ఒచ్చే యోగంకాదు బతుకికీ, చావుకీ మధ్య దూరం చాలా తక్కువ చావుని తలుచు కుంటూ కూర్చుంటే క్షణ క్షణమూ భయపడ వలసిన అవసరం ఎంతైనా వుంటుంది

సుందర శివరావుకి కలిగిన దుస్థితి నాకూ సంభవిస్తే?

ఆరోజురాత్రి భోజనం చేయలేదు ఈ విష యమై శ్రీమతికి ఉత్తరం రాసివుంచాను. చదివి మరిరెండు సలహాలు చెప్పించుకోగల అవకాశం కోరి మళ్లా యివ్వడం నచ్చలేదు అసలీ గదినుంచి దూరంగా ఎక్కడికైనా వెళ్లిపోదామనుకున్నాను.



MONARCH Talc is created exclusively for you

It keeps you cool, clean, fresh all day, acts as a deodorant too! Prepare for a hectic day with a generous sprinkling of MONARCH Talc. Its discreet, rugged fragrance will make you feel more masculine than ever! ■ Use MONARCH Talc regularly after bath, shower or swim.

J.K. Helene Curtis

SOLE DISTRIBUTORS. SPENCER & Co, LTD.

నా చాదస్తం నాలోనే దాచుకోవడం మంచిదని వూరుకున్నారు.

ఏది ఏమైనా పార్థుడితో యిక మాటాడ రాదని నిర్ణయించుకున్నను.

ఖర్మకాపోతే, ఈ నిర్ణయం నే నెలా ఆచరించ గలను? మునుపెప్పుడో పార్థుడికి నే నిచ్చిన చనువుని పురస్కరించుకొని వాడు నాకు తరచూ కనిపిస్తూనే వున్నాడు నా ఆలోచనలన్నీ వాడికి తెలిసాయేమో, నా బలహీనతని కనిపెట్టి నాకు పిచ్చెత్తించగల సత్తా వున్నట్టు భయపెట్టేస్తున్నాడు. వాడిని చూచిన ప్రతిసారి ఏవో దుశ్శంకలు కలుగుతూనే వున్నాయి

ఓనాడు, నే నాఫీసునుంచి గది కొస్తున్నవేళ నా వెనగ్గా రిక్షా ఆగివుండటం గమనించేను వెనక్కి తిరిగి చూసేను పార్థుడు కొత్త బట్టల్తో కళకళలాడుతూ కనుపించేడు వాడిపక్కన మరో ఖరీదైన మనిషి కూర్చున్నాడు అతను దర్జాగా సిగరెట్టు కాలుస్తున్నాడు అతన్ని నేను వెంటనే గుర్తు పట్టలేదుగానీ, కొంచెం సేపటికి అనగలిగేను.

"లక్ష్మీపతిగదూ!"

అతను తలూపేడు.

"మా చిన్నాన్న. మా వూర్నుంచి ఒచ్చేడు" అన్నాడు పార్థుడు.

"ఇక్కడే వచ్చేస్తున్నారా?" అడిగేడు లక్ష్మీపతి

"కొన్నాళ్ళుపెటుండాలి. తర్వాత మన వూరే!"

మావాడు మీకు బాగా తెలుసులావుందే"

"నా ఫ్రండు" అన్నా న్నవుతూ

పార్థుడు రిక్షాలోంచి గెంతి ఇంట్లోకి పారిపోయేడు. తర్వాత రెండు రోజులూ పార్థుడు నాకు కనిపించలేదు. వాళ్ల చిన్నాన్నతో వాడి షికార్లూ, సినిమాల సందడిలో నే నెందుకు గుర్తుంటాను?

* * *

తెల్లవారుతూండగా ఓ చిత్రమైన కలవచ్చింది. తెల్లగా బొద్దుగావున్న పాపాయి, అందమైన ఆ పెద్ద కళ్లల్లో వెలుతురు నింపుకుని తన రెండు చేతులూ చాచి నా మీదకి గెంతే సన్నివేశం మనోహరంగా ఉండటంతో నిద్రలోంచి లేచి కూచున్నాను తర్వాత మళ్లా నిద్ర పట్టనేలేదు లైటువేసి తలదిండుపై మోచేతులానించి గోడవేపు చూసేను. నగ్నంగా, అందంగా, బోసినవ్వులవల్ల సగానికి మూతపడిన చిలిపి కళ్లతో కేలెండరు పాపాయి కనిపించేడు. నేనూ పక పకా నవ్వేసి తలదిండుని మరింత దగ్గిరిగా లాక్కుని పాట పాడుకున్నాను మెల్లిగా—

'మా చిన్నికృష్ణుని మాటలు
మరువరాని తేనె తేటలు ...'

నా కళ్లు నీటితో నిండిపోవడం గమనించేను పార్థుడి స్థితి గుర్తుకు రావడంతో అలాగే, పిచ్చిగా చూస్తూండి పోయేను

కలలు నిజమవుతాయన్నది నే నొక్కణ్ణీ చెప్ప వలసిన మాటకాదు. ఆ ఉదయం ఆఫీసుకెళ్లి కూర్చున్న తర్వాత వైరు నా చేతి కందింది లేచి నిలబడి గట్టిగా కేక పెట్టాలనిపించింది

"అయ్యో! మాస్టారూ! నాకు కొడుకు పుట్టేడండీ!"

బంధితులు

సీట్లో నా అవస్థని చూచి ఆ సెక్షను సూపర్నెంటు గబగబా నా దగ్గిరి కొచ్చేడు. వైరు లాక్కుని చదివేడు. ఆనక నాచేతిని నొక్కుతూ 'కంగ్రాచ్యులేషన్స్' అన్నాడు.

శెలవుపెట్టి అటునుంచి ఆటే మావూరి బస్సెక్కాను. బస్సు మెమ్మదిగా నడుస్తుందని పించింది. అప్పుడు నేననుకున్నాను "సొంతంగా ప్రతి మనిషికీ ఒక విమానం వుండితీరా"లని సాయంత్రాని క్కాబోలు మా వూరి పొలిమేరలు కనుపించేయి. పెద్ద బజార్లో బస్సు దిగి ఇన్నిపళ్లూ, పువ్వులూ, పీటుస్సా వగైరా కొనుక్కుని ఇల్లు చేరుకున్నాను.

మా చెల్లి కొడుకు నన్ను చూస్తూనే గట్టిగా అరిచేడు—

"మలే! నీకు బావ పుత్తాలు"

ఈ అల్లరి వెధవకి నావి వరసలు తెలీవు. నాకు బావ పుట్టడమేమిటి?

అన్నయ్య వదినతో మెల్లిగా మాట్లాడుతే నాకు వినపించదనుకున్నాడు కాబోలు— నావసలే పాము చెవులు.

"పిడిని వున్నపళంగా రమ్మని నేనేం వైరివ్వ లేదోయ్! మగ పిల్లాడు, తల్లీ, బిడ్డా క్షేమమూ ఎవటానిచ్చేను. పూరికే అన్నారా— పుత్రోత్సాహము తండ్రి కన్పుప్పి! ఏమంటావ్?"

"చాల్లే.. మీరూరుకోండి. ప్రతిదానికీ పురాణం చెప్తారు!"

స్నానంచేసి హాస్పిటల్‌కి వెళ్లేను. నిండుగా నవ్వుతూ కళ్లతో ఆహ్వానించింది శ్రీమతి ఆకళ్లు తృప్తితో మెరుస్తున్నాయి. ఆమెలో ఏదో 'కొత్తదనం' కనుపిస్తోంది మంచం పక్కగావెళ్లి నించున్నాను.

"బాబుని చూడొచ్చా?"

"రెండు రోజులుంటారుగా?"

"ఇప్పుడైతే ఏం?"

"ఏం ఫర్లేదు. మంచి నక్షత్రంలోనే పుట్టేడు"

"ఊ. ఎవరి పోలికట?"


"చెప్పుకోండి చూద్దాం."

"ఉహూ."

"చాలావరకు నేనే!"

"వెరిగుడ్. అందగాడేనన్నమాట. థేంక్యూ సీతా, థేంక్యూ".

"గట్టిగా అరవకండి. ఎవరైనా వింటారు.



అది సరేగాని, బొత్తిగా అంత చిక్కైపోయారేమి టండీ! ఆ వూరి నీళ్లు పళ్లేదేమిటి? లేక మీ పార్థుడి గురించి బెంగా?"

పార్థుడు! సీతతో మాటాడేందుకు నోరు పెగ ల్లేదు చాలా సేపు సీత ఒక్కర్తే మాటాడింది. మళ్లా రేపొస్తానని చెప్పి అక్కడ్నుంచి కదిలొచ్చే శాను వెళ్లిపోయేముందు సీత అన్నది,

"బాబుని చూడరూ?"

మనసంతా వికా వికలైపోయింది ఈ పార్థు డనబడే ఒకా నొక అమాయకపు పిల్లవాడు గుర్తొ చ్చిన క్షణం నే నెంతో భయపడిపోతున్నాను. భగవంతుడా! నేను చాలా మంచివాడిని మంచివాళ్లకి నువ్వు కీడు చేయనని తెలుసు నన్ను బతకనివ్వు మా చిరంజీవి కోసం నన్ను బతకనివ్వు

ఎంతో పరిచయమున్న మా వూరి రోడ్డుమీద పరాకుగా నడుస్తున్న నన్ను చూచిన మా వూరిజనం నాకు పిచ్చెత్తిందని అనుకున్నా ఆశ్చర్యపడక్క ర్లేదు

బాగా రద్దీగా వున్నచోట నన్నెవరో పేరుపెట్టి పిలిచేరు ఆగిపోయి వెనక్కి తిరిగి చూసేను. రోడ్డు పక్కన లక్ష్మీపతి సిగరెట్టు కాలుస్తూ నించు న్నాడు. అతనివేపు నడిచేను.

"ఎప్పుడొచ్చేరు?"

చెప్పేను.

"ఇక్కడున్నాళ్లుంటారేమిటి?"

"రే పెళ్లిపోతున్నాను. ఈ నెలాఖర్లో ఒచ్చే స్తాను గూడా!"

"రండి! ఓసారి మా యింటికెళ్లి ఒద్దాం"

అతనొస్తే వాళ్లింటికి వెళ్ళాలనిపించింది అతన్ని అనుసరించేను పది గజాల దూరంలో వాళ్లకారొకటి ఆగివుంది. తలుపుతీసి ఎక్కమన్నాడు కారెక్కాను. అతను స్టీరింగ్ దగ్గిర కూచుని కారుని స్టార్టు చేసి అన్నాడు,

"మా పార్థు డెలా వున్నాడు?"

"క్షేమం"

అతనింకేం మాటాడలేదు. కారు బాణంలా దూసుకుపోయింది. లక్ష్మీపతి వాళ్లింటి దగ్గి రాగింది. (అందమైన ఒక భవన విశేషాన్ని ఇల్లని చెప్పడం పొరపాటే! లక్ష్మీపతి విసురుగా నడి చేడు. నేను బెరుగ్గా, మెల్లిగా అతన్ని అనుసరిం చేను. హాల్లో కూచున్న నలుగురూ మమ్మల్నిచూచి లేచి నించున్నారు. గుమ్మందగ్గిరే ఆగిపోయి గోడలి వేపు చూస్తుండిపోయేను. లోపలి లక్ష్మీపతి మాటలు వినిపించేయి.

"నేను చెప్పేను—రావ్‌గారని— వారొచ్చేరు."

క్షణమాగి నన్ను పేరుతో పిలిచేడు లోపలికి వెళ్లేను. పేరు పేరునా ఆ నలుగుర్నీ నాకు పరి చయం చేశాడు. లక్ష్మీపతి తల్లి తండ్రులూ. అతని భార్య, అతని చెల్లెలూను నమస్కారంచేసి నించున్నానేతప్ప వాళ్ల మొహాల్లోకి చూచేంత చొరవ లేకపోయింది లక్ష్మీపతి భార్య కాఫీలు పట్టుకొచ్చేంతవరకూ హాల్లో మిగిలిపోయిన మా మధ్య కేవలం పార్థుడి గురించే సంభాషణ జరి గింది! వాడి ఆరోగ్యం, వాడి చదువు, వాడి అల్ల రీను. నే నక్కడ చూచిన నిజాన్ని ఈ మనుషుల దగ్గిర తప్పనిసరిగా దాచవలసిన పరిస్థితి ఎంత

-దారుణమైనదో నాకొక్కడికే తెలుసునన్నట్లు. కాని గానీ, లక్ష్మీపతి నాన్నగారు నన్ను పసిగట్టిన వైనం విని అల్లాడిపోయేను ఈ యింటికి నే వెండుకొచ్చేనా అని బాధపడిపోయేను ఆయన అన్నదీ కొద్ది మాటలే—

"నీ మంచితనాన్ని నేనూ మెచ్చుకుంటాను కానీ రావ్! మా పార్థుడి దినచర్య నాకు తెలుసు. శివుడు లేడు. రోజనస్తమానం పుస్తకాలు దిగులో నేను బతికి ఉన్నాను. పార్థుడి భవిష్యత్తు ఏమని రాసి పెట్టివుందో గాని శివుడు పోవడం సామాన్యమైన విషయం కాదు నాయనా!"

లక్ష్మీపతి భార్య ఆవేళకి కాఫీ పట్టుకురాకపోతే ఆయన మాటల్తో చచ్చి వూరుకుండును.

ఆ ఇంటినుంచి బయటపడ్డాను లక్ష్మీపతి నన్ను వెంబడించేడు. నన్ను కారులో తీసుకెడతా అన్నాడు

"రండి! కాసేపు మా తోటలో కూచుని వెళ్లిపోదాం"

కార్లో కూచున్న తర్వాత చూసేను మా వెనక సీట్లో లక్ష్మీపతి చెల్లెలు సరోజ వున్నది ఇబ్బందిలో యిరుక్కుంటున్నానేమోననిపించింది

రెండు మైళ్ల దూరంలో వాళ్ల తోట వున్నది ఆతోట దగ్గిర కారాపేడు లక్ష్మీపతి తోటలోకి అడుగు పెడుతున్నప్పుడు, పూర్వం సుందర శివరావు మా కేర్పాటు చేసిన పార్టీ గుర్తుకొచ్చింది ఒక్కవుగా పడిపోను

మా కెదురుగా ఒక చిన్న, అందమైన డాబా ఒకటున్నది. దానిమీద బంగారు రంగులో 'సత్య నివాస్' అని రాసున్నది ఆ డాబాని చూస్తూ ఆగిపోయేను లక్ష్మీపతి ఆగలేదు

"ఎవరికోసం అన్నయ్య దీన్ని కట్టించేడు" అన్నది సరోజ

తలొంచుకున్నాను. ఆ సమయానికి సత్యవతిని ప్రేమించిన మా సత్యం గుర్తుకొచ్చేడు

"నాకు బాగా గుర్తు! ఆ సాయంత్రం వదిన పాట పాడింది ఆమె చాలా చక్కగా పాడుతుంది మేమంతా కూడా అప్పుడు అక్కడే ఉన్నాం. పాట మధ్యలో అన్నయ్య బాధగా వెనక్కి ఒరిగేడు. వదిన పాట ఆపేసింది మేమందరం ఆత్రంగా అన్నయ్య దగ్గిర చేరేము మా అందరివేపూ అన్నయ్య భయంగా చూసేడు అన్నయ్యలా చూడటం అదే మొదటిసారి అంతే రావ్‌గారూ! మరింక అన్నయ్య లేడు" సరోజ కనుకొలకుల్లో నీళ్లు నిలిచేయి

"మీరు ఏడుస్తున్నారు" హెచ్చరించేను ఓదార్చే నేర్పు లేక.

సరోజ పవిట చెంగుతో కళ్లొత్తుకుని 'రండి వెడదాం' అన్నది

మే మిద్దరం డాబా దగ్గిరకెళ్లేను. హాల్లో నేను కుర్చీలో కూర్చున్న లక్ష్మీపతి నా రాకని గమనించలేదు కాబోలు— అతని చూపు నా మొహం చెట్లమీదుగా అక్కడెక్కడో ఒరిగిపోయింది ఆకాశపు టంచుమీద వున్నది. అక్కడున్న కుర్చీల్లో మే మిద్దరం కూర్చున్నాం క్షణం గడిచిన తర్వాత లక్ష్మీపతి అన్నాడు

"సత్యంలాంటి అన్నయ్య, పోయాడన్న దిగులుతోపాటు శ్రీధరరావుగారి దౌర్భాగ్యం మా పార్థుణ్ణి నాకు దూరం చేసింది రావ్‌గారూ! మీరో సాయం చేయగలరా?"

నే తలనిటు చూసేను.

"మా కళ్లముందు మా పార్థుడు తిరుగుతూంటే వాడిలో మా అన్నయ్యని చూచుకుంటూ కొంత బాధనైనా మరిచిపోగలం మాకు వాడు కావాలి ఆ యింటినుంచి మా వదినా, పార్థుడూ ఇద్దరిక్కడి కొచ్చేయాలి. అందుకేదైనా మార్గముంటే చెబుతారా?"

నేనేం చెప్పగలను? నిజమే— పార్థుడిక్కడి కొచ్చేస్తే, కేవలం బంగారం భోంచేయవచ్చు పార్థుడి అక్కడి దుస్థితికి పరాయివాడిని నేనూ బాధపడిపోతున్నాను.

కానీ, నేను లక్ష్మీపతికి ఏ మార్గమూ బోధించలేదు బాగా చీకటిపడుతూన్నవేళ మేం ముగ్గురం ఆ తోటనుంచి బయటపడ్డాం

*　　　*　　　*

సెలవు పూర్తి కాకుండానే నే నా వూరు వెళ్లేందుకు నిశ్చయించుకున్నాను ఈ నిర్ణయానికి మా వాళ్లంతా ఆశ్చర్యపోయేరు వదిన మాత్రం నన్ను అడిగింది కూడాను

"ఏమిటయ్యా! ఏమిటింత నువ్వు మెచ్చుకుంటూన్న నీ సొంత వూరొదిలి వెళ్లిపోవడమే పైగా, పనసపండులాంటి మీ చిరంజీవిలో రెండు రోజులు గడపకుండానే వెళ్లిపోతావా? ఏమిటి చోద్యం. బడాయి పోవద్దు మీ ఆవిడేమైనా అంటే నే చెబ్తాను. సరేనా?"

నే నెవరిమాటా విన్లేదు నా మనసు పిళ్లెవరికీ తెలీదు నా కెందుకో భయంగా వున్నది ఈ జీవితం, ఈ సంసారం, పిల్లలూ, బాంధవ్యాలూ ఇవన్నీ తలుచుకొని ఘడియలేదు సుందర శివరావు, సత్యవతీ, పార్థుడూ— వీళ్లల్లో ఎవరు గుర్తుకొచ్చినా బ్రతుకుపట్ల వైరాగ్యం కలిగే ప్రమాదం జరగొచ్చని భయంగానూవుంది పిచ్చెత్తుతూన్నట్టుంది మొండిగా, మావాళ్ల ముచ్చటని కూడా గమనించకుండా మా వూరొదిలి వెళ్లిపోయేను.

ఆఫీసు బృందానికి, నేను సెలవు రద్దు చేసుకోడంలోని తిరకాసు అర్థమైందికాదు.

బాగా పొద్దు పోయేటంతవరకూ, ఉదయం తొమ్మిది గంటలకు లేచి ఆఫీసుకెళ్లే కార్యక్రమం వారం రోజులగ్గాని అలవాటు కాలేదు. కావాలని చెప్పి పార్థుడి విషయం మరిచిపోవడానికి ప్రయత్నించడం ప్రారంభించేను.

నే నొచ్చిన ఆఫీసు పని చివర్లో పడింది. రెండు రోజుల్లో ఈ వూరు ఒదిలి వెళ్ళవలసివుంటుంది. అనగా— దౌర్భాగ్యుడైన పార్థుడిని ఒదిలి, నా గూట్లో నేను చేరుకుంటూన్న మాట నావూళ్లో నా స్నేహితులతో, సరదాలతో కలిసి పోతానన్న మాట

ఆరోజు పెందరాళే యింటికొచ్చేను. నా గది గుమ్మంముందు పార్థుడు కూర్చున్నాడు. వాడిని చూస్తూ గతుక్కుమన్నాను. నేను తలుపు తాళం తీస్తూండగా అడిగేడు

"మీ రస్సలు కనిపించడమే లేదు."

"అవునోయ్ ఆఫీసుపని అలా తగులడింది మరి!"

"మా అమ్మకి జ్వరం వొచ్చి నయమయింది."

"అలాగా"

"అప్పుడు నేను మా వూరెళ్లిపోదామంటే అమ్మ ఏడ్చింది"

పార్థుణ్ణి అర్థం చేసుకున్నాను. చొక్కా విప్పుతూ అన్నాను,


"నేనీమధ్య మన వూరెళ్లి మీ తాతయ్య వాళ్లింటికి వెళ్లి ఒచ్చేను తెలుసా? మీ చిన్నాన్న, మీ బామ్మ అందరూ నిన్నడిగేమని చెప్పమన్నారు."

"మరి మరి మా సరోజత్తయ్యా!"

"ఆహా ఆ అమ్మాయి కూడా అడిగింది."

"మరి మా శాంతి పిన్ని"

"ఆవిడ కూడాను"



"రంగయ్య?
"అత నెవరు?"
"మీకు తెలీదా? మా తోటమాలి!"
"అవునవును అతనూ అడిగేనని చెప్పమన్నాడు"
"బలే. అయితే మీరు అందర్నీ చూసేరన్న మాట."

వీడికేం చెప్పాలో తోచిందికాదు. కాళ్లు కడుక్కునేందుకు దొడ్లోకి వెళ్లేను. బాల్చీతో నీళ్లు తోడి కాళ్లు కడుక్కుంటూండగా నా వెనకే నించున్న పార్థుడు అడిగేడు.

"మళ్లా ఎప్పుడు వెడతారు'."
"ఎల్లుండి ఉదయం ఆరు గంటలకి. మరింక ఇటు రాను."
"ఎప్పుడూ?"
"వూహూ"

తల దువ్వుకుంటూ అద్దంలో పార్థుడినిచూసేను. చొక్కా చివర్తో కళ్లొత్తుకుంటున్నాడు వాడు. జాలి కలిగింది కించిత్తు కోపమూ కలిగింది. అప్పటి కప్పుడే నే వో కథ అల్లి చెప్పేను. (ఈ తప్పు నాదే. అయినాసరే, వాడి కర్థమయ్యేలా, కథని తయారు చేసి చాలా వోపిగ్గా చెప్పేను.)

"విను పార్థా! నీలాగే నేనూ చిన్నప్పుడు మా అమ్మమ్మగారింట్లో ఉండేవాడివి. వాళ్లత్తా రాక్షసులు. రోజస్తమానం నన్నూ, మా అమ్మనీ తిట్టేస్తూండేవారు. నాకేమో చెడ్డ బాధగా వుండేది. మా బామ్మగారి వూరెళ్లిపోతే మా చిన్నాన్న, మా అత్తయ్యా వాళ్లంతో మంచి వాళ్లు కనక నన్ను నెత్తిమీద పెట్టుకు తిరుగుతారు. నాకు వాళ్ళ బోల్డు కొని పెడతారు"

"నిజం. మా పరోజత్తయ్యచాలా మంచిదండి."

బంధితులు

"నన్ను చెప్పనివ్వు మరి. అయ్యిందా—అప్పుడు మా అమ్మ నడిగేను, మనం మన బామ్మ వాళ్ళూరు వెళ్లిపోదామని. అమ్మరానంది. అప్పుడు నేనేమి చేశానో తెలుసా ఒక రోజున మా బామ్మ వాళ్ళూరి మనిషి కనిపిస్తే అతన్తోపాటు మా బామ్మ వాళ్ళూరుకి పారిపోయేను."

"పారిపోయేరా? మీ కప్పుడు భయం వేయలేదూ?"

"వూహూ—మన కెందుకూ భయం? మా బామ్మ వాళ్ళూరి మనిషి చాలా పెద్ద వాడుగా. అంచేత అతన్తో కలిసి వెళ్లిపోయేను."

"బలే. ... బలే. బాగుంది. తర్వాత?"

"తర్వాత ఏమైందంటే? నేను పారిపోయిన విషయం మా అమ్మకి తెలిసి, నేను లేకపోతే తనకి తోచదు గనక ఆవిడ గూడా మర్నాడు పొద్దునే మా బామ్మగారి వూరొచ్చేసింది అప్పట్నుంచి మా అమ్మ తోపాటే మా బామ్మగారి దగ్గిరే వుండిపోయింది ఎంచక్కా!"

కథ పూర్తిచేసి వాడివేపు చూసేను. వాడు కథంతా విని నవ్వు మొహంతో అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయేడు.

ఆ రెండు రోజులూ ఆఫీసులో అప్పగింతల్తోనే సరిపోయింది. నప్పగించవలిసిన కాగితాలూ, వెంట బెట్టుకెళ్లవల్సిన రిపోర్టులూ అన్నీ ముగించుకుని బయట పడేసరికి రాత్రి పదయింది. రాత్రంతా పెట్టె, బేడా సర్దుకోవడంలో మునిగిపోయేను.

తెల్లవారుజామున లేచి స్నానం ముగించి ప్రయాణం తాలూకు హడావిడిలోవున్న వేళకి నా గదిలోకి పార్థుడొచ్చేడు. వాడి చేతిలో చిన్న సంచి ఒకటున్నది. ఒచ్చి అన్నాడు,

"పదండి తొరగా. మీతోపాటు నేనూ పారిపోన్నానుగదా మా అమ్మ రేపుదయం వస్తుంది. తొందరగా పోదాం పదండి"

ఉలిక్కిపడ్డాను. ఏమిటి వీడి చొరవ?

"రాత్రి మా అమ్మతో పోట్లాడేను. నేను పారిపోతానని చెప్పేన్లెండి. రండి పోదాం!"

"భగవంతుడా! నువ్వు సృష్టించిన 'జైళ్లు' చాలా చిత్రమైన ఈ పసిదొంగ నీ జైలునుంచి పారిపోతున్నాడు చేయూత నిస్తూన్న నన్ను క్షమించు"

ఆ క్షణంలో మరింకేం తోచలేదు గబ గబా పార్థుడితో బైట కొచ్చి భగిపోయేను.

నాముందు కామాక్షమ్మగారూ, సత్యవతి నించున్నాడు. పార్థుడు నా వెనక పిల్లిలా నక్కుతున్నాడు.


కామాక్షమ్మగారు చాలా అన్నారు ఆడవాళ్లలో క్రూరత్వం ఎంత అసహ్యంగా వుంటుందో నాకప్పుడు తెలిసింది పార్థుడి రెక పుచ్చుకుని బరబరాలాక్కుంటూ తీసుకెళ్లారు

సత్యవతి నావేపు క్షణం చూచింది ఏం మాటాడిందికాదు తన రెండు చేతులూ జోడించింది. ఈ అభ్యర్థన ఎందు నిమిత్తమో తెలీదు!

డాబామీద ముకుందరావు దంపతులూ కనుపించేరు? ఇదిగాక నా గది చుట్టూతా కొందరు మనుషులూ నించున్నారు.

నా కళ్లు తిరుగుతున్నాయి కాళ్లు గజ గజా ఒణుకుతున్నాయి. కాళ్లమీద నించోడం అతికష్టంగా వున్నది. వోపిక తెచ్చుకుని రెండడుగులు ముందుకు వేశాను

సత్యవతి వలవలా ఏడుస్తున్నట్టు పసిగట్టేను ●





పుష్పం వంటి తాజాగా
సువాసనగా...
for natural freshness
Himalaya
Bouquet
Talcum Powder
వుండుటకు హిమాలయా బుకే
టాల్కమ్
పుష్ప-పరిమళం, గంటల కొలదీ, అలాగే మీరు వుండగోరుదురు. సహజం! కాబట్టి? మీకు అత్యుత్తమ టాల్కమ్ పౌడర్ కావలెను పట్టు వంటి మృదువైనది, మరి ఎన్నుకొనుటకు 5 ఆకర్షణీయమైన సువాసనలతో వున్నది ప్రతిదీ మనోహరమైన రంగుల డబ్బీలో గలదు. కాబట్టి? హిమాలయా బుకే టాల్కమ్ అడగండి. సహజమే!
5 వివిధ సువాసనలలోగల టాల్కమ్ ఇది ఒక్కటే
...ప్రతీదీ వేర్వేరు ప్రత్యేక డబ్బీలో గలదు
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన ఉత్పత్తి

సీరియల్ :



జ రి గి న క థ

తప్పాదరించేవారులేక ఆత్మహత్య చేసికో బోతున్న రాధను డాక్టరు వేణు రక్షిస్తాడు. తమ పరిచయం విషయం స్నేహితురాలు పార్వతికి చెప్తూ, తమ వివాహం జరుగుతుందని నమ్మకంలేదని, తన జీవనోపాధికి తనకేదైనా మార్గం చూపించమని కోరుతుంది పార్వతి సరేనంటుంది. ఒక సందర్భంలో క్షణికోద్రేకానికి లోనై హద్దుల నతిక్రమిస్తారు వేణు, రాధ తను పెళ్లికై తల్లిదండ్రులను వొప్పిస్తానని వెళ్లిన వేణువద్దనుంచి ఉత్తరం రాలేదని రాధ కలవరపడి, నిరాశచెంది, ఉద్యోగాన్వేషణకై పార్వతి వద్దకు వెళ్ళిపోతుంది పార్వతి సాయంవల్ల ఉద్యోగం లభిస్తుంది రాధకు. అనుకోకుండా రఘు తల్లిదండ్రులు రావటంతో రాధగుట్టు బట్టబయలవుతుంది పశ్చాత్తాపంతో ఆంజనేయులు తన బావగారికి రాసిన వుత్తరాన్ని వేణు చూడటం సంభవిస్తుంది ఆ వుత్తరాన్ని ఆసాంతం చదివిన వేణుకు పరిస్థితి పూర్తిగా అర్థం అవుతుంది. వెంటనే హైదరాబాద్ వెళ్లి పార్వతిని రాధ ఉనికిని గురించి అడుగుతాడు

15

"ఇక్కడేవుంది ఒకనాడుమీకిచ్చిన మాటకి కట్టుబడి ఆత్మహత్యఅయితే చేసుకోలేదుకాని, జీవచ్ఛవంలాగే బ్రతుకుతోంది అయినా ఆనాడు మీరు వూరికివెళ్ళి వెంటవే ఎందుకు రాలేకపోయారు పోనీ ఆసంగతి ఓవుత్తరం అయినా వ్రాయవలసింది" వేణు ఏదో సమాధానం చెప్పబోయేంతలో వాకిట్లోనుండి "అమ్మా, పార్వతీ" అన్న పరిచితమైన కంఠం వినిపించింది

పార్వతి లేచి వరండాలోకి వచ్చింది ప్రకాశం నుదుటిమీదిస్వేదబిందువుల్ని రుమాలుతో ఒత్తుకుంటూ, "రాధసంగతి నీకేమైనా తెలుసునామ్మా? తను క్షేమంగానే వుందికదూ" అన్నాడు కొద్దిగా వణుకుతున్న కంఠంతో

"తనుక్షేమంగానే వుంది రాలోపలికి—వేణుగోపాలరావుగారు కూడా ఇంతకుముందే వచ్చారు అందరం కలిసి రాధ దగ్గరికి వెళ్దాం"అంటూ హాల్లోకి దారి తీసింది

ప్రకాశం మాటవింటూనే వేణుకుర్చీలోంచి లేచి అతనికి ఎదురు వెళ్ళాడు చిరునవ్వుతో

ప్రకాశం అతని రెండుచేతులూ పట్టుకుని "మీ సహృదయతకీ, ఔదార్యానికీ మేమెంతో ఋణపడి వున్నాం బావగారూ "అన్నాడు అశ్రుగద్గద కంఠంతో

వేణు చిరునవ్వుతోనే సమాధానం చెప్పి ప్రకాశాన్ని రఘుకి పరిచయం చేశాడు

రాధ ఇల్లు విడిచిపెట్టిననాడే ఆంజనేయులు కూడ వెళ్లిపోవడం, అందరూ వాళ్లిద్దర్నీ అనుమానించడం, తరువాత రెండురోజులకే వేణు రావడం మొదలైన విషయాలు చెప్పి,

"ఈఉత్తరం చదివితే మిగతా అన్నివివరాలు తెలుస్తాయి" అంటూ వుత్తరం పార్వతిచేతికిచ్చాడు ప్రకాశం

"చూడు, తను అనవసరంగా తొందరపడి పరిస్థితులన్నింటిని ఎంత తల్లక్రిందు చేసేసిందో ఒకవేళ వుత్తరం అందకపోతేమాత్రం ఆయన మాటలలో విశ్వాసంవుంచి మరికొన్నిరోజులు అక్కడే వుండాల్సింది పోనీ ఈఉద్యోగం చెయ్య దాటిపోతుందేమో త్వరగా వచ్చి ఇక్కడ చేరాలి అనుకున్నప్పుడు నాకాసంగతి చెప్పేరావలసింది ఉద్యోగంకోసం నీదగ్గరికి వస్తానంటే నేను మాత్రం కాదంటానా? అలా హఠాత్తుగా ఎవరికీ చెప్పకుండా వచ్చేయడం వల్ల తనెలాంటి అపవాదుకి గురిఅయిందో చూడు అదినమ్మినా నమ్మకపోయినా ఈ ఆరేడునెలలు నేను మానసికంగా నరకబాధ పడ్డమేకాకుండా వూళ్లో వాళ్లు అనే మాటలు వింటూ తలెత్తుకు తిరగలేక పోయాననుకో అన్నింటినీమించి, కొండంత ఆశతో తనని వెతుక్కుంటూ వచ్చిన బావగారికి మేమెంత ఘోరమైన వార్త చెప్పవలసి వచ్చిందో చూడు ఎన్నిజరిగినా, రాధ ఎంతో అదృష్టవంతురాలు కనక ఈనాడిలా అందరం కలుసుకోగలుగుతున్నాం" అన్నాడు గొంతులో బాధ సుళ్ళు తిరుగు తూండగా

"నిజమే ఇప్పుడు తీరికగా కూర్చుని అన్నివిషయాలూ ఆలోచించుకుంటే అలాగే అనిపిస్తుంది కాని ఆసమయంలో రాధకి ఏవిషయమూ ఆలోచించే శక్తి లేకపోయింది తను తల్లికాబోతున్నానని తెలుసుకున్న క్షణంలోనే తనేమిటో చెదిరిపోయి ఎవరికీ మొఖం చూపించలేనట్లు పారిపోయి వచ్చేసింది"

వింటున్న వేణు, ప్రకాశాల కళ్లల్లో ఒక్కక్షణం చిత్రమైన భావమేదో మెరిసింది మరుక్షణమే చిరునవ్వుతో ఒకరినొకరు చూసుకున్నారు.

"వేణుగోపాలరావుదగ్గరనుండి వుత్తరం ఏమీ లేకపోవడంతో ఇక ఆయన తననిమరిచి పోయారేమో అలాంటి సమయంలో తనసంగతి నలుగురికీ తెలిస్తే అప్రతిష్ఠ కదా అనే వుద్దేశ్యంతో,అజ్ఞాతంగా బ్రతకాలని ఇక్కడికి వచ్చేసింది....

ఆంజనేయులు తనని వెంబడిస్తాడనీ, ఇలాంటి అపవాదు వస్తుందని మేమెవరం వూహించనైనా లేదు. అందుకే మీకొక వుత్తరం వ్రాసింది ఇక్కడికి వచ్చాక అదిచూసుకునైనా మీరిక్కడికివస్తారనే ఆశతో వుంది కొద్దిరోజులు కాని ఆవుత్తరమే తిరిగి రావడంతో తను పూర్తిగా నిరాశచేసుకుంది." అంది వేణు వంక చూస్తూ

"ఆపరిస్థితులలో ఇంక ఆవూళ్లో వుండలేక ఆనాడే ఆవుద్యోగానికి రాజీనామా ఇచ్చేసి వెళ్ళిపోయాను నన్ను గురించి చాలా చెడ్డఅభిప్రాయం ఏర్పరుచుకుని వుండాలి రాధ" అన్నాడు విషాదంగా నవ్వుతూ

"లేదు లేదు ఇదంతా తన దురదృష్టమని సరిపెట్టుకుందే తప్ప ఎలాంటి పరిస్థితులలోనూ తను మిమ్మల్ని దూషించలేదు

మీవాళ్ళు బలవంతంచేసి ఇంకో అమ్మాయినిచ్చి మీకు వివాహం జరిపించారేమోనని నేనన్నప్పుడు కూడ "ఎలాంటిస్థితిలో వున్నాఒక్కనాటికైనా వారునన్ను వెతుక్కుంటూవస్తారు" అంటూ ఆక్షణంకోసం జీవితం అంతా ఎదురు చూస్తూ కూర్చోడానికి సిద్ధపడింది

"ఇంక వెళ్దామామరి అక్కడే చెప్పుకోవచ్చు అన్నిసంగతులు" అన్నాడు వేణు లేస్తూ

"టాక్సీ వుంచే వచ్చాను" అన్నాడు ప్రకాశం కూడ లేస్తూ

"ఎందుకు? మా కారులో వెళ్దాం టాక్సీనిపంపించేయండి ఒక్క అయిదు నిమిషాలలో బట్టలు మార్చుకునివస్తా." అంటూ రఘూ, అతని వెనకే పార్వతీ లోపలకు వెళ్ళిపోయారు

ప్రకాశం వీధిలోకి వెళ్ళి టాక్సీవాడికి డబ్బులిచ్చి పంపించేసి వచ్చాడు.

"మీరు హోటలుకి వెళ్ళివచ్చారా?"అన్నాడు వేణు

"లేదు

మీవుత్తరం నిన్న అందింది. వెంటనే పార్వతి ఎడ్రసుతీసుకుని బస్సుమీదవచ్చేశా ఇక్కడికివచ్చి రాధసంగతి తెలుసుకునే మీదగ్గరికి రావచ్చునని తిన్నగా బస్సుదిగి ఇక్కడికే వచ్చేశా మీరెప్పుడొచ్చారు?"

"నేను నిన్న సాయంత్రం వచ్చాను వీళ్లుహిమాయత్ నగర్‌లో వుంటున్నారనీ తెలుసు రఘునాథరావు గారేదో బిజినెస్ చేస్తున్నారని తప్పితే ఇంకమిగతా వివరాలు అడ్రసు తెలియదు. అయినా ప్రయత్నిద్దామని నిన్న సాయంత్రం ఒసారివచ్చి వెతికి కనుక్కోలేక వెళ్లిపోయాను. ఈఉదయంమీరు ట్రైనులో వస్తారేమో ననుకుంటున్నా అయినా అంతదాకా వూరికే కూర్చోవడం ఎందుకని, మళ్లా వోప్రయత్నం చేద్దామని వచ్చాను ఎక్కువ శ్రమ పడనక్కరలేకుండానే కనుక్కోగలిగాను"

ఇంతలో పార్వతి కాఫీకప్పులతో రావడంతో అసంభాషణకంతరాయం కలిగింది. రఘు కూడ రాగానే అంతాకాఫీలు తీసుకుని బయలు దేరారు

*   *   *

కారు ఇందిరమ్మగారి ఇంటిముందు ఆగింది పార్వతి తలుపుతీసుకుని ఒకలాంటి పరుగులాంటి నడకతో ఉత్సాహంగా లోపలికి వెళ్ళిపోయింది

"రండి లోపలికి వెళ్దాం." అన్నాడు రఘు కారుదిగుతూ

ఓరగా వేసివున్న తలుపులని చూసి రాధఇంకా ఇంట్లోనే వున్నట్లుంది అనుకుంటూ తలుపు తోసుకుని లోపల అడుగుపెట్టింది పార్వతి.

స్కూలుకి వెళ్ళే హడావిడిలో వుంటుందనుకున్న రాధ, మంచంమీద పడుకుని గోడవేపుకి తిరిగి కళ్ళు ఒత్తుకోవడం చూసిన పార్వతి అంతరంగం కదిలి పోయింది.

నెమ్మదిగావెళ్ళి రాధ మంచంమీద కూర్చుంటూ "ఏంఅలా పడుకున్నావు ఒంట్లో బాగుండలేదా? నీకొ మంచి శుభవార్త పట్టుకొవచ్చాను".అంది వుత్సాహంగా.

"ఏమిటది?" అందిరాధ లేచికూర్చుంటూ పార్వతి కళ్ళల్లో మెరుస్తున్న చిరునవ్వుచిలిపి దనం ఆమెకి ఆశ్చర్యాన్ని కలిగించాయి

పార్వతి ఏదో చెప్పేలోగానే స్కూలుకివెడుతూ వెడుతూ ఇందిరమ్మగారు హడావిడిగావచ్చింది

"మందుతీసుకున్నావా రాధా?" అంటూ,

ఆవిడ పార్వతిని చూస్తూనేఎంతో సంతోషించి, "నువ్వు ఎప్పుడొచ్చావు పార్వతీ నేనింకా నీకు ఫోన్ చేద్దామనుకుంటున్నాను. నిన్నటినుండి రాధకిఒంట్లో ఏం బాగుండడం లేదు ఎన్నిమందులు ఇంజక్షన్లు ఇస్తే మాత్రం, మనిషిఎప్పుడూ దిగులుగా వుంటూంటే ఆరోగ్యం ఏంబాగుపడుతుంది చెప్పు. సాయంత్రం డాక్టరు దగ్గరకు తీసుకు వెళ్దామను కుంటున్నాను" అంది

"ఇంకరాధకి ఏమందులు డాక్టర్లు అక్కర్లేదు వాళ్ళ డాక్టరుగారే వచ్చారు" అంది కొంటెగారాధ కళ్ళల్లోకి చూస్తూ

రాధ చటుక్కున పార్వతి చెయ్యిపట్టుకునికి "నిజం?" అంది ముప్పిరిగొనిన ఆనందఆశ్చర్యాలు మిళితమైన స్వరంతో

"ఎప్పుడొచ్చాడు? ఎక్కడున్నాడు? ఇంతసేపటికా చెప్తావు అంతశుభవార్త" అంది ఇందిరమ్మగారు ఎంతో సంబర పడిపోతూ

ఇంతలోనే రఘు, అతని వెంట ప్రకాశం వేణు గదిలో అడుగు పెట్టారు అలికిడివిని అటుతిరిగిన రాధ వదనంలో వేయి జ్యోత్స్నలు వెలిగాయి సంతోష సంభ్రమాలతో గొంతునిండి పోగా, అతిప్రయత్నం మీద, "వచ్చారా?" అంది కంపించి పోతున్న అధరాలని అదుపులోకి తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూ అసలే బలహీనంగా ఉన్నఆమె ఈ హఠాత్సంఘటనకి తట్టుకోలేక పోయింది సర్వాంగాలూ అనిర్వచనీయమైన అనుభూతితో కంపించిపోతూంటే మాటలుడిగి చేష్టలుడక్కి కళ్ళు మూతలు పడిపోగా అలా పార్వతి భుజం మీద వాలిపోయింది

వేణు ఖంగారుగా ముందుకు వచ్చి ఆమె చేయి పట్టుకు చూశాడు. ఇందిరమ్మగారు అదుర్దాగా ప్రక్కగదిలోకి పరుగెట్టుకువెళ్ళి గ్లాసుతోనీళ్ళు తెచ్చింది రాధ ముఖం తుడవటానికి కొద్దిక్షణా లలోనే రాధ తెప్పరిల్లింది జలజల రాలిపోతున్న ఆనందాశ్రుతుల్ని ఒత్తుకుంటూ బరువుగాకళ్ళు విప్పి చూచింది ఎదురుగా వేణు తనవంకే అదుర్దాగా చూస్తూ నిలబడి వున్నాడు. తనచేయి అతని చేతిలో వుంది ఆప్రక్కనేప్రకాశం ఇందిరమ్మగారు పార్వతి రఘు వున్నారు అందరిముఖాల లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది


రాధ సిగ్గుపడి తనచేయి తీసేసుకుంటూ ,ఏమిటో నావళ్ళునాకు తెలియులేదు.' అంది లేవబోతూ

"లేవకు కొంచెంసేపు అలాగే కూర్చో మేము కుర్చీలలో కూర్చుంటాంలే." అన్నాడు ప్రకాశం ఆప్యాయంగా చెల్లెలి తలనిమురుతూ, ఇందిరమ్మగారు పార్వతి రాధప్రక్కనే మంచంమీద కూర్చున్నారు

రాధఇల్లువిడచిన తరువాత జరిగిన సంఘటనలన్నీ వాళ్ళందరి సంభాషణలో చర్విత చర్వణమయ్యాయి.

"ఛీ ఛీ ఎలాంటి అపవాదుకి అవకాశం కల్పింతో




బలము మరియు శక్తి కోసం!
కోకో
పంచదార
పాలు
మాల్ట్
Cadbury's
Bournvita
THE IDEAL FOOD DRINK FOR STRENGTH AND VIGOUR
బోర్న్‌విటా పోషకత్వమునకు సముచితమైనది.
కండరములు మరియు టిస్యూలను బలపరచుటకు ప్రోటీన్‌లు,
బలము మరియు శక్తి కోసం కార్బోహైడ్రేట్‌లు, ఎముకలను
దృఢముగా చేయుటకు ఖనిజ లవణములు మరియు ఆరోగ్యమునకు
అతి ముఖ్యమైన విటమిన్‌లు మీకు లభించును. బోర్న్‌విటా
తయారు చేసుకోవడం సులభం మరియు అది రుచిగా కూడా నుండును!
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా
BENSONS/1-CF-23

కున్నాము!" అంది రాధ సిగ్గుతో కుంచించుకు పోతూ.

ఆమె ఏదో అడగాలనుకునే సంకోచిస్తూందని గ్రహించిన పార్వతి,

"ఆదుర్ఘటననిగురించి విన్నప్పుడు మీరురాధ గురించి ఏమనుకున్నారు?" అందివేణునిచూస్తూ.

అతను చెప్పేది వినాలని అందరూ ఊపిరి తీసుకోడం కూడా మరిచిపోయి అతనివైపేచూస్తూ కూర్చున్నారు.

"ఏముంది, రాధ బుద్ధిపూర్వకంగా అలాంటిపని చేసివుండదనీ ఏదో విపలయంలో చిక్కుకుందనీ అనుకున్నాను. నా వుత్తరం అంజనేయులు చేతిలోపడి వుంటుందనీ, అందులో విషయాలు ఆధారంగా ఏదో కల్పించి చెప్పి అతను రాధని బ్లాక్‌మెయిల్ చేసుంటాడనీ అనుకున్నాను." అని అతను శాంత గంభీర స్వరాన చెప్తూంటే శ్రోతలు విస్మయానం దాలలో మునిగి పోయి తాము వింటున్నది నిజమేనా, తాము చూస్తున్నది ఓ సామాన్య మానవుడినేనా అనే భావంతో కొద్దిక్షణాలు తమ్ము తాము మరచిపోయారు. ఆ విచిత్రానుభూతినుండి మొదట ప్రకాశమే తేరుకుని,

"అంతటి విశాల దృక్పథంతో ఆలోచించ గలితే వ్యక్తులే అరుదు. కంటికి కనిపించింది, చెవికి వినిపించిందే నిజం అనుకుంటాంకాని తార్కిక జ్ఞానంతో పూర్వాపరాలను సమన్వయ పరచడానికి మనలో చాలమంది ప్రయత్నించం. ఎంతదాకానో ఎందుకు నేనే ఆపరిస్థితులలో వుంటే తప్పకుండా రాధని అపార్థం చేసుకునే వాడిని. మీ సహృదయతకీ, ఔదార్యానికి మేమెంతో ఋణపడి వున్నామనినేను మరోసారి చెప్తున్నాను." అన్నాడు ...ణు రెండుచేతులూ పట్టుకుని.

"మీరునన్ను అనవసరంగా పొగుడుతున్నారు. ...లాంటి పరిస్థితులలో రాధకి ఆశ్రయం ఇచ్చిన రఘునాథరావు, పార్వతి, ఇందిరమ్మగారి ఋణం మాత్రం మేమీజన్మలో తీర్చుకోగలమా ఈనాడు మనం అందరం ఇంత సంతోషంగా కలుసుకోగలిగా మంటేదానికి వీళ్లముగ్గురే కారణం" అన్నాడు కృతజ్ఞతాపూర్వకంగా వారివంక చూస్తూ.

"మేం చేసిందేముంది. ఇదంతా అదైవానుగ్రహం. నమ్మిన వాళ్ళనాదైవం ఎప్పుడు అన్యాయం చెయ్యడు." అంది అంది ఇందిరమ్మగారు.

"అదే అదైవమే రాధకి మిమ్మల్ని చూపించాడు" అన్నాడు వేణు ఇంకా అదే ధోరణిలో.

"ఒకనాటికి నీవుతప్పకుండా వస్తావని నేను పైకి రాధకి ధైర్యం చెప్తుండేదాన్నేకాని, ఇంత త్వరలో మీరిలా కలుసుకోగలుగు తారని నేనే అనుకోలేక పోయేదాన్ని. ఇవాళనాకెంత సంతోషంగా వుందోచెప్ప లేకపోతున్నాను.

"ఈపూట మీ అందరి భోజనాలు మాయిం ట్లోనే. మీరెవరూ వెళ్లడానికి వీలులేదు. పార్వతి నేను వంటవాడికి చెప్పేసి వస్తాను." అని ఆవిడ లేవబోయింది

"వీళ్లుంటారు. మేం కూడ ఎందుకునా వంట అయిపోయింది కూడాను" అంది పార్వతి

"అయిపోతే ఆ అన్నం ఎవరికయినా పెట్టుకో అంతే కాని ఈపూట ఇక్కడ భోజనం చెయ్యందే కదలడానికి వీలులేదు. ఈరోజు వున్న ఆనందం

నిరీక్షణ

మరోరోజురమ్మంటే మస్తుందా?" అంది ఇంది రమ్మగారు చనువుతోకూడిన అధికారంతో.

"సరే అయితే. ఒకసారి యింటికి వెళ్లి పాపకి పాలుకలిపి పట్టమని పని మనిషికి చెప్పి వస్తాను."

"వెళ్లి ఒక్క అరగంటలో వచ్చేసేయి."

"మేమిలా సుఖంగా ఇక్కడ కలుసుకున్నఈ రోజు జ్ఞాపకార్థం, నాసంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాధపేర వేయి రూపాయియలు మీ స్కూలుకు డొనేషను ఇస్తున్నా." అన్నాడు వేణు ఇందిరమ్మ గారి నుద్దేశించి.

కృతజ్ఞతా పూర్వకంగా ఒక్కసారి వేణు వంక చూసి కళ్లు దించేసుకుంది రాధ.

"రాధ చాలా అదృష్టవంతురాలు" అంది ఇంది రమ్మగారు రాధ ముంగురులు సవరిస్తూ.

"పుట్టబోయేవాడికోసం ఇప్పటినుండే సీటు రిజర్వు చేసి పెట్టుకుంటున్నారన్న మాట. అంది" పార్వతి నవ్వుతూ.

రధ సిగ్గుతో ముడుచుకు పోయింది.

భోజనాలు ఏర్పాటు చేసి వస్తానంటూ ఇంది రమ్మ గారు వెళ్ళిపోయింది.

పార్వతీవాళ్ళు కూడ లేవబోతూంటే, రాధ పార్వతి రెండుచేతులూ తన చేతులలోకి తీసు కుని, "నీకు కృతజ్ఞత ఎలా చెప్పుకోవాలో తెలియ డంలేదు. ఈనాడు నేనింత ఆనందంగా వుండ గలుగుతున్నానంటే దానిక్కారణం మీ దంపతులే. నావల్ల మీ కుటుంబంలో కలతలువచ్చినా కూడ లెక్కచేయకుండా నన్నాదుకున్నారు." అంది చెమ్మ గిల్లిన కళ్లతో పార్వతిని చూస్తూ. పార్వతి అభి మానంగా స్నేహితురాలిని అక్కున చేర్చుకుంది.

"నేను సాయంత్రం బండికి వెళ్ళిపోతాను. నాకు సెలవకూడ లేదు.

"మీరిద్దరుకూడా రావాలని నాకోరిక." అన్నాడు ప్రకాశం బావగారిని అర్థిస్తున్నట్టు.

వేణు రాధవంక చూశాడు.

"ఇప్పుడుకాదన్నయ్యా. తరువాతెప్పుడైనా వస్తాం" అందిరాధ.

"సరేఅయితే. నాకు బజారులో కొంచెం పని వుంది. అదిచూసుకుని ఓ గంటలో వచ్చేస్తాను." అంటూ లేచాడు.

వాళ్లముగ్గురినీ కారుదాకా పంపించివచ్చాడు వేణు.

"నన్ను క్షమించండి. నేను తొందరపడి చేసిన తెలివితక్కువపని వలన నేనేకాకుండా మీరుకూడా ఎంతో బాధపడ్డారు. ఒక్కరెండురోజులు నేను నేని వుంటే మనం ఇన్ని అవమానాలు, అగచాట్లు పడవలసి వచ్చేదికాదు. దురదృష్ట దేవత నన్నలా తరిమివేసింది." అంది రాధ బాధ పశ్చాత్తాపం మిళితమైన స్వరంతో.


"జరిగిందంతా మరచిపో. మనచేతిలో ఏమీలేదు. మనం కేవలం పరిస్థితులకు బానిసలం" అన్నాడు వేణు ఆమెని దగ్గరకి తీసుకుంటూ.

"మిమ్మల్ని భర్తగా పొందగలిగిన నేనెంత అదృష్ట వంతురాలిని." అంది రాధ తలెత్తి అతని కళ్ళ ల్లోకి చూస్తూ.

వేణు సమాధానం చెప్పలేదు. తన హృదయంలోని అనురాగాన్నంతా చేష్టలతోనే వ్యక్తం చేస్తూ ఆప్యాయంగా ఆమెతల నిమురుతూ వుండిపోయాడు.

తృప్తిగా భర్త గుండెల్లో తలదాచుకుంది రాధ.

(అయిపోయింది)





ఒకరోజున తైమూరుకి ఒక గాడిద ఎదురువడింది. ఆయన పక్కనున్న మౌల్వీని చూచి ఇల్లాఅన్నాడు.

"ఏమయ్యా! వూరుకున్నావేం? ఈగాడిదకి అసాధారణ ప్రజ్ఞలేమీ లేవా?"

మౌల్వీదగ్గర డబ్బులంతా అయిపోయి ఇంట్లో ఇబ్బందిగా ఉంది. డబ్బుసంపాదించడానికి ఇది మహా మంచి అవకాశంగా కనిపించింది. వెంటనే ఇల్లా అన్నాడు.

"లేకేం ప్రభూ! దీనిని చూస్తుంటే వెనుకటి గాడిదకన్నా తెలివైనదిలా కనిపిస్తోంది. ప్రభువుల సెలవైతే దీనిచేత మాట్లాడించగలను!"

తైమూరు చాలా ఆశ్చర్య పడ్డాడు.

మౌల్వీ నసిరుద్దీన్ — కథలు

మహీధర్ నళినీ మోహన్

"నిజంగానా?"

"ప్రభువులు నాశక్తి సామర్థ్యాలను శంకిస్తున్నారు".

తైమూరు ఆలోచనలో పడ్డాడు. "సరే. ఎంతకాలం పడుతుంది?"

"గాడిదచేత పుస్తకం చదివించడంకన్న మాట్లాడించటం బహుకష్టం తమకు మాత్రం తెలియదా? సరిగ్గా ఐదుసంవత్సరాలు పడుతుంది. రోజుకి రెండేసి బంగారు దీనారాలు అవసరం"

తైమూరు అంగీకరించాడు. అవసరమైన డబ్బును లెక్కకట్టి మౌల్వీకి ఇప్పించాడు. ఆ దీనారాల మూటను గాడిదమీద వేసుకుని ఇంటికి వచ్చాడు మౌల్వీ.

అంతడబ్బును ఒక్కసారిగా చూడడంతో మౌల్వీ భార్యకు కొంత సేపటి వరకూ నోటమాటరాలేదు

"ఏమిటి ఇదంతా?"

"గొడవచెయ్యకు. డబ్బులోపల జాగ్రత్త పెట్టు."

భార్యకు జరిగినదంతా చెప్పేడు మౌల్వీ. ఆమె ప్రమాదం గ్రహించి హడలిపోయింది.

"నీకేమైనా పిచ్చిఎక్కిందా? గాడిద ఎక్కడైనా మాట్లాడుతుందా? ఎందుకు ఒప్పుకున్నావు ఈపనికి?"

"ఓసివెర్రిదానా! తైమూరు ఒక్కడే వెర్రివాడనుకున్నాను ఈలోకంలో అతనికి జత నువ్వూ ఉన్నావన్నమాట మన ఇంట్లో ఎంతబంగారమొచ్చాడు."


"ఎల్లా చేద్దామనుకున్నావీపని?"

"ఇంకా అయిదేళ్లనాటి మాట కదా!"

"అయిదేళ్లు ఎంతలో తిరుగుతాయి? అప్పుడుమోసంగ్రహించి రాజు నీతలకొట్టించి కోటకొమ్ముకు కట్టిస్తాడు తైమూరుతో సరసాలా?"

భయంతో జావకారిపోతున్న భార్యకు మౌల్వీ దిలాసా ఇచ్చాడు.

"భయపడకే పిచ్చిదానా! ఈ అయిదేళ్లల్లో ఎన్నిమార్పులు వస్తాయో ఎవరికి తెలుసు. ఈలోగా తైమూరే పోవచ్చు. ఈగాడిద చచ్చిపోవచ్చు లేక గాడిద మాట్లాడినా మాట్లాడవచ్చు ఎవరు చూడవచ్చేరు!...."●





అతిత్వరలో
సీతారామాంజనేయ పిక్చర్స్
సంగీతలక్ష్మి
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: గిడుతూరి సూర్యం
నిర్మాతలు
పి.నరశింగరావు..అమరా రామసుబ్బారావు
సంగీతం
యస్.రాజేశ్వరరావు
WORLD NEGATIVE RIGHTS CONTROLLED BY ROYAL FILMS, VIJAYAWADA
VIJAYA

నూటనాలుగు చిత్రాల నిత్య నూతన నటి కృష్ణకుమారి

రచన: మోహన్‌కుమార్
ఫొటోలు. ప్రభాకర్

జీవితం ఏక్షణాన ఎలాంటి మలుపుతిరుగుతుందో చెప్పలేం ఏవిధమయిన మార్పు చెందుతుందో వూహించలేం ఒక్కోసారి అనుకోని సంఘటనలు కొన్నిజరిగిపోయి ఆశ్చర్య చకితులవుతూ వుండటం కూడా కద్దు కృష్ణకుమారి నటి కావాలని అనుకోలేదు ఆశించలేదు కలలు కనలేదు ఓ శుభఘడియలో అదృష్టంవచ్చి తలుపు తట్టింది వచ్చిన అదృష్టాన్ని ఆహ్వానించింది అది "నవ్వితేనవ్రత్నాలు" రూపంలో వచ్చింది అక్కణ్ణించే ఆమె చలన చిత్ర జీవితం ఆరంభమయింది



విశేషమైన కృషి...

ముఖ్యమైనమలుపు


వాటినుంచి నేటివరకు కృష్ణ నటించిన చిత్రాల సంఖ్య నూటనాలుగు ఆమెనట జీవితంలో "భార్యాభర్తలు" ముఖ్యమయిన మలుపు అంతవరకూ నటించిన చిత్రాలన్నీ ఒకయెత్తు అయితే, భార్యాభర్తలు మరొకయెత్తు అందులోని శారదభూమికను ఆమెపోషించిన తీరు, దర్శకుడు ఆపాత్రకిచేసిన రూపకల్పన అద్భుతం భార్యభర్తలు చిత్రం చూసిన వారందరి గుండెల్లోనూ 'శారద యింకా నిలిచి పోయేవుంటుంది

"భార్యాభర్తలు" "పునర్జన్మ" "కానిస్టేబుల్ కూతురు" "పెళ్లికానుక" "గుడిగంటలు"చిత్రాలు కృష్ణకుమారి నటనా వైదుష్యానికి గీటు రాళ్లేగాక ఆచిత్రాలలో తను పోషించిన పాత్రలు ఆమెకి అమితంగా నచ్చినవీకూడ

'మీరు యిన్ని చిత్రాలలో నటించారుకదా వాటిలో మిమ్మల్ని కదిలించి, కన్నీరు కార్పించిన వేషమేదయినా వున్నదా? "అన్న నాప్రశ్నకు కృష్ణ సమాధానం చెబుతూ" ఉన్నది కానిస్టేబుల్ కూతురులో జానకి పాత్ర మామూలుగా సెట్‌మీద నేను నటిస్తున్నపుడు, ఫలానాపాత్ర పోషిస్తున్నానని నాకు తెలుస్తూనే వుంటుంది కాని, కానిస్టేబుల్ కూతురులో నాకు అలా అనిపించలేదు నేను జానకి నానే ఫీలయి కొన్ని సన్నివేశాలలో నిజంగా ఏడ్చేశాను కూడ............. భార్యాభర్తలు లోని శారదవేషం కూడా నన్నెంతో కదిలించింది." అన్నది.

బొంబాయి నిర్మాతలనుంచి అవకాశాలు

కృష్ణకుమారి నటించిన నూట నాలుగు చిత్రాలలోను "కభీఅంధేరా కభీఉజాలా" అనే హిందీచిత్రం ఒకటి వున్నది. ఆచిత్రం విడుదలానంతరం— తమ చిత్రాలలో నటించవలసిందిగా కోరుతూ బొంబాయి నిర్మాతలనుంచి అయిదారు అవకాశాలు వచ్చినవి. కాని, అక్కడి కృత్రిమ వాతావరణం, మనుష్యులు, వారి తీరుతెన్నులు తనకు సరిపడక, వచ్చిన హిందీ చిత్రాలలో నటించాలనే అభిప్రాయాన్ని



"మీరు చీరలోనే ఎంతో బాగుంటారు"

తొలగించుకున్నది

"మన స్టుడియోలు, చిత్రాలు ఎంతో హోమ్లీగావుంటయండీ! బొంబాయి చిత్రాల్లో పని చెయ్యాలంటే మన చిత్రాల్లో నటించాలనేంత ఉత్సాహం, ఆసక్తి లేకపోవు అంతా ఆర్టిఫిషియల్‌గావుంటుంది నాకు అవకాశాలు వచ్చినా అందుకే విరమించుకున్నాను" అంటుంది కృష్ణ.

మితభాషిణి

షూటింగ్‌కి సరిగ్గా చెప్పిన టైముకి మేకప్‌తో సెట్‌మీదకు హాజరవుతుంది కృష్ణకుమారి కాల్‌షీట్ ట్రబుల్ యిచ్చిందనిగాని, ఆలస్యంగా వచ్చిందని గాని ఎవరూ చెప్పలేదు ఎవరూ అనుకోవడం నేను వినలేదు సెట్‌లో వున్నంత సేపూ తనేమిటో, తనవేమిటో అంతవరకే! మితభాషిణి ఇతరుల విషయాల్లో ప్రమేయం కల్పించుకోవడం అనవసర ప్రసంగాల్లో తల దూర్చడం ఆమెకి అయిష్టం

తనకిచ్చిన వేషాన్ని అర్థం చేసుకుని, పాత్రవుచిత్యాన్ని పాటిస్తూ నటించేందుకు విశేషమయిన కృషిచేస్తుంది పోషణలో వైవిధ్యాన్ని కనపరుస్తుంది అందువల్లనే ఆమె నటించే పాత్రలు సహజత్వాన్ని, నిండుదనాన్ని సంతరించుకుని వుంటవి ఎటేగా చలనచిత్ర పరిశ్రమలో కృష్ణస్థానం అచంచలమైనది పరిశ్రమలో వుండే వారందరికీ 'కృష్ణ' అంటే ఓ ప్రత్యేకమయిన అభిమానం, గౌరవమూ ఉన్నవి

చక్కని విగ్రహం

కృష్ణకుమారిది చక్కని విగ్రహం చిత్రకారుని కుంచెనుండి జాలువారిన చిత్రంలా వుంటుంది విశాలమయిన ఫాలభాగం, ఆకర్షణీయమయిన కళ్ళు, సన్నని నడుము— వీటికి తగ్గ పొడగరితనము కృష్ణ అందానికి ప్రత్యేకతలు అమాయకత్వమూ నైర్మల్యమూ ఆమె వదనంలో ప్రస్ఫుటంగా గోచరిస్తవి

అభిమానుల ఉత్తరాలు

'మీరు చీరలోనే ఎంతో బావుంటరు వెస్ట్రన్ డ్రెస్‌కాస్ట్యూమ్స్‌లో మిమ్మల్ని చూసి బాధపడ్డాము ఆదర్శవంతమయిన హోమ్లీగర్ల్ గానే మీరు చక్కగా వుంటరు రాణిస్తారు" అంటూ చిత్రాల్లో వస్త్రధారణగురించి— ఆమె అభిమానులనుంచి అప్పుడప్పుడూ లేఖలు వస్తూవుంటాయి కృష్ణనటన వక్కెగాక—వస్త్రధారణ, అలంకరణ విషయం యింతటి శ్రద్ధాభిమానాలకనపర్చే అభిమానులు ఆమెకి వున్నారు తీరికవేళల అభిమానులనుంచి వచ్చిన ఉత్తరాలు చదవడం, వాటికి జవాబులు రాయడం పుస్తక పఠనం ఆమెకి ఇష్టాలు.

ప్రస్తుతానికి పెళ్ళిప్రయత్నం లేదు

'పెళ్ళిచేసుకునే ప్రయత్నాలేమయినా చేస్తున్నారా?' అన్న ప్రశ్నకు కృష్ణనవ్వింది నవ్వినపుడు ముత్యాల్లాంటి ఆమె పలువరుస తెల్లగా మెరిసింది కళ్ళల్లో విచిత్రమయిన వెలుగు విరిసింది క్షణంపాటు ఆలోచించుకుని మెల్లగా యిలా అన్నది "వివాహం చేసుకుంటే నటజీవితానికి ఆటంకం ఏర్పడుతుందని నా అభిప్రాయం చేసుకుంటే పరిశ్రమను విడిచిపెట్టి గృహస్థాశ్రమాన్ని స్వీకరించాలి వైవాహిక జీవితానికి, నటజీవితానికి పొసగదు ఇంకా కళాసరస్వతికి సేవచెయ్యాలనే ఆకాంక్ష నాలో నిండి వున్నది అలాగని ఎప్పటికీ పెళ్ళి చేసుకోననికాదు ప్రస్తుతానికి అలాంటి తలంపు లేదు

అభిమానులకు శుభవార్త

ప్రేమతో ప్రమాదం, అయినవారు కానివారు, నవ్వులు పువ్వులు, రతిమన్మధ తాళిబొట్టు, చాముండేశ్వరి ప్రొడక్షన్సువారి పేరు పెట్టని చిత్రం, ఆర్ట్సు భానుపిక్చర్స్ చిత్రాలు ఇపుడు కృష్ణకుమారి నటిస్తున్నవి, నటించబడుతున్నవి "శ్రీకృష్ణతులాభారం" చిత్రంలో అతిథిగా పాల్గొంటున్నది ఇవిగాక రంగుల్లో నిర్మించబడుతున్న "రహస్యం" "వసంతసేన" చిత్రాల్లో ప్రాధాన్యతగల చక్కని భూమికలు పోషిస్తున్నది.

కృష్ణ అభిమానులకు యిక్కడో శుభవార్త చెప్పవలసి వున్నది "వసంతసేన"లో ఆమె వసంతసేన భూమికలో కనిపించనున్నది ఆపాత్ర పూర్తిగా కొత్త తరహాకు చెందినటువంటిది మున్నెన్నడూ చూడని సరికొత్తవేషం విభిన్నమయిన ఉడుపుల్లో, సుందరపు స్టైల్లో— అన్యాయాలకు అక్రమాలకు అరికట్టే విప్లవకారిణి భూమికలో యీ చిత్రంలో సాక్షాత్కరించబోతున్నది.

రాష్ట్రప్రభుత్వం మొమెంటో

కృష్ణకుమారి నటించిన "అంతస్తులు" చిత్రానికి యీ సంవత్సరం మూడు బహుమతులు వచ్చినవి. రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన బహుమతి ప్రధానోత్సవానికి హాజరయి మొమెంటో తీసుకుంది ఇందులో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు ప్రజ్ఞగల చక్కనిది కృష్ణ వెండితెర వెలుగో పోయగాల్లో భాసిల్లే అపూర్వ చంద్రిక.



"మన స్టుడియోలూ, చిత్రాలూ ఎంతో హోమ్లీగా ఉంటాయండీ!"

సిగరెంట్ తీసుకుని అప్పుడే డాక్టరు వచ్చాడు
ఇంజెక్షన్ ఇవ్వడం పూర్తిచేసి రిపోర్టు వ్రాస్తున్నాడు.

నన్ను గమనించి ఉండడు.

"డాక్టర్... నా రాజాకేమైంది?" గొంతు బొంగురుపోయింది.

వ్రాసుకుంటూనే నా వైపు చూశాడు డాక్టర్..

రాజాను చూశాను. దుఃఖం పొర్లుకొచ్చింది. కళ్ళల్లో నీళ్ళు నిండినయ్

"డాక్టర్ ..నా రాజాను బ్రతికించండి డాక్టర్" ఏడ్చేవుంటాను.

"మీరెవరు?" డాక్టరు ప్రశ్న.

ఏమని చెప్పను ? ఎలా చెబితే నాకు రాజాకువున్న బాంధవ్యం డాక్టరుకు తెలుస్తుంది?

"రాజా నా ప్రాణం" అన్నాను.

డాక్టరు నవ్వాడు.

"చూడండి, ఈయన 'పాయిజన్' తీసుకున్నారు. మేము మానవప్రయత్నం మాత్రమే చేయగలం."

ఆ మాటల ప్రభావం నన్నేంచేసిందో డాక్టరుకు అనవసరం

వెళ్ళిపోయాడు.

నా కళ్ళు బైర్లుకమ్మినయ్ లోకమంతా చీకటిగా తోచింది.

కాస్సేపటికి పలకరించింది నర్సు.

"వాటర్ . .... ." అన్నాను.

తెచ్చిచ్చింది తాగి, కొంచెం తెప్పరిల్లాను.

"మీరు అట్టే బాధపడకండి ఈ కేసు పెద్ద డాక్టరుగారు స్వయంగా చూస్తున్నారు. అందుకు నమ్మకంగానేవుంది." అని వెళ్ళిపోయింది.

కళ్ళు తుడుచుకున్నాను.

రాజా స్పష్టంగా కనిపించాడు.

శరీరమంతా నల్లగా మారిపోయివుంది. శ్వాస మాత్రం ఆడుతున్నట్టే కనిపిస్తోంది. ఆక్సిజన్ కారణం కావచ్చు! అంతటి విశాలమైన కళ్ళు లోపలికి ఎలా వెళ్ళగల్గాయో? నల్ల గ్రుడ్డు లీలగా మాత్రమే కన్పిస్తూవుంది. ఎంతటి బాధనైనా నిగ్రహించుకుని చిరునవ్వు వెలిగిస్తూ కళకళలాడే ఆ ముఖం వెలవెలబోతోంది.

భయంకరంగా మారిపోయిన రాజా సజీవంగా ఉన్నట్లు నాకేమీ కనిపించలేదు.

నేను బ్రతికి ఉండగానే నా రాజాను అలాంటి స్థితిలో చూడాల్సివచ్చింది. ప్రారబ్ధం....!

ముఖాన్ని చేతుల్తో కప్పుకుని ఏడ్చాను.

ప్రశాంతతకు అంతరాయమనేమో—

"ఎక్స్క్యూజ్‌మి, మీరు వెళ్ళి రెస్ట్ తీసుకోండి" అంది నర్సు.

నాకూ అలానే అనిపించింది.

లేచాను.

"మీ బదులు నేనున్నానుగా. చూస్తూవుం టానులెండి" అంది.

ఆమెకేసి చూశాను. నవ్వింది.

నాకు నవ్వు రాలేదు.

మరోసారి రాజాను చూశాను.

తప్పటడుగుల్ని సరి చేసుకుంటూ రోడ్డుమీద రిక్షా ఎక్కి నేరుగా రాజా గదికి చేరాను తలుపు తీసి కుర్చీలో కూలబడి టేబుల్‌మీద తల వుంచి ఏడ్చాను.

ఏమిటి కారణం???

వితర్కించుకున్నాను.

మేఘం వర్షించింది

(12వ పేజీ తరువాయి)

అకస్మాత్తుగా గుర్తొచ్చింది.

పెట్టెంతా వెతికి రాజా డైరీ తీశాను. ఆఖరు పేజీ నన్ను ఆకర్షించింది

పరిశీలనగా చూడాల్సిన అవసరం లేకపోయింది.

అది నాకోసం వ్రాసిందే

ఒకే ఒక వాక్యం.

"శేషూ,

ప్రేమించడానికి పెళ్ళి చేసుకోడానికి చాలా వ్యత్యాసముందంటూ నన్ను విడిచి వెళ్ళిపోయింది రాధ"

"ఎక్కడికి?' అని గద్దించాను ఉద్రేకంతో

నా గద్దింపుకు ప్రతిధ్వనిమాత్రమే మిగిలింది.

ఆ వాక్యాన్ని మళ్ళీ చదివాను. రాధ అని చదువుతుండగా నరాలు బిగుసుకుపోయినై పటపట లాడించాను తాళం కప్ప ఇంకా చేతుల్లోనేవుంది గట్టిగా బల్లకేసి మోదాను ఆవేశంలో.

మళ్ళీ చదివాను. ఆ మాటల వెనక రాజా కనిపించాడు అవే మాటలు రాజా తన నోటితో అన్నట్టయితే ఎలా అని వుండేవాడో కన్పించింది.

ఆ దృశ్యం నన్ను చలించివేసింది.

—రాజా కళ్ళల్లో నీళ్ళు నిండుగా చేరుకున్నయ్ శరీరమంతా చెమటపోసింది ముఖం వివర్ణమైంది. కంపించే పెదవుల్తో—"శేషూ, నన్ను విడిచి రాధ వెళ్ళిపోయింది" అంటున్నాడు. మళ్ళీ మళ్ళీ అంటున్నాడు.

చంటిపిల్లాడిలా అంటున్నాడు.

"అమ్మా మిఠాయి కాకెత్తుకుపోయిందే"అన్నం దైన్యంవుంది ఆ ముఖంలో. అదేవిధంగా ఏడుస్తున్నాడు.

గుండె నీరైపోయింది.

తల విదిలించాను. ఆ దృశ్యం అదృశ్యమైపోయింది.

ఇది నా వూహ.

నా వూహ యదార్థమైందే. రాజా యీమాటలు ప్రత్యక్షంగా నోటితో అంటే యిలానే అని వుండేవాడు.

కష్టపరంపరల్లోని మానవుడు పసివాని సమానమవుతాడు కాబోలు!

రాజా పచ్చి బేల! తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అని గట్టిగా నమ్ముతాడు కష్టాలు కొనితెచ్చుకుంటాడు. తీయగా మాట్లాడితే చాలు యిట్టే నమ్మేస్తాడు.

నక్కలు రంగువేసుకుని రాజా చుట్టూ తిరుగుతూవుంటాయి. రంగువేసుకున్న నక్కలు నేనుండగా ఆ చాయ లకురావు రాజాకు తెలియకుండా నక్కలరంగు కడిగేసి నిజరూపాన్ని వెల్లడించేవాడిని. చాలమంది నాకు శత్రువులైపోతున్నారు. పోనీయ్.

రాధ విషయంలో నేనలా చేయలేకపోయాను. ఎందుకు అంటే అనేక కారణాలున్నాయి.

రాజా పైకి ప్రశాంతంగా కనిపించినా మనశ్శాంతి అనేది అంటే అంటనట్టుండేది. ఎప్పుడూ ఏదో చిన్న విషయాన్ని పట్టుకుని సతమతమవుతూ కూర్చుండేవాడు. అతన్ని మరల్చే బాధ్యత నామీద వుండేది.

అతనికి నేనుగా ఆనందాన్ని ఎలా చేకూర్చ

గల్గుతాను? అని పరిపరివిధాలా ఆలోచించాను

రాజాకు చెప్పిందే గొప్ప

కాని, రాధతో పరిచయమైనతర్వాత ఆ అభిప్రాయంపోయింది

అతనితో ఎన్నో సార్లు రాధ గురించి చెప్పాలనుకొని

అనుకున్నట్లే అయినా రాధ విషయంలో రాజాను మందలించేందుకు అవకాశం ఉండదనిపించింది

అయితే, రాధను ప్రాణ్ప్రదంగా చూసుకుంటున్న, ఆమె చేయడం అన్యాయంకాదా? మిత్రద్రోహమని ఆలోచించవలసిన అవసరం నాకు విషయం అప్పటికి తోచలేదు తోచకపోవడానికి కూడా కారణాలున్నాయి

రాధ ఒకనాటి నా ప్రేయసి! నా కసలు ఆడవాళ్ళమీదుండే అభిప్రాయం స్త్రీత్వం తప్పితే వాళ్ళల్లో మరేదీ నాకు కన్పించదు ప్రేమ—పెళ్ళి లాంటివి నా దరిదాపులకిరావు ఆనిరసనాన్ని అభిమానించి క్రొత్తను వెతుక్కోవడమే నా కర్తవ్యం. అదే అభిలాషతో కాలేజీలో రాధతో పరిచయం ఏర్పరచుకున్నాను. రాధకూడా నన్ను అంతకన్నా ఎక్కువ కోరలేదు.

కాలేజీ వదలిపెట్టినతర్వాత ఉద్యోగంలో చేరాను.

బాల్యమిత్రుడు రాజా కాలేజీలో నాతో చదవని కారణంగా ఈ రహస్యం అతనికి తెలిసేందుకు అవకాశం లేకపోయింది అతనికేకాదు ఈ రహస్యం రాధకు నాకు తప్ప మరెవ్వరికీ తెలియదు

రాజా, రాధ ఒకే స్కూల్లో పని చేస్తున్నట్టు విన్నాను.

నేను సంతోషించలేదు. విచారించలేదు.

కాని, రాధ రాజాను ప్రేమిస్తోందని విన్నప్పుడూ, ముఖ్యంగా రాజా రాధను ప్రేమిస్తున్నాడని తెలిసినప్పుడు, స్వయంగా చూసినప్పుడు ఎంతో ఆశ్చర్యం కల్గింది

భూనభోంతరాళాలు కలుసుకున్నంత ఆశ్చర్యం కల్గింది

ఇది తెలిసిన వెంటనే రాజాతో రాధ ప్రవర్తన గురించి చెప్పేదామనే అనుకున్నాను. అందుకు నాకు రాజా అవకాశమివ్వలేదు. కలిగించుకుని చెప్పకపోవడం నాది పొరపాటేనేమో! కాదు. నా పొరపాటుకాదు.

రాధ మారిపోయిందనుకున్నాను చాలగా మారిపోయిందనుకున్నాను.

ఆ నమ్మకానికి కారణముంది.

రాజాతో స్నేహం చేసిన ఎవరైనా మారిపోతారు. నేనే దానికి ప్రత్యక్షంతమైన వాణ్ని.

అంతేకాదు అనేక సంఘటనలు నా నమ్మకాన్ని బలపరిచాయి.

రాధ వ్రాసిన ఎన్నో ప్రేమలేఖలు చదివి వినిపించాడు రాజా

ప్రేమలేఖలు వ్రాయడంతో రాధకు కవిత్వం రాకపోయినా వచ్చుననిపించుకుంది.

రాధ పరిచయం తర్వాత రాజాలో మార్పు కొట్టొచ్చినట్టు కన్పించింది.

అవేదనాంగ్నిలోని అడుక్కి త్రోసేసి బ్రతుకు భారమై పోకొండని నిట్టూర్చడం మానేసి మనస్ఫూర్తిగా ఉల్లాసంగా కన్పించేవాడు.

"ఈరోజు రాధతో సినిమాకు. ఈరోజు షికారుకు"అంటూ రోజూ ఎంతో సరదాగా చెబుతూ

వుండేవాడు.

నేను అసూయపడేవాణ్ణికాదు.

రాధకు నాకు వున్న పరిచయంవేరు. రాజా రాధకువున్న స్నేహం వేరు.

ప్రవహిస్తున్నా కదలనట్టు కనిపించే నదిలోని నీటివంటిది రాజా మనసు నిశ్చలమైంది.

అతని ప్రేమ సహజమైంది, పవిత్రమైందిసుక

ఒకప్పుడు తప్పు చేసినా, రాజా సహచర్యంతర్వాత దిద్దుకున్నదిగా కన్పించేది రాధ.

వారి బంధాన్ని వేరు చేయడానికి నాకు మనస్కరించలేదు.

ఎన్నోసార్లు నన్ను రాధకు పరిచయం చేస్తా నన్నాడు రాజా. దాని పరిణామం నాకు తెలుసు. ఏదో సాకు చెప్పి తప్పించుకునేవాణ్ణి.

రాజా నాగూర్చి రాధకు తప్పకుండా చెప్పేవుంటాడు కాని రాధకు నే నెవరో వివరంగా తెలిసివుం అందుకే రాజాతో స్నేహం వృద్ధి చేసుకుంది.

నదులు సముద్రంలో మునిగి ఉప్పనౌతాయి నదీ జలాలకన్నా పవిత్రమైంది రాజాప్రేమ.

కాలధర్మరీత్యా చప్పబడిపోయింది.

రాజాతో నిజం చెప్పని యీ పాపం నాదేనేమో రాధ మారిపోయిందనుకో వడంలోని బుద్ధి తక్కువకు నిందించుకున్నాను.

చేతులు కాలింతర్వాత యీ ఆకులు సందర్భ శూన్యమైనవే.

రాజా నాకేం సందేశం ఇచ్చాడు.

ఏమీ ఇవ్వలేదా?

డైరీల పేజీలన్నీ తిరగేశాను.

నాకు వ్రాసింది యింకా చాలా కన్పించింది సగం డైరీ నాకు వ్రాసిందానితోనే నిండిపోయింది.

నామీద ఎంతో భారంవుంచాడు. మానవమాత్రుడి కలవి కానంత బాధ్యత నుంచాడు.

రాజా తల్లికోసం నేను చేసేదంతా వ్రాశాడు నా శక్తిని శంకించాను.

అయినా మొండి ధైర్యంతో ముందుకు సాగాలని పించింది

గడియారం పన్నెండు గంటలు కొట్టింది. దూరంగా కుక్కలు హృదయ విదారకంగా రోదిస్తున్నాయి.

ఈ రెండు నన్ను తట్టి లేపినయ్.

రాజాను చూడాలనిపించింది.

బయటికి రాబోయాను.

కడుపు తగిలింది. తూలిపడ్డాను.

క్రింద నేదో తళుక్కున మెరిసింది. లైటువేసి చూశాను.

అది శుభలేఖ!

నిండా సువర్ణాక్షరాలు!

చదివాను. రాధ పెళ్ళి! ఇదే సమయంలో జరుగుతూవుంటుంది.

చిత్రం! అది కూడా నా మరో మిత్రుడితోనే! నవ్వాను.

గట్టిగా నవ్వాను. రాధను తలచుకుని పిచ్చివాడిలా నవ్వాను.

కాలం కీడును సూచించింది.

హాస్పిటలుకు పరుగెత్తాను.

అర్ధరాత్రిల పర్మిషన్ కష్టమవుతుందను కున్నాను. రోగిని చూసేందుకు. కాని కాలేదు.

రాజును గోనె పట్టాలో చుట్టి స్ట్రెచర్‌మీద పడేస్తున్నారు ఘోరాన్ని చూచి సహించలేకపోయాను.

"రాజా ..." అరచాను.

అప్పటికే దూరమైపోయాడు రాజా. అతని చావుకు నేనే బాధ్యుణ్ణి అనిపించింది ఆ సమయంలో.

పాదాలు పట్టుకుని క్షమించమని ఏడ్చేందుకు కూడా నాకు మిగలలేదు

"సారీసర్ అయామ్ వెరీసారీ...."

నర్సు నాకు సానుభూతి చూపింది.

* * *

గతం కళ్ళముందు నాట్యం చేసింది.

రాధ మారిపోయి మనిషి అవుతుందన్న ఆశ సడలిపోయింది.

నా రాజాకు నేను అన్యాయమే చేసివుంటాను

రాధ దగ్గరికివెళ్ళి లెంపలు వాయిద్దామనుకున్నాను.

ఇంకెంత మ దిని పతనం చేద్దామనుకుంటున్నావ్? అని నిలదీసి అడుగుతామనుకున్నాను. కాని, నాకు సభ్యతవుంది. అందుకే ఆశకున్నే.

ఎప్పుడో అప్పుడు తనకు తానుగానే తెలుసుకుంటుంది. గుణ పాఠం నేర్చుకుంటుంది—అనుకొంటూ రోడ్డుమీదపడ్డాను.

నన్ను చూసిందో లేదో ఆమెకు నేను కనిపించే లాగునే బయటికి వచ్చాను.

టైం చూసుకున్నాను.

కాలం నిలవనూలేదు. నేను స్టేషనుకు వెళ్ళక తప్పనూలేదు.


రైలు ఆలస్యమైతే బావుండుననిపించింది.

ఆలస్యం కాలేదు ఈరోజు సరిగ్గా నిర్ణీతకాలంలో రైలు రావడం రైళ్ళ చరిత్రలో అపూర్వదినంగా కన్పించింది.

రైళ్ళు అంత ఖచ్చితంగా పని చేస్తున్నందుకు కోపమొచ్చింది.

నేను చేయగల్గిందేముంది గనక?

జనం గుంపులు గుంపులుగా రైల్లోనుంచి దిగుతున్నారు.



నేను ఆమెర్యకు వెళితే ప్రయోజనముండదు.

గేటుదగ్గరే నిలబడి ఫొటోలో చూసిన పోలికలుగల వృద్ధురాలికోసం ఎదురు చూస్తున్నాను.

చాలసేపు అలా నిలబడ్డాను నాకు అలాంటి ఆమె ఎవరూ కనిపించలేదు.

ప్లాట్‌ఫారమ్ పలచబడింది.

ఒకవైపున నిరుత్సాహం, మరోవైపున కించిద్ధైర్యం పొడసూపింది

"బాబూ.. రాజా"

ఎవరో పిలిచారు ఉలిక్కిపడి వెనుదిరిగి చూశాను.

పండంటి ముసలావె. ముగ్గుబుట్టలాంటి తలతో బోసినోటితో నవ్వుతో నిలబడి ఉంది.

'నన్ను కాదనుకున్నాను మొదట్లో కాని పరిశీలించి చూశాక నా అనుమానం తీరిపోయింది.

కలా? నిజమా?

నన్నలా సంబోధించిందేమిటి?

నా వైపే చూస్తోంది

రాత్రి గనక సువక వెలుగులో సరిగా కనిపించక నన్నే తన కొడుకు రాజా అనుకుంటోందా?

అలా అనుకోడానికి వీల్లేదు. నాకు రాజాకు పిసమంతైనా పోలికలేదు.

ఆమె నవ్వుతోంది.

నా మనోవేదన అర్థం చేసుకున్న దానిలా ప్రశాంతంగా నవ్వుతోంది

ఆ నవ్వులో ప్రేమ, ఆదరణ, అభిమానం అన్నీ వర్షిస్తున్నాయి.

మేఘం వర్షించింది

నాకిదంతా యదార్థంగా తోచడంలేదు.

కళ్ళేమైనా . ?

అబ్బే అలాంటి దేమీలేదు.

కళ్ళు జ్యోతులా ప్రకాశిస్తున్నాయి.

ఆ కళ్ళలో ఎంతో ఆప్యాయత, గాఢతమమైన అనురాగం తొణికిస లాడుతున్నాయి.

మాతృప్రేమను వర్షిస్తున్నాయి.

వెన్నెల్లా నవ్వుతోంది.

"అమ్మా నేను.. నేను .."

"నా రాజావి కాదూ..."

ఆశ్చర్యంలేదు ఆమె ముఖంలో. ప్రసన్నత ప్రసరిస్తోంది.

నా మాటలు తడబడ్డాయి.

"నేను నేను...మీరాజా ..రా.."

ఆమె అలానే నవ్వుతోంది.

ఆ నవ్వు వెనకాల ఏం చరిత్ర దాగి వుందో?

"వెర్రి తండ్రీ! నిన్నుచూస్తుంటే జాలేస్తోంది"

చేతి సంచిలోంచి ఒకఫోటో తీసింది అది నాదే!!

మరో వుత్తరం తీసి రెండూ కలిపి నాచేతుల్లో పెట్టింది.

సుదీర్ఘమైన ఆ వుత్తరం రాజా ఆత్మహత్య చేసుకునే ముందు తల్లికి వ్రాసింది.

తల్లికి ఎంతగానో ఉపదేశించాడు. ఆ వుపదేశం మానుల్ని సయితం మోహింపజేసేదిగా ఉంది. అనాథత్వంలో చీకట్లో కొట్టు మిట్టాడుతున్న ప్రాణికి వెలుగు చూపించేదిగా ఆశ్రయం కల్పించేదిగా నవజీవనానికి నాంది పల్కేదిగా వుంది ఆ రచన.

తనయుణ్ణి అర్థం చేసుకున్న, ఆ మాతృమూర్తి కోర్చుకున్నదీ అంటే అందులో విశేషం లేకపోలేదు.

నా గురించి ఎంతగానో వ్రాశాడు. 'శేషు నా యీ కొడుకు' అని ముగించాడు.

నాకు రాజా మానవుడుగా కనిపించలేదు.

తల్లి దేవత కాక మరేమవుతుంది?

నన్ను నేను నమ్మలేకపోయాను. నమ్మకుండానూ వుండలేకపోయాను.

నా మనస్తాపం చల్లారింది ప్రవహించే లావా ద్రవం మంచు గడ్డలైనట్టుంది నా పరిస్థితి.

ఆ తల్లి నా వంక అలానే చూస్తోంది. ప్రేమ పూరితమైన అమృతపు జల్లులు కురిపిస్తోంది.


నా ఆనందానికి అవధులు లేవు.

"అమ్మా నువ్వు సామాన్యురాలివి కావు. దేవతవమ్మా, దేవతవు"

అంటూ అమ్మ కౌగిల్లో వొదిగిపోయాను.

మేఘం వర్షించింది. మానసోల్లాసం సన్నందించింది ●

ఆధునిక చిత్రకళారంగం



రచయిత

ఎప్పటికప్పుడు త్వరితగతిని విలువలు మారుతూనే ఉంటవి. కళాజగత్తులో నూతన విలువల సృష్టి కోసం పోటీలు జరుగుతూనే ఉంటవి. ఆర్థిక రాజకీయంగా వెనుకబడి ఉన్న దేశాలలోని కళాకారులు, ఆర్థిక రాజకీయంగా బలమైన దేశాలలోని బాధ్యతగల కళాకారులు ప్రోత్సహించే కళారీతులనే గీటురాయిగా తీసుకుని తమ సృజనాత్మక శక్తులను కోల్పోవడం జరుగుచున్నది. ఈ బలమైన దేశాల కళారంగములలో ఏ రకమైన మార్పులు వస్తే ఆ మార్పుల ప్రభావానికి ఆర్థిక రాజకీయంగా ఆధారపడి ఉన్న ఈ చిన్నదేశాలలోని కళాకారులు గురి కావలసి వచ్చుచున్నది. దేశం రాజకీయంగా ఆర్థికంగా తన కాళ్ల మీద తాను నిలబడగలిగినప్పుడే కళలు కూడ స్వేచ్ఛా స్వాతంత్ర వాయువులను పీల్చగలవు.

బాధ్యతలు


ఒక ప్రక్క దేశం ఆర్థిక రాజకీయంగా స్వశక్తి మీద నిలబడగల్గడానికి ప్రయత్నము చేయుచున్నపుడు కళాకారులు కూడ తమ యొక్క ఉనికిని నిర్ణయించుకుని బాధ్యతను చేపట్టవలసి ఉండును. దేశ విదేశాలలో కలిగే మంచిచెడు మార్పుల ప్రభావం పడటం అనివార్యము. అత్యంత సున్నితము అయిన ఆధునిక వాతావరణంలో ఉన్నాము. భౌతిక విలువలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే పాశ్చాత్య కళాసంప్రదాయముల మధ్య నిత్యము రాపిడి చెంది మన కళాహృదయాలు మొద్దుబారి పోవుచున్నవి. అక్కడ ఏవి జరిగినా ఏ వింత పుట్టుకకు కారణమైనా అందజేసే పత్రికలకు మన సృజనాత్మక చిత్ర శిల్పకారులు ఒక రకంగా అలవాటు పడిపోయి, జాతి సంస్కృతి ప్రాచీన కళావైభవముల విలువలను అవగాహన చేసుకునే శక్తి కోల్పోవడం జరుగుచున్నది.

అంతర్ముఖి కావాలి

తన జాతి సంస్కృతి, తన ప్రాచీనుల కళా వైభవములను అవగాహన చేసుకునే శక్తి కలిగినప్పుడే పాశ్చాత్య కళాసంప్రదాయపు వత్తిడి నుంచి నిలబడగల్గే పత్తువ చేకూరును. ఎప్పుడు ఈ అన్యసంప్రదాయపు కళా విలువలకు అతీతుల మవుతామో అప్పుడే మొట్టమొదటి సారిగా మనలను మనము తెలుసుకొనడానికి ప్రయత్నించగలము. మనలను మనము తెలుసుకొనడానికి ప్రయత్నించిన శతాబ్దముల నాటి మన శిల్పచిత్రకళలలో ప్రతిబింబించిన వ్యక్తిత్వము (Personality), ఆ నాటి మహా శిల్పి చిత్రకారుల కళాసృష్టికి కారణమైన సృజనాత్మక నిశ్చల మనస్సులను తెలుసుకొనడానికి అవకాశము కలుగును. అంతర్ముఖియై తనను తాను తెలుసుకొనడానికి ప్రయత్నించినపుడే తను చిత్రించే చిత్రానికి గాని నిర్మించే శిల్పానికిగాని ప్రేరణ తననుంచి బైలుదేరును గాని బైట నుంచికాదు. అలాగున చిత్రకారుడు తన నుంచి బైలుదేరిన ప్రేరణతో చిత్రించిన చిత్రములో తాదాత్మ్యము పొందగలుగుతాడు. జీవాన్ని ప్రసాదించగలుగుతాడు. చిత్రరచనలో తను పొందిన అనుభూతి ఆనందము లను తన చిత్రము ద్వారా తోటి కళాహృదయాలకు పంచి యివ్వగలుగుతాడు. ఈ ప్రేరణ (Inspiration) తన సంస్కృతి, జాతి ఔన్నత్యముల లోతులనుంచి, తన నుంచి వచ్చినప్పుడు ఈనాటి విలువలకు అతీతమైన, జాతికి గర్వకారణమైన భావి విలువలను సృష్టించడము జరుగును.

ఈ నిజాన్ని తరచి చూడని యెడల చిత్రకారునిగా మనగల్గడానికి అవకాశములేదు. చిత్రకారునిగా చిత్ర కళారంగానికి తానంటూ ఇవ్వగలిగేది ఏమియూ ఉండదు.

—యం. రెడ్డెప్పనాయుడు ●



'సర్పమూ సింహముతో ఉన్న దేవి'

హైదరాబాదు ఆర్ట్సొసైటీ 25 వ అఖిలభారత చిత్రకళా ప్రదర్శనంలో శ్రీ ఎం. రెడ్డెప్పనాయుడు రూపొందించిన ఈ చిత్రానికి బంగారు పతకం లభించింది

ఒక చిత్రకారుని సమీక్ష

చిత్రలహరి

ఏ. వి. యం. స్టూడియోలోకి ఒకయేడాది తరువాత మళ్ళీ అడుగుపెట్టడం జరిగింది ఇటీవల ఆస్టూడియోను ఎంతోసుందరంగా తీర్చి దిద్దారు శ్రీ ఏ. వి. మెయ్యప్పన్ తమిళ చిత్రాలతోపాటు వారిప్పుడు తెలుగు చిత్రాల నిర్మాణంకూడా ఆరంభించారు రెండుచిత్రాలు ఒకేసారి నిర్మిస్తున్నారు వాటిలో ఒకటి సాంఘికం, మరొకటి పౌరాణికం

లేత మనసులు

సాంఘికానికి "లేతమనసులు" అని నామకరణం చేశారు ఇందులో జమున, హరనాథ్, జి. వరలక్ష్మి, రేలంగి, పద్మనాభం, గీతాంజలి, మణిమాల బేబీపద్మిని నటిస్తున్నారు ఒకప్పుడు వెండితెర మీద విశేషమైన పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న నటి కనకం యీ చిత్రంలో ఒక ముఖ్య పోషిస్తున్నది కథ జావర్ సీతారామన్, సంభాషణలు డి. వి. నరసరాజు, గీతాలు ఆరుద్ర, దాశరథి, సంగీతం ఎం. ఎస్. విశ్వనాథం, కళ: ఏ. కె. శేఖర్, కెమెరా విన్సెంట్, దర్శకత్వం కృష్ణన్ పంజు ఈ దర్శక ద్వయం పేరు వినగానే తమిళులు తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించడమేమిటి అనే భావన కలుగవచ్చు కాని, ఆజంటలో ఒకరైన శ్రీ పంజుకి తెలుగు బాగావచ్చు ఆయన శ్రద్ధగా ప్రతిషాట్ తీస్తున్నారు ఈచిత్ర నిర్మాణం మూడు వంతులు పూర్తయింది జూలైలో విడుదల చేయాలని అనుకుంటున్నారు



'భక్తపోతన'లో జయశ్రీ



కొత్తనటి విజయనిర్మల

హంతకులొస్తున్నారు జాగ్రత్త!

పి. యస్. ఆర్. పిక్చర్స్‌వారి "హంతకులొస్తున్నారు జాగ్రత్త!" చిత్రం అరుణాచలం స్టూడియోలో నిర్విరామంగా షూటింగ్ జరుపుకొంటున్నది ఒకేయింట్లో ఎనిమిది రోజులు జరిగిన కథ అందులో నాలుగు రోజులు నలుగురు దొంగలతో కాపురంచేసిన ఒక కుటుంబం భయంకర విషాదాద్భుత విచిత్రగాథ! సంభాషణలు మహారథి, ఈచిత్రంలో గల మొత్తం అయిదు గీతాలను సి. నారాయణ రెడ్డి వ్రాయగా ఘంటసాల, సుశీల ఆలపించారు సంగీతం విజయాకృష్ణమూర్తి, కళ సోమనాథ్, ఎడిటింగ్ కందస్వామి, కెమెరా ఎస్. ఎస్. లాల్, నిర్మాత పింజలసుబ్బారావు ఈచిత్రం షూటింగ్ మే 25 న ఆరంభమయింది 'మొత్తం 45 రోజుల్లో యీచిత్ర నిర్మాణం పూర్తిచెయ్యాలనుకుంటున్నామనీ, ఇంతవరకు ఎనిమిది రీళ్లకు పైగా తయారయిందనీ దర్శకులు శ్రీ యస్. డి. లాల్ చెప్పారు చలం, రామకృష్ణ, పద్మనాభం, గీతాంజలి, రావికొండలరావు, బాలకృష్ణ మొదలైనవారు నటిస్తున్నారు

తాళిబొట్టు

శ్రీ సత్యనారాయణ ఫిలిమ్స్‌వారు "తాళిబొట్టు" అనే సాంఘిక చిత్రం నిర్మించనున్నారు ఇందులో కృష్ణకుమారి, హరనాథ్, అంజలీదేవి, యస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం ముఖ్యభూమికలు పోషిస్తారు రచన, జ్ఞానశ్రీ, గీతాలు శ్రీ శ్రీ, సి. నారాయణరెడ్డి,


దాశరథి, సంగీతం: టి. చలపతిరావు, కెమెరా: కుమార్ ఘోష్, కళ: తోట. ఏ. వి. శ్రీనివాస్, ఏ. మహేంద్ర పాడిన ఒక యుగళగీతం ఇటీవల విజయా గార్డెన్స్ లో రికార్డు చేశారు. జూన్ చివరి వారంనుంచి షూటింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. దర్శకత్వం: బి. వి. రాజు, నిర్మాతలు: ప్రసాదుల బ్రదర్స్

ఆస్తిపరులు

జగపతివారి "ఆస్తిపరులు" చిత్రం యింతవరకు పన్నెండు రీళ్లు తయారయింది. నాగేశ్వరరావు జగ్గయ్య, రేలంగి, గుమ్మడి (గెస్టు) జయలలిత, జి. వరలక్ష్మి, సూర్యకాంతం మహాదేవన్, నృత్యం హీరాలాల్, కెమెరా ఎ. నాగేశ్వరరావు కళ జి. వి. సుబ్బారావు, దర్శకత్వం వి. మధుసూదనరావు నిర్వహించే ఈ చిత్రానికి నిర్మాత: శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్

అయినవారు - కానివారు

ఊరికి దూరంగా రాధాకృష్ణుల ఆలయం. ఆలయం చుట్టూ రమణీయమైన పూలతోట. రాధ కొంగున గంటలతో అక్కడికి వచ్చింది. ఆమెను అనుసరించి వచ్చిన కృష్ణ గులాబీ పూవొకదానిని కోసి ఆమె తలలో తురుముతూ "రాధా ఉన్నాడు 'ఊఁ!'" అంటూ అడుగుతుండగా "ఏమిటా అమ్మాయి "అనగనగా ఒక కుర్రవాడు" అంటూ అబ్బాయి కథ మొదలు పెట్టాడు. రాధ మధ్యలోనే అందుకుని "ఆ కుర్రవాడు వెర్రివాడు" అంటూ ఆటపట్టిస్తూ నవ్వింది. ఇది పి. వి. వి. యస్. యం. ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న "అయినవారు కానివారు" చిత్రంలోని తొలిషాట్ షూటింగ్. ప్రధాన పాత్రధారులు కృష్ణకుమారి, జగ్గయ్య. మిగిలిన పాత్రలు గుమ్మడి, రమాప్రభ (చిలకా—గోరింకా) రాజబాబు, విశ్వనాథం మొదలయినవారు పోషిస్తున్నారు. కొత్తతరానికి చెందిన ఉదాత్తమయిన కుటుంబ గాథ ఈ చిత్రానికి ఇతివృత్తం. కళ: ప్రభాకర్, సంగీతం: వేలూరి కృష్ణమూర్తి, రచన, దర్శకత్వం అ. సెట్టి, స్టిల్స్ మోహన్ బ్రదర్స్, నిర్మాత: పోలిసెట్టి వీర వెంకట



కొత్తనటుడు శశికాంత్



చిలకా గోరింక లో కృష్ణకుమారి

సత్యనారాయణ శాస్త్రి

రతీ మన్మధ

ఇందిరా ప్రొడక్షన్స్‌వారు "రతీమన్మధ" చిత్రం నిర్మిస్తున్నారు. ... ఆలపించిన "ఏలనో రారాజా రాజేలనో తొలిచూపులో మోజు దోచుకున్నారాజా" అనే గీతం ఇటీవల రేవతిలో ప్రకాష్ స్టూడియోలో ప్రధాన నటి కృష్ణకుమారిపై చిత్రీకరణ జరిపారు దర్శకులు శ్రీ నాగం న్నారాయుడు. మిగిలిన ముఖ్య భూమికల్లో కాంతారావు, యస్. వి. రంగారావు, రఘురామయ్య, అల్లు రామలింగయ్య, శారద, ఆదోని లక్ష్మి నటిస్తున్నారు. రచన: పరశురామ్, సంగీతం: ఘంటసాల, నృత్యాలు: కె. యస్. రెడ్డి, కళ: వాలి, కెమెరా జి. దుర్గా, స్టిల్స్ మోహన్ బ్రదర్స్, నిర్మాతలు: శ్రీ నాగయ్యనాయుడు, శక్కా నాగేశ్వరరావు.

పూలరంగడు చిత్రానికి ఆదుర్తి దర్శకత్వం

అన్నపూర్ణా ఎక్స్‌ప్రెస్‌వారు యిప్పుడు "పూలరంగడు" చిత్రం నిర్మించే సన్నాహంలో వున్నారు. ఈ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహిస్తారు. నాగేశ్వరరావు ప్రధానపాత్రధారి. కెమెరా: సెల్వరాజ్, సంగీతం: రాజేశ్వరరావు నిర్వహిస్తారు. త్వరలో నటీనటుల ఎన్నిక పూర్తిచేసుకుని ఆగస్టునుంచి సెట్స్‌కు వెళ్లనున్నట్లు చెప్పారు నిర్మాత శ్రీ డి. మధుసూదనరావు



నటి రాజశ్రీ (ఫొటో ప్రభాకర్)

చిత్రలహరి

రూపాయి విలువ తగ్గింపు - ఫిలిం పరిశ్రమ

అన్నపూర్ణా పిక్చర్స్‌వారి కార్యాలయంలో జూన్ 14 న ఆ సంస్థ అధినేత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నటుడు శ్రీ నాగేశ్వరరావుగార్లను కలుసుకోవడం జరిగింది. రూపాయి విలువ తగ్గింపువల్ల ఫిలిం పరిశ్రమలో ఏర్పడబోయే పరిణామాలను గురించి వారితో చర్చించాము. మధుసూదనరావుగారు యీ విషయం గురించి మాట్లాడుతూ అగ్రశ్రేణి తారలతో నిర్మించే ఒక చిత్రానికి ఇపుడు సుమారు అయ్యే నిర్మాణవ్యయంకన్న మరో 75 వేలరూపాయలు అదనంగా అవుతుంది. గ్రాస్‌కలెక్షన్స్‌లో అయితే ఎంతో అధికంగా రావాలి. అంటే పెద్దతారలతో తీసే చిత్రం నాలుగు లక్షలు వసూలుచేస్తే నిర్మాత నిర్మాతగా మిగులుతాడు. వినోదపు పన్ను 30 శాతం, విడుదల ప్రింట్ల మీద ఎక్సైజు సుంకం, యింకా యితరత్రా అనేకమైన పన్నులు ఫిలింపరిశ్రమ మీద వున్నవి. వాటితోనే సగం దిగజారిపోయింది ఇండస్ట్రీ. ఇపుడిదో కొత్త పిడుగు వచ్చిపడ్డది. పరిశ్రమ మనుగడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడినవి. ప్రభుత్వంయీ విషయంలో విశాల దృక్పథం కనపరచి వ్యాపారి చాలి ఇపుడు పెరిగిన నిర్మాణవ్యయానికి సరిపడే ఏదో ఒక పన్నును తొలగించకపోతే— నిర్మాతలకు తట్టుకోలేని నష్టం ఏర్పడుతుంది" శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ "ఎప్పుడైతే సినిమా పరిశ్రమకు సంబంధించిన వారందరూ ఒక్కటిగా నిలిచి పనిచేయవలసిన తరుణమిది. ఇందుకు ప్రభుత్వ సహకారం కూడ ఎంతో అవసరం" అన్నారు

* * *

"ప్రతిసంవత్సరం ఫిలింపరిశ్రమ మీద ప్రభుత్వం పన్నులు విధిస్తూనే వున్నది. ఈ యేడాది మరో యాభై వేలు అదనంగా పెరిగింది" అన్నారు జగపతి పిక్చర్స్ అధినేత శ్రీ వి బి రాజేంద్రప్రసాద్

* * *

ఫిల్మ్‌మీద 40 శాతం ఇతర సామగ్రిమీద 15 శాతం పెరిగిందని చెప్పారు హైదరాబాద్ మూవీస్ నిర్మాత శ్రీ ఎ. గంగాధరరావు. ఆయన రాష్ట్ర కమిటీలో సభ్యులు. ఇటీవలనే సౌత్ ఇండియన్ ఫిలిం ఛాంబర్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికయ్యారు కూడ

'అర్ధరాత్రి'లో కొత్తతారలూ, కొత్త దర్శకుడూ

హైదరాబాద్ మూవీస్‌వారి "అర్ధరాత్రి" చిత్ర నిర్మాణం శారదా స్టూడియోస్‌లో త్వరితగతిని సాగుతున్నది. అడుగడుక్కీ ఏం జరుగుతుందో నని ఉత్కంఠ రేకెత్తించే కుటుంబ కథా చిత్రమిది. ఒక ఫ్లోర్ మొత్తం అంతా ఖరీదైన వేల రూపాయలు ఖర్చుపెట్టి కథానాయకుడి ఇంటి సెట్ వేశారు. ఆ సెట్‌లో ఇరవై రోజులపాటు చిత్రీకరణ జరిపారు. ఈ చిత్రంలో ఒకేసారి ఏడుగురు కొత్త అమ్మాయిల్ని పరిచయం చేస్తున్నారు నిర్మాత. అందులో కథానాయిక వేషం వేస్తున్న అమ్మాయి (భారతి)ని ఆ సెట్‌లో చూశాను. దర్శకుడి సూచనలు జాగ్రత్తగా పాటిస్తూ, పాత్రను ఉదాత్తంగా నటిస్తున్న భారతి అభివృద్ధిలోకి వస్తుందనిపించింది. శ్రీ పి సాంబశివరావు దర్శకుడుగా, ప్రేక్షకులకు కొత్తగాని, పరిశ్రమలోని వారందరికీ సుపరిచితుడు. సహాయదర్శకుడుగా అనేక చిత్రాలకు పనిచేసి విశేషమైన అనుభవం గడించిన యువకుడు. ప్రతి షాట్‌ను ఎంతో శ్రద్ధతో తీస్తున్నారాయన. కథానాయకుడుగా జగ్గయ్య నటిస్తున్నారు. రమణారెడ్డి, చదలవాడ, సీతారాం, ప్రసాద్, అప్పారావు కూడ తారాగణంలో వున్నారు. కథ, సంభాషణలు ఆరుద్ర, గీతాలు ఆరుద్ర దాశరథి, కొసరాజు, సంగీతం వేణు, నృత్యాలు చిన్ని, సంపత్, కెమెరా జె సత్యనారాయణ. ఇంతవరకూ యీ చిత్రం పద్నాలుగు రీళ్ళు పూర్తి అయింది. ఆగస్టు మాసంలో శ్రీ వి యస్ ఫిలింస్ ద్వారా ఆంధ్రలో విడుదల కాబోతున్నది. ఒకేసారి పలుగురు కొత్తతారల్ని, కొత్తదర్శకుణ్ణి యీ చిత్రంద్వారా ఆంధ్రప్రేక్షకులకి పరిచయం చేస్తున్నారు నిర్మాత శ్రీ ఎ గంగాధరరావు

—మోహన్ కుమార్

కృష్ణా గోదావరి జలాల వివాదం

కృష్ణా గోదావరి జలాల సమస్య ఎప్పటికప్పుడు తెలవేస్తూనేవుంది. 1951 లో పరిష్కారం అయినా, ఒక ఒడంబడికను కేంద్రప్రభుత్వం ప్రకటించినా ఎప్పటికప్పుడు మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు లేవనెత్తడం, అందుపై మరల కేంద్ర మంత్రుల సంప్రదింపులు ప్రారంభించడం దానితో మరల తమ కోర్కెలు పెంచుకోవడం చివరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని మెడలువంచి అంగీకరింప జేయడం జరుగుతున్నది. పోతే ఆంధ్రప్రభుత్వం మాత్రం వైముఖ్యంతో అభ్యంతరం చెపుతూనే అంగీకరించాం కదా అంటున్నది

భారతదేశం ప్లానింగు ప్రారంభించిజలవిద్యుత్ప్రాజెక్టులను ఉపక్రమించిన వెంటనే 1951 లో జలవిద్యున్మండలి, ప్లానింగ్ కమీషనులు మద్రాసు, మైసూరు, బొంబాయి ప్రభుత్వాల ప్రతినిధులతో మాట్లాడి కృష్ణ గోదావరి నదులకు సంబంధించినంత వరకు వివరాలు సేకరించి ఈ క్రింది విధంగా విజయవాడ వద్ద ప్రవాహాలను బట్టి అంచనా వేశారు.

కృష్ణానదిలో విజయవాడ వద్ద ప్రవాహాన్ని పరిశీలించితే 1715 శతకోటి ఘనపుటడుగుల నీరు ప్రవహించుతున్నదని తేలింది అప్పటి చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటాచారి ఇంకా 8 శాతం వుండవచ్చునన్నారు. అయినా 1715 శ క ఘ అ. నికరంగా తీసుకుని అంతవరకు అమలులో వున్న ఆయకట్టులకు పోతున్న నీటిపారుదల 744 5 వుందని, ఇంకా 970 లేక 1000 శ. కో ఘ నీరు వుంటుందన్నారు ఈ జలాన్ని ఆయా రాష్ట్రాలకు పంచారు అంతే కాకుండా ఈ నీరు కాక ఇంకా అదనంగా నీరు లభిస్తు వున్నదని తెలిసి అందుకు కూడా ఒక దామాషా నిర్ణయించి ఈ క్రింది విధంగా వాటాలు తేల్చారు

రాష్ట్రం	వాడుతున్నది	మిగిలిన నీరు శాతం	మిగిలిన నీరు శ. కో.	అదనపు నీరు శాతం
బొంబాయి	176	24	240	30
హైద్రాబాద్	180	28	280	30
మైసూరు	9 85	1	10	1
మద్రాసు	290	47	470	39

మైసూరుకు అదనంగా మరొక శాతం యివ్వవలసిందని అది మద్రాసులో నుండి యివ్వవలసిందని, బొంబాయిలోనికైనాకు 67 శాతం కన్నా నీరు పశ్చిమ సముద్రంలోకి మళ్ళించటానికి వీలులేదని కూడా తేల్చి చెప్పివేశారు ఈ ఒడంబడిక 25 సంవత్సరాలు అంటే 1976 వరకు అమలులో వుంటుందని కూడా చెప్పారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతో ఈ ఒడంబడిక రద్దు కావలెనంటూ వాదించ సాగారు. అప్పటికి బొంబాయిలో వున్న బీజాపూరు కరువు కాటకాల ప్రాంతంగా వున్నందున అందుకై బొంబాయి వాటాలో 40 శాతం ప్రత్యేకించారు బొంబాయి ఈ 40ను కూడా పశ్చిమతీరానికి కైనాదారా మళ్ళించింది ఇందుపై వివాదం రాగా మైసూరు ఇంజనీరులు40 తమదనిఅంగీకరిస్తు,దానిని మహారాష్ట్రకు యివ్వటానికి అంగీకరించారు అటుపై వివాదం నీటి విషయం కాక ప్రతిఫలం మీదకు కేంద్రీకరణ కావలసి వచ్చింది. మద్రాసులోని ఆంధ్ర, హైదరాబాదులోని తెలంగాణా కలిసి ఆంధ్రప్రదేశ్ అయింది. హైదరాబాదులోని కర్నాటక వాడా, కూర్గు, బొంబాయిలోని బీజాపూరు, మద్రాసులోని దక్షిణకర్ణాటక కలిసి మైసూరు అయింది. మహారాష్ట్రవాడా మహారాష్ట్రలో కలిసింది.

ఆయాప్రాంతాలు మరొక రాష్ట్రంలో కలిసిపోవడం ఆ ప్రాంతాలకు చెందిన నీరు కూడా ఆరాష్ట్రాలకు పోవడం సబబు కదా అది నిర్ణయం చేయుటకు కేంద్ర జలవిద్యున్మండలి పరిశీలన చేసింది. మైసూరు తన 40 వదలుకోవడంతో నష్టపడి అది తిరిగి రావలెనని కోరటెనంటే 51 ఒడంబడిక రదు కన్నా మార్గం లేదని తలంచింది. మహారాష్ట్ర 63 కన్నా కైనానీటిని పశ్చిమసముద్రంలోకి మళ్ళించవలెనంటె 51 ఒడంబడిక ప్రతిబంధకం అయింది అందుకని రాష్ట్రాలు— సరిహద్దులు మారినవి కదా మొత్తం 1951 ఒడంబడిక రద్దుచేసి వేయాలి అని తరచి వాదించింది దానిని మైసూరు మరో కారణంతో బలపరచింది కేంద్రంపై వత్తిడి తెచ్చింది ఆంధ్రకు పలుకుబడి లేకపోయింది చివరకు కేంద్రం గుల్హాతి కమీషన్ను వేసి నీటి ప్రవాహాలకు, విధానాలకు పునరాలోచన చేయువలసిందిగా కోరింది నీటి అంచనా నూరు సంవత్సరాలలో 86 సంవత్సరాల ప్రవాహంపై ఆధారపడడమా లేక 75 సంవత్సరాల ప్రవాహంపై ఆధారపడడమా అనే విషయం పునరాలోచించాలని కోరింది. అప్పటికి అంచనాలు 86 సంవత్సరాల ప్రవాహాల మీద ఆధారపడి వేశారు గుల్హాతి కమీషను ఇది ఇపుడు తేల్చడం సాధ్యం కాదని మహారాష్ట్ర మైసూరులకు నీరు అదనంగా యివ్వడం అవసరం అని ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్‌కు కృష్ణ జలం మీద ఆధారపడవలదని ఆ నీరు పోచంపాడు ప్రాజెక్టు నుండి గోదావరి నుండి తెచ్చుకోవలసిందని, అట్లే ఈనాటి బెజవాడ ఆనకట్ట క్రిందపోను పోలవరంవద్ద రిజర్వాయరు నిర్మించి తెచ్చుకోవలసిందిగా సిఫారసు చేసింది

ఈ నివేదిక ఆధారపరచుకొని ఆనాటి కేంద్ర జలవిద్యున్మండలి 1951 ఒడంబడికకట్టి యిచ్చిన పంపిణీని తిరస్కరించి ఆంధ్ర మైసూరు, మహారాష్ట్రకు నీరు పంపిణీ చేస్తూ శ్రీ హాఫీజు మహమ్మద్ ఇబ్రహిం కేంద్ర జలవిద్యున్మంత్రి 23 3 1963న ఒక ప్రకటన చేశారు అందు వివరాలివి:

రాష్ట్రం	శాతం	(1962 లో జల విద్యున్మండలి పంపకం) (శ. కో.)	(1963 లో మంత్రి పంపకం) (శ. కో.)
ఆంధ్రప్రదేశ్	56 3	938	800
మైసూరు	27.3	476	600
మహారాష్ట్ర	16.4	286	400

అంటే ఆంధ్రకున్న 938 చివరకు 800 అయింది. ఇది 1755 శ.కో. మొత్తం ప్రవాహంపై వేసిన అంచనా. అంటే ఇంతవరకున్న నీటిపారుదలను గోదావరి నీటితో నింపుకోమన్నారు. మహారాష్ట్రకు 400 యిచ్చి ఇపుడు మళ్ళిస్తున్న 65 శ. కో. కన్నా పశ్చిమసముద్రంలోకి నీరు మళ్ళించరాదన్నారు ఈ నిషేధం వారికి కష్టంగా వుంది. ఇప్పటికి 124శ కో. మళ్ళించే ప్రాజెక్టుగాకైనా నిర్మిస్తున్నారు. కృష్ణ ఆయకట్టుకు దీనితో జూన్ జులై నీరు అసలే ఆగిపోతుంది. చివరకు ఆకర్వాత కూడా ఆగిపోతుంది.

మహారాష్ట్ర ఒకేవిధంగా కేంద్రంపై వత్తిడి తెస్తున్నది. మనవారు నీళ్ళు నములుతున్నారు. మైసూరు వత్తిడి తెస్తున్నది. గుల్హాతి కమీషను సూచనతో ఆంధ్ర నీటిపారుదల సమస్య తీరని నష్టం పొందింది. అది చాలదన్నట్లు ఈమూడు రాష్ట్రాలతో సంప్రతింపులు అంటూ జరుగుతున్నవి. ఇపుడు కొత్తగా శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గంలో జలవిద్యుచ్ఛాఖా మంత్రి అయ్యారు. వారీ మధ్య బొంబాయి వెళ్ళారు. అక్కడ మంత్రులతో సంప్రదించారు వారు 800 శ. కో అడుగుతున్నారని, అది సమంజసంగావుందని, ఈ కోర్కెయొక్క న్యాయాన్ని మైసూరు ఆంధ్రులు కూడా అంగీకరించగలరని ఆశాభావం ప్రకటించారు. అంటే ఇపుడున్న జలం 1755 లో 800 సముద్రానికి పశ్చిమంగా మళ్ళించడం న్యాయమని ఆంధ్ర మైసూరులు అంగీకరించాలని కోరుతున్నారన్న మాట.

వీరు త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతించటానికి వస్తున్నారు అని తెలుస్తున్నది. ఆంధ్రులు ఈ విషయం ఏమి చేస్తారో చూడాలి. ఇహ రాష్ట్రప్రభుత్వం అసలు గోదావరి జలం విషయం వివదమేలేదని, ఉన్నదల్లా కృష్ణ జలం విషయంలోని అంతరార్థాన్ని గ్రహించాలి. ఇప్పటికి ప్రస్ఫుటంగా బయటపడింది. వరిచేలను ఎండబెట్టి పశ్చిమానికి మళ్ళించి రత్నగిరిలో పండ్లతోటలు వేసి విదేశాల కెగుమతి చేసి 100 కోట్ల విదేశీ ధనం సేకరిస్తారట. బొంబాయికి కైనాదారా విద్యుచ్ఛక్తి ఇస్తారట. అధికాహారోత్పత్తి విధానం యిదే కాబోలు. ఆంధ్ర ప్రజానీకం ఆంధ్ర ప్రభుత్వం అప్రమత్తులై వుండాలి ఈ 1963 నాటి 400 తోటే నాగార్జునసాగర్‌కు నీరు లేకుండా పోవునే అని భయపడ్డ ఆంధ్రులు ఈ నాటి 800 మహారాష్ట్రకు యిస్తే, శ్రీశైలం లేదు. నాగార్జున సాగర్ లేదు చివరకు ఈనాటి విజయవాడ వద్దనున్న కృష్ణ నీటిపారుదల కూడా ఎండిపోయి తీరవలసిందే. ఈవిషయం తీవ్రంగా ఆలోచించి 1951 ఒప్పందం మార్చరాదని, 67 శ కో కన్నా మహారాష్ట్ర కైనాదారా పశ్చిమసముద్రానికి నీరు మళ్ళించరాదని ప్రభుత్వం ప్రజలు పట్టి పట్టి విజయం సాధించుతారని ఆశిస్తూ జై ఆంధ్రా!

—వావిలాల గోపాలకృష్ణయ్య

పుస్తకాలు

వెంకటాచల మహాత్మ్యము

రచన: శ్రీ అంబటి వేంకటప్పయ్య, 206 పేజీలు, మూల్యం నాలుగు రూపాయలు, ప్రాప్తిస్థానం, అంబటివేంకటప్పయ్య, బాపట్ల

వెంకటాచలమహాత్మ్యమును చక్కని శైలిలో భక్తిరస పూరితంగా భక్తజనానందకరంగా రచయితరూపొందించారు ఉదాత్తమైన శైలితో చక్కగా సాగిన ఈరచన భక్తజనులను మిక్కిలి రంజింప జేయుగలదనుటలో అతిశయోక్తి లేదు తిరుమల దివ్యగిరిపై జరుగు విశేషములను కళ్లకు కట్టినట్లు రచయిత వర్ణించారు ఇటువంటి ఉత్తమ గ్రంథమును చక్కని శైలిలో పాఠకులకు అందించిన రచయిత కృషి మెచ్చుకోదగినది.

జీవన జ్వాల

గేయచయము: రచన శ్రీవి అంజిరెడ్డి, 66 పేజీలు, మూల్యం రూపాయిన్నర, ప్రతులకు అనసూయా ప్రచురణలు, కొత్తరెడ్డిపాలెం (వయా) చేబ్రోలు, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.

జీవన జ్వాలలో గలమొత్తం రెముప్పదిఖండి కలలోనూ రచయిత యొక్క భావావేశం, సమాజాన్ని తీర్చిదిద్దగలభావావేశము గోచరమవుతాయి రచయిత వ్యక్తిత్వం అనేక కోణాలనుంచి ఈరచనలో ప్రతిబింబిత మవుతుంది చక్కటిని రచనాశైలితో రూపొందింప బడిన జీవన జ్వాలలో రసాత్మక దృష్టిని మనం గమనించవచ్చు

లాల్ బహదూర్ శాస్త్రి

రచన: శ్రీ యస్. సి. యస్. పార్థసారథి, 124 పేజీలు, మూల్యం: రు 2—50 పైసలు, ప్రకాశకులు వేంకట్రామా అండ్ కో, విజయవాడ, మద్రాసు హైదరాబాద్

జాతీయ నాయక మణిమాల శీర్షికక్రింద ప్రచురింపబడిన పుస్తకాలలో ఒకటి 'లాల్ బహదూర్ శాస్త్రి ఈపుస్తకంలో పదునెమిదినెలల ప్రధాన మంత్రిగా భారత దేశంలో ప్రతిఒక్కరి మనస్సునూ చూరగొన్న కీర్తిశేషులైన లాల్ బహద్దూర్ శాస్త్రిగారి జీవితమునుమనోహరముగాచిత్రింప బడింది సామాన్య బీదకుటుంబాబములో ఉదయించిన శ్రీ లాల్ బహదూర్ కృషితో ఎలాఅంచెలంచలుగా ఎదిగి భారత ప్రధాని పదవికి అందుకున్నది, దేశంకోసం ఆయనచేసిన త్యాగాలుపడిన కష్టాలను చక్కగా చిత్రించారు ఆయన జీవితంలోని కొన్నిసందర్భాలలో తీసిన ఛాయా చిత్రాలు కూడా ఈపుస్తకంలో ఉన్నాయి

డాక్టర్ రాజేంద్రప్రసాద్

రచన శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి, 120 పేజీలు, వెల రెండున్నర రూపాయలు, ప్రకాశకులు వెంకట్రామా అండ్ కో, విజయవాడ, మద్రాసు, హైదరాబాద్,

జాతీయ నాయక మణిమాల అనే శీర్షికక్రింద భారత రాజకీయరంగంలోని అతిరథ మహారథుల లాంటిమహానాయకుల చరిత్రలను పాఠకులకుఅంద జేయుటానికి ప్రకాశకులు చేస్తున్న ప్రయత్నంలో వెలువడిన పుస్తకాలలో ఒకట'డాక్టర్ రాజేంద్రప్రసాద్' భారత ప్రథమ రాష్ట్రపతి అయిన రాజేంద్రప్రసాద్ జీవితము, సమకాలీన చరిత్రను రచయిత హృద్యంగమంగా చిత్రించారు.

—మాధవ్

Edited Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press, 6&7 Thambu chetty Street Madras-1. Phones Editorial, 21747, Other depts: 29766. Chief Editor, S Sambhu Prasad.